గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 78, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1 సోమవారం - 15 - ఏప్రిల్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2

## ఇరాన్ దాడులు.. ఇజ్రాయెల్‌కు పోప్ కీలక సూచన

ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తత.. భారత్ స్పందన ఇదీ

ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు శాంతికి



2

## తూర్పు, ఉత్తర, దక్షిణ భారతావనికి కూడా బుల్లెట్ రైళ్లు

అహ్మదాబాద్-ముంబయి మార్గంలో బుల్లెట్ రైలు పనులు

మిగతా ప్రాంతాలకు కూడా బుల్లెట్ రైలు సేవల విస్తరణకు కట్టుబడి ఉన్నామన్న మోదీ

## నేటితో కవిత సీబిఐ కస్టడీ ముగియనుంది

కవితను కలవనున్న కేటీఆర్

రౌస్ ఎవెన్యూ కోర్టులో కవితను సీబిఐ హాజరు

ఆమ్ ఆద్మీ పార్టీకి కవిత వంద కోట్ల ముడుపులు అప్పచెప్పారని సీబిఐ అభియోగం



2

ఢిల్లీ: సీబీఐ కస్టడీలో ఎమ్మెల్సీ కవిత విచారణ కొనసాగుతోంది. నేటితో కవిత సీబిఐ కస్టడీ ముగియనుంది. నేడు ఉదయం 10 గంటలకు రౌస్ ఎవెన్యూ కోర్టులో కవితను సీబీఐ హాజరు పర్చనుంది. సీబీఐ అధికారుల బృందంలో మహిళా అధికారులు కవితను విచారిస్తున్నారు. లిక్కర్ పాలసీ అక్రమాల్లో కవిత కీలక వ్యక్తి అని సీబీఐ పేర్కొంది. ఆమ్ ఆద్మీ పార్టీకి కవిత వంద కోట్ల ముడుపులు అప్పచెప్పారని సీబీఐ అభియోగం. సౌత్

# గెలిచేది ఎందరో ఓడేది ఎందరో..?

- గెలిచాక ఆయా పార్టీల్లో ఉండేది ఎవరో, పోయేది ఎవరో..?
- తెలంగాణ లోక్ సభ ఎన్నికలు.. ఈ 12 మందికి ఆ పార్టీ మూలాలు!
- కాంగ్రెస్ పార్టీ మినహా అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి
- నాలుగు స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ తరఫున ఎంపీలుగా పోటీ చేస్తున్న 12 మందికి బీఆర్ఎస్ మూలాలు ఉండటం ఆసక్తి రేపుతోంది




హైదరాబాద్: తెలంగాణలో గతేడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. మళ్లీ అవే ఫలితాలను ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లోనూ సాధించాలని ఆ పార్టీ కృతనిశ్చయంతో ఉంది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తయిన బీఆర్ఎస్ తన పరువు నిలుపుకోవాలని చూస్తోంది. ఇంకోవైపు ప్రధాని మోదీ ఆకర్షణతో బీజేపీ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామనే నమ్మకంతో ఉంది. కాగా కాంగ్రెస్ పార్టీ మినహా అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. కాగా నాలుగు స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్

## రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే.. కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి



ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పనిచేయాలి

వందకుపైగా దేశాల్లో అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటారు

సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌కే సాధ్యమైంది

అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషి

## రాయి కొంచెం పక్కకి తగిలి ఉంటే ప్రాణం పోయేది...

### కొంచెం కింద తగిలి ఉంటే కన్ను పోయేది



2

- గత రాత్రి విజయవాడలో సీఎం జగన్ బస్సు యాత్ర
- సింగ్ నగర్ వద్ద రాయితో దాడి... సీఎం జగన్ కంటి పైభాగంలో గాయం
- చేతితో విసిరి ఉంటే రాయి అంత బలంగా తగలదన్న సజ్జల
- ఎయిర్ గన్ ఉపయోగించి ఉంటారని అనుమానాలు
- ఇది పక్కా ప్లాన్ తో చేసిన హత్యాయత్నం అంటూ ఆరోపణలు

## సీఎం రమేశ్ కు ఢిల్లీ బాగా తెలుసు... అవతలి వ్యక్తికి ఢిల్లీ వీధులు చూడాలంటే ఐదేళ్లు పడుతుంది

విశాఖ జిల్లా పాయకరావుపేటలో ప్రజాగళం సభ

అంబేద్కర్ సిద్ధాంతాల ప్రాతిపదికనే టీడీపీ ఆవిర్భవించింది

అనకాపల్లి ఎంపీగా సీఎం రమేశ్ ను, పాయకరావుపేట నుంచి అనితను గెలిపించాలి



విశాఖ జిల్లా : విశాఖ జిల్లా పాయకరావుపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, అంబేద్కర్ జయంతిని

# సీఎం జగన్‌పై రాయిదాడి ఘటన.. రంగంలోకి దిగిన క్లూస్ టీమ్..

- దాడి జరిగింది అక్కడి నుంచే?
- వివేకానంద స్కూల్ బిల్డింగ్ మీద నుంచి దాడి జరిగి ఉండొచ్చని అనుమానాలు
- సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్న పోలీసులు
- పలువురు అనుమానితులను పరిశీలిస్తున్నట్టుగా సమాచారం



అమరావతి: ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై శనివారం రాత్రి విజయవాడలో జరిగిన రాయిదాడి ఘటనపై దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అజిత్ సింగ్ నగర్‌లోని వివేకానంద స్కూల్ దగ్గర ఈ దాడి జరగడంతో స్కూల్ బిల్డింగ్ పైనుంచి దాడి జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆ ప్రాంతంలో అమర్చిన సీసీఫుటేజ్‌లను చెక్ చేస్తున్నారు.కాగా వివేకానంద స్కూల్‌కు, గంగానమ్మ గుడికి మధ్య ఉన్న చెట్ల ప్రాంతం నుంచి దాడి చేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కుడివైపు ఇళ్లు ఉండడంతో ఎడమవైపు ఉన్న స్కూల్, గంగానమ్మ గుడి మధ్య ప్రాంతాన్ని ఎంచుకొని ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. రాత్రి సమయం కావడంతో నిందితుడు ఎవరికీ కనిపించలేదు.

## బీజేపీ మేనిఫెస్టోలో కీలక హామీ..




2

- ఇప్పుడు ఈ సౌకర్యం ప్రతి ఇంటి వద్దకే.. అదేంటో తెలుసా..?
- సీఏఏ నుంచి ఒలింపిక్స్ బిడ్డింగ్ వరకు...
- సంకల్ప పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ
- యువత, మహిళలు, పేదలు, రైతులను దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోకు రూపకల్పన

# తెలంగాణపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

రేవంత్ 14 అంటే.. శ్రీధర్ బాబు 12 అంటున్నారు!

వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు కసరత్తులు



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇక్కడ పార్టీ అధికారంలో ఉండటంతో వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు కసరత్తులు చేస్తోంది. ఆ మేరకు పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికల్లో మునిగిపోయారు. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ పార్టీ అభ్యర్థుల విజయం కోసం మార్గనిర్దేశనం చేస్తున్నారు. ఈ సారి తెలంగాణలో 17కి గాను కచ్చితంగా 14 లోక్‌సభ స్థానాల్లో గెలుస్తామని రేవంత్ ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు. కానీ ఆ ధీమా పార్టీ నాయకులకు లేనట్లు కనిపిస్తోంది. గెలిచే సీట్లపై ఒక్కొక్కరు ఒక్కో మాట మాట్లాడుతున్నారు. తాజాగా కాంగ్రెస్ మంత్రి శ్రీధర్ బాబు.. ఈ సారి తెలంగాణలో 12 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ హస్తగతం చేసుకుంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీని ప్రజలు పట్టించుకోరని వ్యాఖ్యానించారు. అయితే శ్రీధర్ బాబు 12 స్థానాలు అని పేర్కొనడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు సీఎం రేవంత్ ఏమో 14 స్థానాల్లో

## జగన్ పై దాడిని ఖండించిన స్టాలిన్....కేటీఆర్ !



ఇది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ విధానాల మీద విభేదాలు ఉండాలి తప్ప నాయకుల మీద కాదు

రాను రాను నాయకుల మధ్యనే యుద్ధానికి రంగం సిద్ధం అవుతోంది

విభజన తరువాత ఉన్న కష్టాలు చాలవన్నట్లుగా మరీ దారుణమైన రాజకీయాలు అక్కడ సాగుతున్నాయి

## ఇరాన్ దాడులు.. ఇజ్రాయెల్‌కు పోప్ కీలక సూచన

వాటికన్‌సిటీ: ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంపై పోప్ ఫ్రాన్సిస్ స్పందించారు. ఇరాన్ డ్రోన్ దాడులకు ఇజ్రాయెల్ స్పందించవద్దని లేదంటే హింస పెరుగుతుందని పోప్ అన్నారు. 'యుద్ధం చాలు, దాడులు చాలు, హింస చాలు. శాంతి కావాలి. చర్చలు కావాలి'అని వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్ స్క్వేర్ వద్ద సందర్శకులను ఉద్దేశించి పోప్ ప్రసంగించారు. కాగా, ఇజ్రాయెల్‌పై శనివారం(ఏప్రిల్ 13) రాత్రి వందల కొద్దీ డ్రోన్‌లతో ఇరాన్ దాడులు చేసింది. ఈ డ్రోన్‌లు, మిసైళ్లలో చాలా వాటిని ఇజ్రాయెల్ కూల్చి వేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ దాడులకు ఇజ్రాయెల్ ఎలా స్పందిస్తుందనేది ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు పోప్ సూచన కీలకంగా మారింది. సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి చేసి ఆ దేశ ఆర్మీ ఉన్నతాధికారులను ఇజ్రాయెల్ చంపినందుకే ఇరాన్ డ్రోన్‌లు, మిసైళ్లతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది.

ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్తత.. భారత్ స్పందన ఇదీ

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ డ్రోన్ దాడులు ప్రారంభించడంపై భారత్ స్పందించింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పశ్చిమాసియా ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తంచేసింది. ఈ తీవ్రతను తగ్గించాలని, సంయమనం పాటించాలని కోరింది. హింస ద్వారా కాకుండా దౌత్యమార్గం ద్వారా సమస్యకు పరిష్కారాన్ని వెతుక్కోవాలని సూచించింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్టు తెలిపింది. ఈ దేశాల్లోని తమ రాయబార కార్యాలయాలు భారతీయ సమాజంతో టచ్‌లో ఉన్నట్టు భారత విదేశాంగ శాఖ తెలిపింది. డమాస్కస్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకోవడంతో ఆత్మరక్షణ కోసమే దాడులు ప్రారంభించినట్టు ఇరాన్ చెబుతోంది. మరోవైపు, ఇరాన్ ప్రయోగించిన మిసైళ్లను కూల్చివేసినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లను కూల్చివేయడంలో ఇజ్రాయెల్‌కు సాయం చేస్తున్నట్టు అమెరికా తెలిపింది.

## తూర్పు, ఉత్తర, దక్షిణ భారతావనికి కూడా బుల్లెట్ రైళ్లు

ఢిల్లీ: ప్రస్తుతం అహ్మదాబాద్-ముంబయి మార్గంలో బుల్లెట్ రైలు కారిడార్ పనులు జరుగుతున్నాయి. అయితే, తూర్పు, ఉత్తర, దక్షిణ భారతావనికి కూడా బుల్లెట్ రైళ్లు రానున్నాయని, త్వరలోనే సర్వే ప్రకియ ప్రారంభం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఇవాళ ఆయన బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసిన అనంతరం ఈ విషయం తెలిపారు. అహ్మదాబాద్-ముంబయి మార్గంలో బుల్లెట్ రైలు పనులు శరవేగంగా సాగుతున్నాయని, తూర్పు, ఉత్తర, దక్షిణ భారతదేశంలోనూ బుల్లెట్ రైలు సేవలు విస్తరించేందుకు బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అంతేకాదు, వందేభారత్ రైళ్ల సేవలను దేశంలోని ప్రతి మూలకు పొడిగిస్తామని చెప్పారు.

### రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే..

## కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలి

హైదరాబాద్: రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆ మహనీయుని ఆశయాల దిశగా అందరం ముందుకు సాగుదామన్నారు. తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతకు కేసీఆర్ ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అనే స్ఫూర్తితోనే లక్షలాది మందిని సమీకరిస్తూ 14 ఏండ్లపాటు తెలంగాణ పోరాటాన్ని కేసీఆర్ నాయకత్వంలో కొనసాగించామని, ప్రజా పోరాటంతోనే రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో, అంబేద్కర్ ఆశయాల ఆలోచనల మేరకు పదేండ్లు తమ ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు. విద్యతోనే వికాసం వస్తుందని, వికాసంతోనే ప్రగతి వస్తుందని, ప్రగతి తోనే సమానత్వం వస్తుందన్న అంబేద్కర్ ఆలోచనతో 1022 గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. వాటినుంచి బయటకు వచ్చిన లక్షల మంది భవిష్యత్ తెలంగాణ పౌరులు నేడు అనేక ఉన్నత విద్యాసంస్థల్లో చదువుతున్నారని వెల్లడించారు. వీరంతా జీవితంలో పైకి వచ్చినప్పుడు సమాజంలో అసమానతలు తొలగిపోతాయన్నారు. గురుకులాల్లో చదువుకున్న పిల్లలు అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తారని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల బాబాసాహెబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను గౌరవించుకున్నామని తెలిపారు. తాము ఏర్పాటు చేసింది విగ్రహం కాదు విప్లవం అని కేసీఆర్ ఆనాడే చెప్పారన్నారు. సచివాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత కేసీఆర్‌కే సాధ్యమైందని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక్క జాతికి సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అందరి మనిషని చెప్పారు. ఆరోజు మహాత్మ గాంధీతో పోల్చి చూడదగిన గొప్ప నాయకుడన్నారు. బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల కోసం ఏ కార్యక్రమం చేసినా.. అవన్నీ అంబేద్కర్ ఆలోచన నుంచి వచ్చినవేనని పేర్కొన్నారు. వందకుపైగా దేశాల్లో అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటారని చెప్పారు. సమాజంలో సమానత్వం రావాలంటే రాజ్యాంగ స్ఫూర్తి కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని వెల్లడించారు. రాజ్యాంగం ప్రమాదంలో పడకూడదంటే కొన్ని పార్టీల కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలంతా అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ఆ దిశగా అందరం కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

## రాయి కొంచెం పక్కకి తగిలి ఉంటే ప్రాణం పోయేది... కొంచెం కింద తగిలి ఉంటే కన్ను పోయేది

విజయవాడ: సీఎం జగన్ పై గత రాత్రి విజయవాడ సింగ్ నగర్ వద్ద రాయితో దాడి జరగడం, సీఎం జగన్ కు ఎడమ కంటి పై భాగంలో గాయం కావడం తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. రాయి చేతితో విసిరి ఉంటే అంత బలంగా తగలదని, బహుశా ఎయిర్ గన్ వంటిది ఉపయోగించి ఉంటారన్న అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. రాయి కొంచెం పక్కకి తగిలి ఉంటే ప్రాణం పోయేది... కొంచెం కిందికి తగిలి ఉంటే కన్ను పోయేది అని సజ్జల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఏదేమైనా, ఇది ఆకతాయిలు చేసిన పని మాత్రం కాదని, పక్కా ప్లాన్ తో చేసిన హత్యాయత్నం అని ఆరోపించారు. కానీ, టీడీపీ నేతలు ఇదంతా డ్రామా అంటున్నారని, భద్రతా వైఫల్యం అని పచ్చ మీడియా అంటోందని మండిపడ్డారు. వారు కడుపుకు అన్నం తింటున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రతో టీడీపీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని, అందుకే చంద్రబాబు కొట్టండి అంటూ రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడుతున్నారని సజ్జల విమర్శించారు. చంద్రబాబు అల్లర్లు ఎలా సృష్టిస్తారో దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక పుస్తకంలో రాశారని వివరించారు. సానుభూతి కోసం ప్రయత్నించాల్సిన అవసరం జగన్ కు లేదని, గతంలో అలిపిరి ఘటన తర్వాత చంద్రబాబు సానుభూతి కోసం ఎలా నటించాడన్నది ఇంకా ఎవరూ మర్చిపోలేదని అన్నారు.

## గెలిచేది ఎందరో ఓడేది ఎందరో..?

మొదటి పేజి తరువాయి

నాలుగు స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ తరపున ఎంపీలుగా పోటీ చేస్తున్న 12 మందికి బీఆర్ఎస్ మూలాలు ఉండటం ఆసక్తి రేపుతోంది. వరంగల్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య, బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ రెండు నెలల క్రితం వరకు బీఆర్ఎస్ లోనే ఉన్నారు. కడియం కావ్య అయితే బీఆర్ఎస్ తరపున వరంగల్ టికెట్ ను కూడా దక్కించుకుని.. చివరి క్షణంలో కాంగ్రెస్ లో చేరిపోయి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. ఇక ఆరూరి రమేశ్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అదేవిధంగా మల్కాజిగిరిలో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, బీజేపీకి చెందిన ఈటల రాజేందర్ సైతం గతంలో బీఆర్ఎస్ నేతలే కావడం గమనార్హం. ప్రస్తుతం వీరిద్దరూ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో పోటీ పడుతున్నారు. అలాగే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ తరపున రంజిత్ రెడ్డి, బీజేపీ తరపున కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. విశ్వేశ్వర్ రెడ్డి కొన్నేళ్ల క్రితం బీఆర్ఎస్‌ను వీడగా, రంజిత్ రెడ్డి నెల రోజుల క్రితమే ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. మెదక్ లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నీలం మధు, బీజేపీ తరపున పోటీ చేస్తున్న రఘునందన్ రావు ఇద్దరూ మొదట్లో బీఆర్ఎస్ లోనే ఉన్నారు. ప్రస్తుతం వారిద్దరూ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఐఏఎస్ అధికారి వెంకట్రామిరెడ్డితో తలపడుతున్నారు. ఇలా మల్కాజిగిరి, మెదక్, చేవెళ్ల, వరంగల్ నుంచి ఎంపీలుగా పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులందరికీ బీఆర్ఎస్ మూలాలు ఉండటం ఆసక్తి రేపుతోంది. ఇది అరుదైన విషయం అంటున్నారు. మరి వీరిలో గెలిచేది ఎందరో, ఓడేది ఎందరో. గెలిచాక ఆయా పార్టీల్లో ఉండేది ఎవరో, పోయేది ఎవరో తేలాల్సి ఉంది.

### సీఎం జగన్‌పై రాయిదాడి ఘటన..

## రంగంలోకి దిగిన క్లూస్ టీమ్..

మొదటి పేజి తరువాయి



30 అడుగుల దూరం నుంచి ఆగంతకుడు దాడి చేసి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మరోవైపు పలువురు అనుమానితులను పోలీసులు విచారిస్తున్నారని తెలుస్తోంది. ఘటనా స్థలంలో వేలిముద్రలు కూడా సేకరించినట్టు తెలుస్తోంది. కాగా వైద్యుల సూచన మేరకు సీఎం జగన్ శనివారం రాత్రి హాస్పిటల్‌లో చేరి చికిత్స తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

సీఎం జగన్‌పై దాడి ఘటన గురించి ఈసీ ఆరా!

విజయవాడలో శనివారం సీఎం జగన్‌పై జరిగిన రాయి దాడి గురించి ఎన్నికల కమిషన్ ఆరా తీసింది. ఘటనపై విజయవాడ సీపీతో ఏపీ సీఈఓ ముఖేశ్ కుమార్ మీనా ఫోన్‌లో మాట్లాడారు. ఏం జరిగిందనే దానిపై రేపటిలోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నిందితులను త్వరగా గుర్తించాలని సీపీకి సూచించారు. మరోవైపు, రాయిదాడిలో గాయపడ్డ సీఎం జగన్‌ను విశ్రాంతి తీసుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. నుదుటిపై వాపు ఎక్కువగా ఉండటంతో రెస్ట్ అవసరమని పేర్కొన్నారు. ఈ క్రమంలో సీఎం తన యాత్రకు నేడు విరామం ఇచ్చారు. యాత్ర తదుపరి షెడ్యూల్‌పై వైసీపీ నేడు క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

# బీజేపీ మేనిఫెస్టోలో కీలక హామీ..




ఢిల్లీ: ఆదివారం 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఢిల్లీలో బీజేపీ మేనిఫెస్టోను విడుదల చేసింది. పేదలు, రైతులు, మహిళలు, సామాన్యుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పలు ప్రకటనలు చేశారు. గత కొన్ని నెలలుగా ఉజ్వల గ్యాస్ స్కీమ్, సాధారణ గృహోపకరణాల పథకంపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. దీంతో గ్యాస్ సిలిండర్ ధర స్వల్పంగా తగ్గింది. ఇప్పుడు ప్రతి ఇంటికి గ్యాస్ పైప్‌లైన్ అందించాలనే లక్ష్యాన్ని బీజేపీ ముందుంచింది.

ఏడు నెలల నుంచి ధరల పెరుగుదలకు బ్రేక్

గత ఏడు నెలలుగా ప్రభుత్వ కంపెనీలు దేశీయ గ్యాస్ ధరలను పెంచలేదు. 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ ధరను ప్రస్తుతం పెంచలేదు. కానీ దీనికి విరుద్ధంగా 300 రూపాయలు తగ్గించారు. కొన్ని నెలల్లో ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ మార్పు కస్టమర్లకు ఎంతో ఊరటనిచ్చింది. ఇప్పుడు ఈ మార్పు ఎన్నికల తర్వాతనా.. ఎన్నికల తర్వాత కూడా ఈ తగ్గింపు కొనసాగుతుందా అనేది త్వరలో వెల్లడికానుంది.

వచ్చే సంవత్సరాల వరకు ఉజ్వల యోజన సబ్సిడీ

గత మార్చిలో కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన కింద పేద మహిళలకు సిలిండర్‌పై రూ.300 సబ్సిడీని ప్రకటించింది. ఈ సబ్సిడీ మార్చి 2024 వరకు వర్తిస్తుంది. ఇప్పుడు ఈ సబ్సిడీ 31 మార్చి 2025 వరకు పొడిగించబడింది. సబ్సిడీ మొత్తం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ రెండేళ్ల క్రితం పార్లమెంటులో ప్రశ్నోత్తరాల సమయంలో ఇంటింటికీ గ్యాస్ పైప్‌లైన్ సౌకర్యం కల్పించే యోచన గురించి తెలియజేశారు. దీని ప్రకారం.. గ్యాస్ పైప్ లైన్ దేశవ్యాప్తంగా విస్తరించనుంది. దేశంలోని 82 శాతానికి పైగా భూమి, 98 శాతం జనాభాకు పైపులైన్ల ద్వారా డొమెస్టిక్ గ్యాస్ సరఫరా చేయబడుతుంది. దేశంలో 1000 ఎల్ఎన్‌జి స్టేషన్లను నిర్మించాలనే ప్రయత్నాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో అస్థిరత నెలకొంది. చాలా ప్రాంతాల్లో వాతావరణం చూస్తున్నామని, కాబట్టి దేశంలో సుస్థిర ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో బలమైన ప్రభుత్వం వస్తే కఠిన నిర్ణయాలకైనా వెనుకాడబోమన్నారు.

బీజేపీ సంకల్ప పత్రలో ఉన్న కీలక అంశాలు...

చైనా, పాకిస్థాన్, మయన్మార్ సరిహద్దుల పొడవునా మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సరిహద్దు కంచెల అభివృద్ధి.

కేవలం ఒక్క దశాబ్ద కాలంలో భారత్ 11 నుంచి 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఇప్పుడు భారత్ ను ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడమే బీజేపీ లక్ష్యం. 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు భారత్ చేజిక్కించుకునేందుకు ప్రణాళిక బద్ధ కృషి. సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అమలుకు బీజేపీ కట్టుబడి ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తాం. ఒకే దేశం ఒకే ఎన్నిక మా నినాదం... ఇప్పటికే దీని సాధ్యాసాధ్యాలపై కమిటీ వేశాం. కమిటీ సిఫారసులు వచ్చాక కార్యాచరణ ఉంటుంది. దేశంలో ఉన్నతస్థాయి విద్యాప్రమాణాలకు వేదికలుగా ఉన్న ఐఐటీ, ఐఐఎం, ఏఐఐఎంఎస్ వంటి జాతీయస్థాయి విద్యా సంస్థలను మరింత బలోపేతం చేస్తాం. వాటికి నిధుల కేటాయింపు, సామర్థ్యం పెంపు, మౌలికసదుపాయాల వృద్ధి, పరిశోధనలకు ప్రత్యేక నిధులు అందిస్తాం. పీఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద మరో ఐదేళ్ల పాటు 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్. పేద కుటుంబాలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఉచిత విద్యుత్ అందిస్తాం. పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాల సమీపంలో మహిళల కోసం హాస్టళ్ల నిర్మాణం... మహిళల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత. పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలు తదితర చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడం కోసం నారీ శక్తి వందన్ అభియాన్ పథకం. నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేలా ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి దేశంలోని అందరు వృద్ధులు. రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద అందించే రూ.6000 ఆర్థికసాయం కొనసాగింపు.

## సీఎం రమేశ్ కు ఢిల్లీ బాగా తెలుసు... అవతలి వ్యక్తికి ఢిల్లీ వీధులు చూడాలంటే ఐదేళ్లు పడుతుంది

విశాఖ జిల్లా : విశాఖ జిల్లా పాయకరావుపేటలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఇవాళ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ సిద్ధాంతాల ప్రాతిపదికగానే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇవాళ మోదీ సంకల్ప్ పత్ర పేరుతో మేనిఫెస్టో విడుదల చేసిందని అన్నారు. మేం ఇప్పటికే ఏపీలో సూపర్-6 పేరుతో మేనిఫెస్టో తీసుకువచ్చాం... మిత్రుడు పవన్ కల్యాణ్ 6 కాదు సార్ 10 ఇద్దాం అని అన్నాడు... నేను ఓకే అన్నాను... ఇప్పుడు మేమిచ్చే పథకాలు, కేంద్రం ఇచ్చే పథకాలు కలుపుకుంటే ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని చంద్రబాబు వివరించారు. మనం మహాలక్ష్మి పథకం అన్నాం... వారు నారీ శక్తి అన్నారు... ఈ రెండు కలుపుతాం అన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.1500 ఇస్తామని, ఇద్దరుంటే రూ.3000, ముగ్గురుంటే రూ.4500 ఇస్తామని తెలిపారు. జగన్ ఎంతమంది ఉన్నా అమ్మఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇస్తున్నాడని మండిపడ్డారు. కానీ తాము తల్లికి వందనం కింద, ఎంత మంది ఉన్నా రూ.15 వేల చొప్పున ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇద్దరుంటే రూ.30 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు, నలుగురు ఉంటే రూ.60 వేలు కూడా ఇచ్చే బాధ్యత తమది అని స్పష్టం చేశారు. నాడు దీపం పథకం తానే తీసుకువచ్చానని, ఇప్పుడు రేట్లు పెరగడంతో వాడకం మానేశారని, తాము అధికారంలోకి వస్తే ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత



ప్రయాణం కల్పించాం కాబట్టి ఆటోడ్రైవర్లకు కూడా సమాన ప్యాకేజి కల్పిస్తాం... త్వరలోనే దీనిపై ప్రకటన చేస్తామని చంద్రబాబు వివరించారు. కేంద్రం యువశక్తి పథకం తీసుకువస్తోంది, మనది యువగళం... ఈ రెండు కలుపుతాం... 20 లక్షల ఉద్యోగాలు మీకిచ్చే బాధ్యత మాది... నిరుద్యోగులకు రూ.3 వేల భృతి ఇప్పిస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. మేం అధికారంలోకి వస్తే నెలకు రూ.4 వేల పెన్షన్ ను మీ ఇంటి వద్దకే అందిస్తా... మేం అధికారంలోకి వచ్చేది జూన్ లో... కానీ ఏప్రిల్, మే నెల పెన్షన్లను కూడా కలిపి జూన్ లో అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గరీబ్ యోజన కింద కేంద్రం ఇచ్చే 5 కేజీల బియ్యం పథకాన్ని కూడా కొనసాగిస్తామని వెల్లడించారు. జగన్ ఏమీ ఇవ్వకుండా, కేంద్రం ఇచ్చేవాటికి తన స్టిక్కర్లు వేసుకుంటున్నాడని విమర్శించారు. వాలంటీర్లకు కూడా ఇప్పటికే చెప్పాం... గౌరవ వేతనం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతాం అని హామీ ఇచ్చారు.

పారాచ్యూట్ వేసుకుని వచ్చాడు!

మొన్నటివరకు ఇక్కడొక ఎమ్మెల్యే ఉండేవాడు. ఏమీ మిగల్చకుండా మొత్తం పాయకరావు పేటను ఊడ్చేశాడు. ఇప్పుడు ఇంకొక ఎమ్మెల్యే ఇక్కడికి అభ్యర్థిగా ఎక్కడ్నించో వచ్చాడు... పారాచ్యూట్ వేసుకుని దిగాడు. అతడు అరాచకీ అక్కడ చెత్త... అతడ్ని తీసుకువచ్చి పాయకరావుపేటలో పడేశారు. గతంలో నేను సీఎంగా ఉన్నప్పుడు నక్కపల్లిలో ఏపీఐఐసీ ద్వారా 8 వేల ఎకరాల భూ సేకరణ జరిపాం. ఇప్పుడు హామీ ఇస్తున్నా... పరిశ్రమలు తీసుకువస్తా... పెట్రో కెమికల్ కారిడార్ కూడా ఏర్పాటు చేస్తాం. ఇక్కడి పిల్లలు ఉద్యోగాల కోసం ఎక్కడికీ వెళ్లకుండా ఇక్కడే పరిశ్రమలు తీసుకువస్తాం.

### సీఎం రమేశ్ సమర్థుడు

సీఎం రమేశ్ ఒక సమర్థుడైన వ్యక్తి. నేనెరిగిన వ్యక్తి. ఢిల్లీలో ఎంతో పలుకుబడి ఉన్న వ్యక్తి సీఎం రమేశ్. అవతలి వ్యక్తికి ఢిల్లీలో వీధులు చూడాలంటే ఐదేళ్లు పడుతుంది. కానీ సీఎం రమేశ్ కు పన్నెండేళ్ల అనుభవం ఉంది. కేంద్ర నాయకులతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన ఎన్డీయే అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. రాష్ట్రం, కేంద్రం డబుల్ ఇంజిన్ లా కలిస్తే, దానికి పవన్ కల్యాణ్ శక్తి కూడా తోడైతే ఆ పవరే వేరు. మరోసారి చెబుతున్నా... అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గానికి సీఎం రమేశ్ సరైన అభ్యర్థి. ఇక, పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి తగిన అభ్యర్థి... అనిత పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి తగిన అభ్యర్థి అనిత. వీరిద్దరినీ మీరందరూ ఆశీర్వదించాలి.

# తెలంగాణపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి

మొదటి పేజి తరువాయి

ఓ వైపు సీఎం రేవంత్ ఏమో 14 స్థానాల్లో గెలుస్తామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ మేరకు కాంగ్రెస్ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. కానీ శ్రీధర్ బాబు మాత్రం రెండు స్థానాలు తక్కువగా చెప్పడం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఒక పార్టీ నేతలందరూ ఒకే మాట మీద ఉంటే ప్రజల్లోనూ నమ్మకం కలుగుతోంది. కానీ ఇలా ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడితే మొదటికే మోసం వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ ఎన్ని చోట్ల విజయం సాధిస్తుందన్నది ఎన్నికల ఫలితాల తర్వాత తెలుస్తుంది. కానీ ఎన్నికల్లో ఓట్లు పడేలా ప్రజలకు నమ్మకం కలిగించేలా, క్యాడర్‌ను ఉత్సాహపరిచేలా నాయకులు ఇన్ని సీట్లు గెలుస్తామని అంచనాతో చెబుతుంటారు. వీలైనన్ని ఎక్కువ సీట్లే గెలుస్తామని చెప్పి కార్యకర్తలు మరింత జోష్‌తో పనిచేసేలా చూస్తుంటారు. ఇప్పుడు రేవంత్ అదే చేస్తున్నారు. మిగతా



కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అదే మాటతో జనాల్లోకి వెళ్లే బాగుంటుంది. అలా కాకుండా మంత్రి శ్రీధర్ బాబులా మరో మాట మాట్లాడితే పార్టీకే నష్టం కలుగుతుందనే టాక్ ఉంది. దీంతో కాంగ్రెస్ గెలిచే స్థానాలపై ఆ పార్టీ నాయకులకే క్లారిటీ లేదని ప్రత్యర్థి పార్టీలు విమర్శించే అవకాశం ఉంది.

# జగన్ పై దాడిని ఖండించిన స్టాలిన్....కేటీఆర్ !

అమరావతి: ఇది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ విధానాల మీద విభేదాలు ఉండాలి తప్ప నాయకుల మీద కాదు. కానీ రాను రానూ నాయకుల మధ్యనే యుద్ధానికి రంగం సిద్ధం అవుతోంది. ఏపీ చూస్తే మరీ దారుణం. విభజన తరువాత ఉన్న కష్టాలు చాలవన్నట్లుగా మరీ దారుణమైన రాజకీయాలు అక్కడ సాగుతున్నాయి. రెండు పార్టీలు రెండు కులాలు రెండు కుటుంబాలు అన్న వాతావరణమే నేటికీ ఉంది. రాజకీయ పదవి తన కుటుంబానికే దక్కాలన్న కసి పట్టుదలతో రాజకీయాలు చేయడం అలవాటుగా మారింది. ప్రజలకు కొత్త ఆప్షన్ దొరకడం లేదు. అందుకే ఏపీలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాజకీయాలు వ్యక్తిగతం అయిపోయాయి. కులాల మధ్య సంకుల సమరం అయిపోతున్నాయి. దేనిని కరెక్ట్ గా చూసి విమర్శించే ధోరణి ఏనాడో పోయింది. అన్నీ వక్ర చూపులే వక్ర భాష్యాలే. ఆఖరుకు పరిస్థితి ఎంతదాకా వచ్చింది అంటే భౌతిక దాడులు చేసుకునే దాకా అని చెప్పాల్సి ఉంటుంది. అది ఎవరు అయినా కానీ ఖండించాలి. కానీ ఏపీలో ఆ వాతావరణం కూడా లేకుండా పోతోంది. పొరుగున ఉన్న తమిళనాడు సీఎం స్టాలిన్ జగన్ మీద జరిగిన రాయి దాడిని ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు అని ఆయన పేర్కొన్నారు. విధానపరమైన పోరాటాలు చేయాలని కోరారు. జగన్ జాగ్రత్త అంటూ బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ట్వీట్ చేసారు. జగన్ కి పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. ఎన్నికల సంఘం ఈ తరహా దాడుల మీద కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదని అన్నారు. ఏపీ సీపీఎం కార్యదర్శి శ్రీనివాసరావు సైతం ఖండించారు బాధ్యుల మీద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇదిలా ఉంటే ఏపీలో జరుగుతున్న ఎన్నికల తీరు, ప్రచారాలు పరస్పర విమర్శలు కూడా తీవ్ర స్థాయికి చేరుకుంటున్నాయి. నాయకులు వేదికలు ఎక్కి తీవ్రంగా రెచ్చగొట్టే భాషనే వాడుతున్నారు. వారు బాగానే ఉంటారు. విని



రెచ్చిపోయేది క్యాడరే.వారే ఆవేశానికి లోను అవుతారు. ఫలితంగా భౌతిక దాడులకు తెగ బడతారు. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల నుంచే మార్పు రావాలి. భాషను మార్చుకోవాలి. విమర్శలు హద్దు దాటకుండా చూసుకోవాలి. కానీ ఏపీలో అది సాధ్యమా అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. అనుకుంటే సాధ్యమే. మరి పిల్లి మెడలో గంట కట్టేదెవరు అన్నది కూడా ప్రశ్న. మొత్తం మీద చూసుకుంటే దాడులు ఎపుడూ ప్రజాస్వామ్యానికి క్షేమకరం కాదు, హింస ఎపుడూ మేలు చేయదు. ఆ సంగతి అంతా గుర్తించాలి.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు....

పూలమాలలు వేసి నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్





మెదక్ ప్రతినిధి,(**గౌతమ్ న్యూస్** ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఉదయం తూప్రాన్ ఆర్టీసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడన్నారు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడన్నారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడన్నారు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపికైయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతీ కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పల్లెర్ల రవీందర్ గుప్త, రామునిగారి శ్రీశైలంగౌడ్,కుమ్మరి రఘుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు యావపూర్ యాదగిరి, మాసాయిపేట యాదగిరి, సర్గల రాములు, పర్శ నర్సింగ్ రావు, సర్గల నర్సింలు, నర్సింగ్ రావు, మహమ్మద్అలీ కో ఆప్షన్ నెంబర్, యాదగిరి, నరసింహ, స్వామీ,కృష్ణ, శ్రీనివాస్, మన్నే శ్రీనివాస్, బాయికాడి అంజి, చిన్నిగ్ మల్లిఖార్జున్, బిక్షపతి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనె యువతకి స్ఫూర్తిదాయకం





నర్సంపేట (**గౌతమ్ న్యూస్** ): మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో పట్టణ అద్యక్షులు శీలం రాంబాబు గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట నియోజవర్గ బిజెపి నాయకులు డా.. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి పుల్లారావు జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ పట్టణ ఇంఛార్జి గుడిపూడి రాధాకృష్ణ అనంతరం డా,,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం ఇవ్వడం కొసం కృషి చేసిన మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ అని అన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ బడుగు బలహీనవర్గాలకు చెందిన రామనాద్ గోవింద్, ద్రౌపతి ముర్ము లాంటి వారిని భారత దేశంలో అత్యుత్తమ స్థానం కల్పించారు అని అన్నారు. అంబేద్కర్ గారు వేసిన



బాటలో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నరేంద్ర మోడీ గారు ముందుకు నడుపుతున్నారు. భారతదేశంలో అంబేద్కర్ గారిని గౌరవించిన ఎకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమే అని చెప్పారు. అలాగే అంబేద్కర్ గారి జీవితం ఒక మార్గదర్శకం అనీ... అంబేద్కర్ గారి ఆశయాలను సాధిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, మోర్చల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంఛార్జులు, బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందిగామ మండలంలోని ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి





నందిగామ (**గౌతమ్ న్యూస్** ): అంబేద్కర్ పుట్టినరోజు ను బహుజనులంతా అంతా ఇది ఒక పెద్ద పండుగలో జరుపుకోవాలని ప్రముఖ టీవీ ఛానల్ రిపోర్టర్ కొమ్ముకూరి రాంబాబు, ఆంధ్ర రేఖ రిపోర్టర్ దామాల కిషోర్ పేర్కొన్నారు. రాంబాబు మాట్లాడుతూ సమాజంలో అసమానతలను రూపుమాపి... వివక్ష లేని వ్యవస్థను ఏర్పాటు చేయడమే అంబేద్కర్ లక్ష్యం... ప్రతి ఒక్కరికి సమాన విలువలు ఉండాలనే ఆకాంక్షతో సమానత్వపు హక్కు సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మానవజాతి మనుగడ ఉన్నంతవరకు మరువలేనిది .. అంబేద్కర్ మహోన్నత ప్రజాస్వామిక వాది... దేశ వ్యవస్థలకు దిక్సూచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్... సంఘసంస్కర్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ రూపకర్తగా ఆయన అందించిన సేవలు ఎనలేనివి ... ఎన్నటికీ మరణం లేని మహనీయుడు అంబేద్కర్ ను తలుచుకుంటూ తరతరాలుగా స్ఫూర్తి పొందుతున్నాం... అభివృద్ధి - అభ్యుదయానికి మధ్య అవినాభావ సంబంధం అంబేద్కర్ భావజాలం ... నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ, నా అగ్రవర్ణ పేదలు అంటూ.... వారికి మంచి చేయాలనే సామాజిక విప్లవాన్ని... తెచ్చిన గొప్ప మార్పుకి శ్రీకారం చుట్టాలని కోరారు

# సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్న పాలకులు...

## అంబేద్కర్ జయంతి సభలో కెవిపిఎస్ నేత జిన్నా లచ్చన్న..

డోర్నకల్/మరిపెడ (**గౌతమ్ న్యూస్** ): స్వాతంత్ర ఉద్యమంతో సంబంధం లేని బిజెపి నేడు సామాజిక న్యాయాన్ని, పౌర హక్కులను సమాధి చేస్తూ ప్రజాస్వామ్యానికే ప్రమాదంగా మారుతూన్నాయని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. ఆదివారం మండలంలోని అబ్బాయి పాలెం, ఎడ్జెర్ల, సీతారాంపురం, తాళ్ల ఉకలు, వెంకంపాడు,తదితర గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 5 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్, సామాజిక సంస్కరణ కర్త మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా జన జాతర, సదస్సులు, సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. పులే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తి తో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బిజేపి కుట్రలు చేస్తుందని అన్నారు.3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందని అన్నారు. స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ బిజెపిలు నేటి దేశభక్తి పేరుతో ఫోజు పెడుతున్నాయని విమర్శించారు. దేశంలో 2014 గణాంకాల ప్రకారం 40వేల 172 దాడుల సంఘటన జరిగితే అవి 2021 నాటికి 50 వేల900 లకు



పెరిగాయని అన్నారు.దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేపుకు గురైందనిఅన్నారు. బిజెపి పాలనలో మహిళలకు, క్రిస్టియన్లకు, ముస్లింలకు, రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు.మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ నీ ఓడించాలని, లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు.పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన



తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను,ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్, పుల్లూరి క్రాంతి, మట్ట మురళి, మల్లెపంగు విజయ్, గోపి రమేష్, గోపి మధుసూదన్, వంగూర్ నవీన్, మహేష్, రామన్న, చింత వెంకటేష్, గంగుల వెంకటేష్, నవీన్, రమాకాంత్, తదితరులు ఉన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయం

నియోజకవర్గంలో లక్ష ఓట్లు వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలి.

రైతు బంధు పై బిఆర్ఎస్ దుష్ప్రచారం.

బీసీ అభ్యర్థి నీలం మదును గెలిపించుకోవాలి.

సంగారెడ్డి నియోజకవర్గ పార్లమెంట్ కార్యకర్తల సమావేశంలో అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ





కొండాపూర్ (**గౌతమ్ న్యూస్** ): పార్లమెంట్ ఎన్నికల కార్యకర్తల సమావేశం మల్కాపూర్ చౌరస్తా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు.తాను ఎవ్వరికీ భయపడలేదు అని, భయపడితే రాజకీయం చేయలేమని అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ అన్నారు. బిఆర్ఎస్ హాయంలో అనేక నిర్బంధాలకు గురయ్యామని పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గ పార్లమెంట్ కార్యకర్తల సమావేశం ఆదివారం సంగారెడ్డి పట్టణ కేంద్రంలో అసెంబ్లీ ఇన్చార్జి జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ మాట్లాడుతూ.. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో అక్రమ కేసుల నమోదు, జైలుకెళ్లామని తెలిపారు. జనాల్లో ఉన్నాం.. అందుకే ప్రజలు ఆదరించి మళ్లీ పట్టం కట్టారని అన్నారు. ఎంపీపీ స్థాయి నుంచి మినిస్టర్ వరకు ఎదిగానని చెప్పారు. రైతు బంధు పథకంపై బిఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పుడు కొంత ఇప్పుడు కొంత బిచ్చం వేసినట్లుగా రైతుబంధు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 99శాతం మేర రైతులకు ఒకేసారి రైతుబంధును వేసామని స్పష్టం చేశారు. కేటీఆర్ కు హామీలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయా? మీరిచ్చిన వంద హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. హామీలు నెరవేర్చలేని బిఆర్ఎస్ కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయం అన్నారు. గజ్వేల్ సిద్దిపేట నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కి పాటు పడే ఏకైక పార్టీ కాంగ్రెస్సే నని పేర్కొన్నారు. జగ్గారెడ్డి వర్క్ మైండ్ ఉన్న వ్యక్తి అని, ఈ ఎన్నికలలో సంగారెడ్డి నుండి మెజారిటీ తీసుకు వస్తాడన్న ఆత్మవిశ్వాసం తనకు ఉందన్నారు. మెదక్ గడ్డ నుంచి పోటీ చేసిన ఇందిరమ్మ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు దోహద పడిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఎన్నికలలో ఎంపీ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంటే రాహుల్ గాంధీ నానమ్మ సీటు గెలిచిందని, సోనియా గాంధీ అత్తమ్మ సీటు గెలిచిందని సంతోషపడుతారని పేర్కొన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కాబోయే ఎంపీ నీలం మధు ముదిరాజును గెలిపించుకుని, పార్లమెంట్కు పంపించాలని కోరారు. 30 రోజులు నిద్రాహారాలు మాని ఎంపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు సూచించారు.

### రాహుల్ ప్రధాని అవ్వాలన్నదే ప్రతి ఒక్కరి ఆకాంక్ష

సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇన్చార్జ్ జగ్గారెడ్డి ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలని యావత్ భారతావని లోని కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఆకాంక్షిస్తున్నారని సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నియోజకవర్గంలో ఎంపీ అభ్యర్థి నీలం మదుకు లక్ష ఓట్లు సాధిస్తామని స్పష్టం చేశారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించినటువంటి ఈ పార్లమెంట్ సెగ్మెంట్ కు ఘన చరిత్ర ఉన్నదన్నారు. కార్యకర్తల సమిష్టి కృషితోనే లక్ష మెజారిటీ టార్గెట్ రీచ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయనుందని స్పష్టం చేశారు.

### ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఎంపీ అభ్యర్థి నీలం మధు...

తెలంగాణ ఇచ్చినది కాంగ్రెస్ పార్టీ అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా అవకాశం ఇవ్వాలని, ఇందుకు కార్యకర్తలందరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ ప్రాంతానికి ఫ్యాక్టరీలు, కంపెనీలు తీసుకొచ్చి యువతకు ఉపాధిని కల్పించిందని తెలిపారు. మెదక్ పార్లమెంటు పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చిన అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి కొండా సురేఖ సంగారెడ్డి ఇంచార్జ్ జగ్గారెడ్డి గార్లకు ధన్యవాదాలు చెప్పారు.

### ఎంపీ అభ్యర్థి మధును గెలిపించుకోవాలి

### ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నీలం మధు ముదిరాజును తప్పనిసరిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో బూత్ వైజ్ గా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతోపాటు, సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్



మ్యానిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుం కుమార్, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ అనంత కిషన్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రఘుగౌడ్, రామ్ రెడ్డి, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు వై ప్రభు, ఎంపీపీ మనోజ్ రెడ్డి, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, మండల యువజన అధ్యక్షులు సునీల్, కొండాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా ఘనంగా అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్.

మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మోహన్ రాజు.



కొండాపూర్ (**గౌతమ్ న్యూస్** ): అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు బి.ఆర్ అంబేద్కర్ అని అత్యంత మేధోసంపతితో భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మోహన్ రాజు అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా పులమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సంధర్భంగా కొండాపూర్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుల తోపాటు గ్రామాల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ అణ గారిన వర్గాల కోసం జీవితాంతం పరితపించి వారి జీవితాల్లో సామాజిక విప్లవ స్ఫూర్తి నింపిన ప్రదాత అని పేర్కొన్నారు. స్వాతంత్ర భారత దేశంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలందరూ సమనత్వంతో జీవించాలని, భావితరాలకు సమ సమాజాన్ని అందించాలని కాంక్షతో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో యువజన సంఘాలు, గ్రామ పెద్దలు, తాజా మాజీ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతియ అథ్లెటిక్స్ లో పతకాలు సాదించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): పాల్వంచ : భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో పాల్వంచ , శ్రీనివాస కాలనీ లోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ లో ఈ ఉదయం నిర్వహించిన జిల్లా మిడిల్ మరియు లాంగ్ డిస్టన్స్ అథ్లెటిక్స్ ఎంపికలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ఒలింపిక్ జండా ను ఊపి పరుగుపందెం పోటీలను ప్రారంభించారు ,ఈ సందర్భముగా ఆయన మాట్లడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా జిల్లా నలుమూలలనుండి 200 మంది యువ అథ్లెట్లు పాల్గునట ఏంతో ఆనందాన్ని కలిగించిందని ,ఇదీ ఉత్సహం తో రానున్న రాష్ట్ర ,జాతియ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో పతకాలు గెలుపొంది జిల్లా పేరును జాతీయ స్థాయి లో వినిపించాలని అథ్లెట్లు ను కొరారు .అనంతరము జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రములో రాష్ట్ర ఆదివాసీ నాయకుల ఆరేం ప్రశాంత్ విజేతలకు మెడల్స్ బహుకరించారు ఈ సందర్భముగా మాట్లడుతూ క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం ఎపుడువుంటుందని తెలిపారు .ఈ కార్యక్రమము లో జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షలు డాక్టర్ యుగంధరెడ్డి మాట్లాడుతూ రానున్న సమ్మర్ కోచింగ్ కాంప్ కు పాల్వంచ ,కొత్తగుడెం లో సింథటిక్ టిన్నిస్ కోర్ట్ లు స్పోర్ట్స్ అథారిటీ సహకారం తో అందుబాటులోకి తీసుకు వచ్చామని ,ఈ అవకాశాన్ని జిల్లా లొని క్రిడాకారులుఉపయోగించుకొని ,జాతియ ,అంతర్జాతియ పోటిలలో ఫల్గునాలని ,త్వర లో మంచి కోచ్ లను కూడా నియమిస్తామని తెలిపారు .ఈ సందర్భముగా అంతర్జాతియ అథ్లెట్ అన్నం వెంకటేశ్వర్లు క్రిడాకారులు తో తన అనుభవాలను వివరించారు . ఈ ఎంపికలను జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ అద్వర్యం లో కోచ్ లు జె .గిరిప్రసాద ,అక్బర్ ,ఎం.నరేశ్, దుర్గాప్రసాద్, నాగరాజు పర్యవక్చించారు .ఈ పోటిలనుండి 25 మంది అథ్లెట్లు ఎంపికచేసి ఈ నెల 28 వ తేదీ సూర్యాపేట లో జరగబోవు రాష్ట్ర అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలకు పంపుతామని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .

## వేదాద్రి గ్రామానికి చెందిన ఆనంగి గంటయ్య స్వగృహంలో ఉప్పలమ్మ,ఎల్లమ్మ తల్లి కొలుపుల కార్యక్రమం





నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన ఆనంగి గంటయ్య స్వగృహంలో ఉప్పలమ్మ,ఎల్లమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో పాల్గొన్న పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు (వాసు) వారి తో పాటు కలిసి పాల్గొన్న ఆనంగి శ్రీనివాస్ యాదవ్

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ముఖ్య అతిథిగా హాజరైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి, జడ్పిటిసి సంతోష, కౌన్సిలర్ జైదుపల్లి మురళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, రత్నారెడ్డి, మహిపాల్ రెడ్డి, అనంత్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, ఎర్రవల్లి జాఫర్, రెడ్యా నాయక్, వెంకట్ రెడ్డి, పరశురాం నాయక్, శ్రీనివాస్, సర్వరాజ్, పెండ్యాల అనంతయ్య, సామ ప్రభాకర్ రెడ్డి, దీపు, రంగరాజ్, మల్లేష్, యాదగిరి, జంగయ్య, జగన్, రాజలింగం, దేవి, నరేందర్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని రామయ్య గూడలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్యాడా ప్రభాకర్, కౌన్సిలర్ కృష్ణారెడ్డి, సుధీర్, రఘు, శ్రీకాంత్, నవీన్, రమేష్ నాయక్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సల్బత్తాపూర్ గ్రామంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వా జయంతి వేడుకలు



వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు వికారాబాద్ జిల్లా, బంట్వారం మండలం,సల్బత్తాపూర్ గ్రామంలో, ఆదర్శ అంబేద్కర్ యూవజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూవజన సంఘం నాయకులు, మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే, మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామని, అన్ని వర్గాల వారికీ సమాన హక్కులు కల్పించాడని,18, సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించారని, మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించారని కొనియాడారు, ఈ కార్యక్రమం లో, సొసైటీ డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, కావలి నర్సిములు, కావలి పెంటయ్య, గల్ల బాల్ రాజ్, ఎక్కెల్లి నర్సిములు, ఎక్కెల్లి నరేష్, ఎక్కెల్లి టోనీ, ఎక్కెల్లి ప్రవీణ్, ఎక్కెల్లి శివ కుమార్, ఎక్కెల్లి గోవర్ధన్, అల్లాపురం బాల్ రామ్, ఎక్కెల్లి బాల్ రాజ్, ఎక్కెల్లి నవీన్ కుమార్, ఎక్కెల్లి పరశురామ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న , భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు విజయవాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జై భీమ్ శ్రీనివాస్



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు విజయవాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయినా జై భీమ్ శ్రీనివాస్ , ఈరోజు ఏప్రిల్ 14 అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాల సందర్భంగా, స్థానిక కంచికచర్ల , అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ బొమ్మకి జైభీమ్ శ్రీనివాస్ పూల మాలలు వేసినారు మరియు స్థానిక నందిగామలో, నందిగామ బార్ అసోసియేషన్ జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో జై భీమ్ శ్రీనివాస్ పాల్గొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రసంగించినారు ఈ సందర్భంగా అంబేద్కర్ గారిని అందరు ఆదర్శంగా తీసుకోవాలి అని జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అయిన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన ఏకైక మహానుభావుడు ,చరిత్రకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రమే అని ఈ సందర్భంగా జై భీమ్ శ్రీనివాసు తెలిపారు అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని ,నాలెడ్జిని ,ఆయన చరిత్రను ,ఆయన చదును చూసి ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ ది నాలెడ్జి పర్సన్ గా గుర్తించారు అని జైభీమ్ శ్రీనివాస్ తెలిపారు





# రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరునిది

### అంబేద్కర్ ఆశయాలను సాధించాలి. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలు పంపిణీ.



ఏటూరు నాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరునిదిని టి ఎమ్ ఎమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. టీయూడబ్ల్యూజే.ఐజేయు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివకుమార్ అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరంప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి అఫ్జల్ పాషా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసిప్రతి ఒక్కరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం. అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వావిలాల స్వామి అధ్యక్షతన జయంతి ఉత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు



మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ భారత గడ్డపై పుట్టడం.భారతదేశ అదృష్టంగా భావించాలి. ఎందుకంటే? ఆయన మామూలు వ్యక్తి కాదు. మహోన్నత భావాల శక్తి.ఆయన జీవితం కన్నీటి సంద్రం.ప్రతి రోజూ పోరాటాల మయం.చుట్టూ అవమానాలు, హేళనలు చేసే సమాజం.అంటరానివాడిగా ముద్ర. ఏం చేద్దామన్నా సమస్యే. ఒక్క అడుగు ముందుకు వేసేలోపు,వెనక్కి లాగేసేలా వంద అడుగుల కుటిల యత్నాలు. అలాంటి చోటా.అన్నింటినీ మౌనంగా భరిస్తూ,పర్వతమంత సహనంతో మెలగుతూ.ఉలి చెక్కిన శిల్పంలా తనను తాను మలచుకుంటూ. రాజ్యాంగ నిర్మాతగా మారి.ఈ దేశానికి సరైన దిశా నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ నేడే ఒక గొప్ప పండుగ. మతాల పండుగ కాదు.కులాల పండుగ కాదు.వర్గాల పండుగకాదు కంచముల మెతుకులు కలిపి కడుపు నిండా తింటున్న మనస్సుల పండుగ అంబేద్కర్.అజాతశత్రువు.ఒక సంస్కర్త.సమతామూర్తి కులరక్కసిపై శాంతియుతంగా అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు. న్యాయవాదిగా 44 మంది స్వాతంత్ర్యసమర వీరుల తరపున (తన భార్య మరణవార్త విని కూడా వెళ్ళకుండా) వాదించి వారిని మరణశిక్ష నుండి వారిని కాపాడిన స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతి మనుగడ కోసం తన భార్య, నలుగురు పిల్లల్ని కోల్పోయిన త్యాగశీలి. బ్రిటిష్ రాణి తనకోసం ఇంగ్లాండులో ఒక ప్రత్యేకమైన హోదా కల్పించి నెలకు 50 వేల పౌండ్ల జీతం ఇస్తానని చెప్పినా వినకుండా మన దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం తన ఆ అవకాశాన్ని తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి.(ఆయనే గనక బ్రిటిష్ రాణి కోరికను ఒప్పుకొని ఉంటే మన రెండు తెలుగు రాష్ట్రాలను కొనగలిగే సంపన్నుడై ఉండేవారు).కార్మిక హితుడు.సకలజన సన్నిహితుడు మచ్చలేని మనిషి.మహిళా అభ్యుదయవాది మనిషే మానవ రూపేనా" అన్న సామెతను నిజం చేసిన దేవుని లాంటి మనిషి, కారణజన్ముడు.అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్. తెలంగాణ మాల మహానాడు. ఎమ్మార్పీఎస్. నేతకాని హక్కుల పోరాట సమితి. బీసీ హక్కుల పోరాట సమితి. డీఎస్పీ. అంబేద్కర్ వాదులు. మేధావులు. నాయకులు. నామకరం చందు గాంధీ.చిటమట రఘు. దావూద్. బోడ సత్యం.మామిడి లాలయ్య. గోగు మల్లయ్య.వావిలాల చిన్నల్లయ్య. జాడి రాంబాబు. నేగరకంటి సురేష్. మాదరి రాంబాబు. రంజిత్ కుమార్. తరుణ్. భాగ్య. గోవర్ధన్ రెడ్డి. అల్లంల రమేష్. వావిలాల జనార్ధన్. కిషోర్. ఖలీల్. రమేష్. సాంబశివరావు. ఉపేందర్. మల్లయ్య.శంకర్. సతీష్.తదితరులు పాల్గొన్నారు.

### ఈ మహనీయుడే లేకుంటే మనం ఎక్కడ.

మనపై చేసిన కక్ష సాధింపు కుట్రలను, ఆయన అందించిన రాజ్యాంగం యొక్క హక్కుల ద్వారానే పోరాడి గెలిచాం. అందుకే నేడు ఈ ప్రజాస్వామ్యంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్నాము. దీనికంతటికి కారణం ఆ మహనీయుడు, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజలందరికీ ముందస్తుగా అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు రాజ్యాంగం రాసిన వ్యక్తికి 32 డిగ్రీలు ఉన్నాయి వారిని విమర్శించేవారికీ సంతకంసరిగా పెట్టడం రాదు ప్రపంచ జ్ఞాని జయంతి శుభాకాంక్షలు విద్యతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని నమ్మినప్రపంచ మేధావిబాటలో విద్యార్థులు విద్యతోనే వివేకంఅని ఆ విద్యార్థుల మధ్యన త్యాగాల తల్లి రామబాయి అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకంతో పాటు భారత రాజ్యాంగ పుస్తకంతో బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలో అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక,రాజకీయ రంగాల్లో సమన్వయం కోసం అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించిన,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు స్మరించుకుంటూ అంబేద్కర్ ఆశయాలను ఆచరిద్దాం. సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డా,బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి కన్నాయి గూడెం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి అంజన్ రావు జిల్లా నాయకులు దుర్గం రాజుకుమార్ అంబేద్కర్ యువజన సంఘము కన్నాయి గూడెం మండల అధ్యక్షులు కావిరి నర్సింహా రావు మూఢనమ్మకాల నిర్మూలన సంఘం మండల అధ్యక్షులు గంధర్ల అంజయ్య శ్రీ కళ వేదిక ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి నారాయణ తరపున ఘన నివాళులు అర్పిస్తున్నాము.

## చిట్యాల మండల కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలు నేటి యువత కొనసాగించాలి..

### అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ రాజేందర్...



చిట్యాల**(గౌతమ్ న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం ద్వారా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య చిట్యాల జెడ్పిటిసి గొర్రె సాగర్ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆరేపల్లి మల్లయ్య అధ్యక్షులు తౌటం నవీన్ బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ పాముకుంట్ల తిరుపతి కట్కూరి మొగిలి మాస్ రమేష్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశానికిపేరు రావడానికి అంబేద్కర్ గారు కృషి చేశారని అలాగే అంటరానితనం మూఢనమ్మకాలు అస్పృశ్యతా బానిసత్వం అవమానాలు ఎదుర్కొన్నాడని తెలిపారు పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగం రచించాడని కుల మతాలకు అతీతంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని తెలిపారు ఈ భారత రాజ్యాంగం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనను కొనసాగిస్తున్నాయని తెలిపారుఈ రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దబ్బేట అనిల్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్ అంబేద్కర్ విగ్రహ దాత కట్కూరి నరసయ్య జిల్లా మండల నాయకులు పర్లపెల్లి కుమార్ పిట్టా సురేష్ గుర్రం చందు మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరిసునీల్ పుల్ల ప్రతాప్ దాసారం నరేష్ గురు కుంట్ల కిరణ్ కనకం తిరుపతి సుమన్ రాజు నాయక్ పుల్ల సతీష్ టేకు రవి గుర్రం అశోక్ దొడ్డి ఉషా కిరణ్ కటుకూరి రాజేందర్ సంజయ్ గడ్డం సదానందం దొడ్డి దేవేందర్ పుల్ల సందీప్ పులాల నాగరాజు గుర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మద్వాపూర్ గ్రామంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ 133 వా జయంతి వేడుకలు





వికారాబాద్ జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం, మద్వాపూర్ గ్రామంలో,ప్రపంచ మేధావి భారతదేశ ప్రజల ఆశాజీవి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్. భారత రాజ్యాంగ రచనలో తన కుటుంబాన్ని సైతం వదులుకొని దేశ ప్రజల క్షేమాన్ని భారతదేశ ఔన్నత్యాన్ని చాటడానికి ప్రపంచంలోనే లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించిన గొప్ప రాజనీతిజ్ఞుడు బాబాసాహెబ్ అంబేద్కర్,గనక రాజ్యాంగాన్ని రచించకుంటే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యమయ్యేది కాదు జాతి,మత, ప్రాంత, కులాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమాన్ని, క్షేమాన్ని కాంక్షించిన గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో పెద్ద ప్రభు, పోచయ్య, గోవింద్ రెడ్డి, నర్సిములు, అంజిలయ్య, శ్రీశైలం, వెంకటేష్, ఆశయ్య, శ్రీనివాస్, రఘుపతి, బాలయ్య,.మహేందర్, సాధక్ మియా, రమేష్, అంబేద్కర్, బహుజన యూవజన సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు





టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** రాజ్యాంగ నిర్మాణ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సులానగర్ లో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు ఉండేటి బసవయ్య ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అలాగే బేతంపూడి గ్రామపంచాయతీ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా కమ్యూనిటీ హాల్ ముందు పాలాభిషేకం చేశారు. అలాగే గోలియా తండా సేవాలాల్ గుడి బోడ బాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ నిర్మాణంలో తనదైన ముద్ర వేసి ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కల్పించినటువంటి రిజర్వేషన్ల ద్వారా అనేకమంది ఉద్యోగ మరియు రాజకీయ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు అంబేద్కర్ అందరి వాడు అన్నారు ప్రతి ఒక్కరూ ఆయనను గౌరవించాలని ఈరోజు ఆయన స్మరించుకోవటం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో సులానగర్ గ్రామంలో బల్లెం బిక్షం , కుమ్మరి కిరణ్ , రాస మళ్ల నరసయ్య , కొట్టే సురేష్ , కుమ్మరి చౌదరి సురేపల్లి కొండల్ , బేతంపూడి గ్రామంలోసరికొండ స్వామి. పాల్య నరేష్. సరికొండ నాగేశ్వరరావు. జినక వెంకన్న. గోలియా తండ గ్రామంలో బోడబాలు, ఇస్లావత్ నామా, బాలాజీ, రాంచందర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ కార్యక్రమాల్లో పాల్గొన్నరు



నందిగామ (**గౌతమ్ న్యూస్** ): కంచికచర్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన నాగేంద్ర స్వామి పుట్ట తిరునాళ్ళ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన లిశాసనమండలి సభ్యులు డాక్టర్ ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు.మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి, ఆనంద్ మాదిగ



వికారాబాద్ జిల్లా (**గౌతమ్ న్యూస్** ): ఆసియా ఖండంలోనే మొట్టమొదటి ఆర్థికవేత్త రాజనీతజ్ఞులు, విశ్వ జ్ఞాని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతావనికి రాజ్యాంగ ప్రదాత, ఆధునిక భారత జాతి పితామహులు, అణగారిన వర్గాల దిక్సూచి, హక్కుల ప్రధాత, మహిళల సాధకారి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 133వ జయంతిని పురస్కరించుకొని స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ, పెద్ది అంజయ్య.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉద్యోగస్తులు నర్సింలు కంటి రమేష్ కుమార్ పాండుగౌడ్ పోకల సతీష్ రాజేందర్ రెడ్డి శిశు మందిర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్







ఏటూరునాగారం (**గౌతమ్ న్యూస్** ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఏప్రిల్ 14 డా,బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏటూరునాగారం ఏఎస్పీ మహేష్గీతే బాబాసాహెబ్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ నందు ఎస్సై కృష్ణ ప్రసాద్ ఏఎస్సై సుబ్బారావు సిబ్బందితో కలిషి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి పుట్టినరోజు వేడుకలు జరిపారు.అందరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పని చెయ్యాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.

## పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

అంబేద్కర్ జయంతి సందర్భంగా న్యూడెమోక్రసీ పిలుపు



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆదివారం టేకులపల్లి మండలంలోని మెయిన్ రోడ్డుపై గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. మతోన్మాద ఆర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద రాజ్యాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని అన్నారు.ఇప్పటికే రాజ్యాంగం కల్పించిన హక్కులను కాల రాసిందని విమర్శించారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కుల నిర్మూలనకై కృషి చేశారని,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఈకార్యక్రమలో గుగులోత్ రామచంద్రు,రవి,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



కొండాపూర్ (**గౌతమ్ న్యూస్** ): భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మహనీయుని ఫొటోకు పూలమాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప తహశీల్దార్ మర్రి ప్రదీప్, సహాయకులు ఆంజనేయులు గౌడ్, అక్షయ్ కుమార్, ఆఫీస్ సబార్డినెట్ ఆశ తదితరులు పాల్గొన్నారు.

# జార్జ్ ఆలోచనలతో విద్యార్థులు ముందుకెళ్లాలి

### జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా సదస్సు.





గార్ల (**గౌతమ్ న్యూస్** ): విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, గళం ఎత్తి ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై కొట్లడిన జార్జ్ రెడ్డిని విద్యార్థులు ఆదర్శంగా తీసువాలని పి డి ఎస్ యు గార్ల మండల ప్రధాన కార్యదర్శి ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక గార్ల మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో పి డి ఎస్ యుఆధ్వర్యంలో జార్జ్ రెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులపై ఆకతాయిలు చేస్తున్న ముకదాడులపై తిరుగుబాటు చేసిన ధీరయోధుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అన్నారు. జార్జి రెడ్డి ఏ మతోన్మాదం వ్యతిరేకంగా పోరాడడో వారే నేడు పాలకులుగా మారి 10 ఏళ్లు అరాచక పాలన చేసి దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు అమలు చెసే దుర్మార్గ స్థితి నెలకొంది అన్నారు. నేడు మరో దాఫా అధికారంలోకి రావడానికి చేసే ప్రయత్నాలను త్రిప్పి కొట్టాలన్నారు. కులాల పేరిట, మతాల పేరిట చిచ్చులు పెడుతూ, దేశభక్తి పేరుతో యువతను పెడదోవ పట్టించే విధంగా పాకిస్తాన్, చైనా బుచి చూపి ఉద్వేగాలు రెచ్చగొడుతూ ఓట్లు దండుకునే కుయుక్తులకు నేటి విద్యార్థి యువతరం చరమగీతం పాడాలన్నారు. దేశంలో విద్యారంగాన్ని ధ్వంసం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో శాస్త్రీయ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లో జపించేటువంటి దుర్మార్గ ఆలోచనలను అడ్డుకోవాలన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఆశ చూపెట్టి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా నిరుద్యోగ లోకాన్ని మోసం చేసిన బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టాలన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే బిజెపి మాత్రం వారి భావజాల వ్యాప్తి కోసం పాఠశాలలో కౌన్సిలర్లు, యూనివర్సిటీలలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ పేరుతో వారి భావజాలం కలిగిన వారిని సరైనా విధానాలు పాటించకుండా డైరెక్ట్ నియమకాలు చేయడం నిరుద్యోగులను మోసం చేయడమేమన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న విద్యార్థి, యువత, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేసి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే జార్జి రెడ్డికి అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కె పవన్ విద్యార్థులు కావ్య, మేఘన, సంజన ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఇంక్లైన్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ ప్రసంగించారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ ఎ(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని సింగరేణి కార్మిక ప్రాంతమైన చుంచుపల్లి మండలంలోని శ్రీ ఇంక్లైన్ గ్రామపంచాయతీ నందు ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ ఇంక్లైన్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కుంచె రమేష్ అధ్యక్షతన అంబేద్కర్ జాతీయ ఫెల్లోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్, మాట్లాడుతూ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891లో జన్మించడం జరిగిందని ఆయన జీవితం నిత్యం దళిత బహుజనుల అభివృద్ధి కొరకై అంటరానితనం నిర్మూలనకై భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు.2012లో టైమ్స్ ఇండియా నిర్వహించిన సర్వేలో అంబేద్కర్ గ్రేటెస్ట్ ఇండియన్ గా నిలిచారు ,2016 లో 193 సభ్య దేశాలు ఉన్న ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని వరల్డ్ నాలెడ్జ్ డేగా ప్రకటించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీ ఇంక్లైన్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సత్తిరాజు,కుంచె రమేష్, నేరేడుమల్లి వెంకటేష్,గుత్తుల ఆనంద్, చింత విటల్, ఆసంపల్లి మల్లయ్య, గుబ్బల డాన్, సత్తిరాజు, నాగుల వెంకటి, కుంచె లావణ్య, చింత పల్లవి, నేరేడుమల్లి శీను, బానోత్ రవి, నాగుల సతీష్ , సిద్ధార్థ,శంకర్, కిరణ్, అల్లగొండ శ్రీనివాస్, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు

బీసీసంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు గుండగాని వేణు



మరిపెడ (**గౌతమ్ న్యూస్** ): మరిపెడ మున్సిపాలిటీలో ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలు ముందుకు సాగాలని వారు సూచించిన మార్గంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదువుతూనే బడుగు బలహీన వర్గాల పేదల జీవితాలు ఏ స్థాయి నుండైనా ఏ స్థాయి వరకైనా వెళ్తాయని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు నడవాలి ఆయన రాసిన రాజ్యాంగంతో అవి నెరవేర్చుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డాక్టర్ ముత్యం రాకేష్ కాకతీయ యూనివర్సిటీ జేఏసీ కన్వీనర్ నేతావత్ రవీందర్ నాయక్ మరియు యువ నాయకులు, ఉప్పల రమేష్, అర్జున్ ,లింగమూర్తి, మహేందర్ మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ బస్ డిపో ముందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వా జయంతి వేడుకలు



వికారాబాద్ జిల్లా (**గౌతమ్ న్యూస్** ): వికారాబాద్ జిల్లా కేంద్రం, బస్ డిపో ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వా జయంతి ని పునస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా అంబేద్కర్ భారత రాజ్యాంగం లో పొందు పరిచిన, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక వాదం,కుల మత బేదాలకు అతీతంగా అందరికి సమాన హక్కులు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కే, అంజిలయ్య, గోపాల్, దేవయ్య, అనంతయ్య, సురేష్, చెంద్రయ్య, డేవిడ్, రాములు, హన్మంత్, రాములు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పిటిసి గొర్రె సాగర్



చిట్యాల(**గౌతమ్ న్యూస్** ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మరణించిన మండల కేంద్రానికి చెందిన వెంకట్రావుపల్లి ( సి) గ్రామానికి చెందిన నాంపల్లి సదయ్య శనిగరం బద్ది పోచమ్మ జుక్కల్ గ్రామంలో కురుమిళ్ళ రాజయ్య కొత్తపేట గ్రామంలో జాలిగపు సాయిలు మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి యొక్క కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపిన చిట్యాల జెడ్పిటిసి గొర్రె సాగర్ అనంతరం మృతుల కుటుంబాలను ఓదార్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సురేష్ యూత్ మండల అధ్యక్షులుతౌటం నవీన్ పుల్ల సుమన్ కనకం తిరుపతి సతీష్ జూకల్ఎంపిటిసి జంబుల తిరుపతి మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్ దొడ్డే శంకర్ జాలిగపు తిరుపతి ఉమ్మనవేనరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడుగు వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం కలెక్టరేట్ : అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని చెప్పారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అనసూర్య, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధికారి గన్యా మరియు జిల్లా అన్ని శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



చిట్యాల (**గౌతమ్ న్యూస్** ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాయంపేటలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు ఎలా అందాలో గొప్ప దిశా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు రిజర్వేషన్లు పొందుతున్నామన్నారు అంబేద్కర్ రాజ్యాంగం వలన కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన కొనసాగిస్తున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు ముఖ్య నాయకులు యూత్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుకలలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమం టేకులపల్లి మండలంలో శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో ఆదివారం రోజున శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా అజయ్ సాయిచక్రి శర్మ పూజారిచే వేదమంత్రాల తో పూజ జరిపించిన అనంతరం టేకులపల్లి అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన వారికి అయ్యప్ప స్వామి కృపాకటాక్షాములు ఎల్లవేళలా ఉండాలని టేకులపల్లి మండల అయ్యప్ప భక్త బృందం కోరారు.



## భారత రాజ్యాంగ రక్షణే అంబేద్కర్ కు నిజమైన నివాళి

**బి తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్బినేషనల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్**



బయ్యారం **(గౌతమ్ న్యూస్ ):** భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న మతోన్మాద పాలకుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే బాబా సాహెబ్ అంబేద్కర్ నిజమైన నివాళి అని తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్బిబి నేషనల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు టైగర్ నవాబ్ పేర్కొన్నారు.. ఆదివారం కోరుట్లలో మహనీయుడు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన 133 వ జయంతోత్సవాలలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తో కలిసి పాల్గొన్న టైగర్ నవాబ్ మాట్లాడుతూ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు వ్యక్తులకు ధారదత్తం చేస్తు రాజ్యాంగాన్ని సమూలంగా నాశనము చేయాలని ఒంటెద్దు పోకడలో వ్యవరిస్తున్న మనువాదుల కుట్రలను బద్దలు కొట్టాలని టైగర్ నవాబ్ పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్.. అలాగే వారితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.. ప్రజా ప్రతినిధులుబిబీఆర్ఎస్ కౌన్సిలర్లుబి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.పోలీస్ నజర్ న్యూస్ సీఈఓ షేక్ రహీమ్ అలాగే స్థానిక ప్రెస్ క్లబ్, ప్రెస్ భవన్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకలు



ఇల్లందు **(గౌతమ్ న్యూస్ ):** రాజ్యాంగ నిర్మాణ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పోస్టల్ సెంటర్లో విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ రాజ్యాంగ నిర్మాణంలో తనదైన ముద్ర వేసి ఈరోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కల్పించినటువంటి రిజర్వేషన్ల ద్వారా అనేకమంది ఉద్యోగ మరియు రాజకీయ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు అంబేద్కర్ అందరివాడు అన్నారు ప్రతి ఒక్కరూ ఆయనను గౌరవించాలని ఈరోజు ఆయన స్మరించుకోవటం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో టి టి డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు, టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు వి. హతి రామ్ నాయక్ , ఎల్ వి బి ఎం రత్నాకర్, టిఎస్ టిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, బన్సీలాల్, చందర్, వీరన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి, వేడుకలు

నివాళులు అర్పించిన పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.





బయ్యారం **(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న సొసైటీ చెర్మన్ మూల మధుకర్ రెడ్డి తన సొంత గ్రామము లక్ష్మినర్సింహాపురంలో అదేవిదంగా బయ్యారంలో బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమములో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని మిర్యాల పెంట మాజీ ఉప సర్పంచ్ రమేష్ అన్న కుమారుని రెసెప్షన్ సాంబ తండాలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వాదించారు,కస్తూరి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బావుసింగ్ మనుమడి రిసెప్షన్ కు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, మాజీ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వీరారెడ్డి,రాము నాయక్, చెరుకు పల్లి నర్సియ్య, బాబా ,స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి పట్టణం 81 డివిజన్ లో ఇంటింటి ప్రచారం చేపట్టిన తెలుగుదేశం, జనసేన,బీజేపీ నాయకులు....



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లి జనసేన బిజెపి పార్టీ తరపున తెలుగుదేశం,జన సేన,బీజేపీ పార్టీలు బలపరిచిన అభ్యర్థులు గా పోటీ చేస్తున్న కొణతాల రామకృష్ణ , సిఎం రమేష్ విజయాన్ని ఆకాంక్షిస్తూ పాత 17 వార్డ్ అధ్యక్షుడు దాడి వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్,81వ డివిజన్ ఇంఛార్జి మళ్ళ సురేంద్ర, తెలుగుదేశం,బీజేపీ పార్టీ , జనసేన పార్టీ కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ గడచిన 5సంవత్సరాల కాలం లో ఈ సైకో జగన్ ప్రభుత్వం చేసిన అరాచకాలను ,దౌర్జన్యాలను పారద్రోలి సుస్థిర మైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని, మన భవిష్యత్తు కు బంగారు బాట వేసుకోవాలని, ఇవన్నీ జరగాలంటే చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలని ,కేంద్రంలో మోది మళ్ళీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటూ..అనకాపల్లి ఉమ్మడి పార్టీ తరపున అసెంబ్లీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న కొణతాలరామకృష్ణ గాజు గ్లాస్ గుర్తు పై అలాగే అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి గా పోటీ చేస్తున్న సిఎం రమేష్ కమలం గుర్తు పై ఓటువేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుకుంటూ .. , డై మండ్ కాన్వెంట్ రోడ్,సత్తమ్మ తల్లి గుడి రోడ్ ,గౌరిసంగం రోడ్ , పార్క్ సెంటర్,లో 200కుటుంబాలని కలిసి డోర్ టూ డోర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ,గౌరీ సేవా సంఘం వర్తక ప్రముఖులు ,అధ్యక్షులు %ంశ్రీస్త్ర% సన్యాసి నాయుడు, బుద్ధ రమనాజీ, పెంటకోట బాలకృష్ణ, ఆళ్ల ప్రసాద్ ,ఆళ్లరామన్, కొణతాల శ్రీను సిహెచ్ నూకరాజు ,కాంద్రేగుల సురేష్ ,బుద్ధ శ్రీను,విల్లూరి హరి,మారిశెట్టి శంకర్, ధనాల విష్ణుకుమార్ చౌదరి పోలమరశెట్టి చంద్రశేఖర్, , కాంద్రేగుల జోగేంద్ర , చదరం శివ,శాంతా రామ్, మార్కెట్ యార్డ్ సురేషు, తిరుమల, రామోజు శ్యాంసుందర్,పొలిమేర నాయుడు, సురేష్, పెంటకోట శ్రీను జగదీష్ , యండకుర్తి అప్పలరాజు, కొణతాల సందీప్,దాడి వీరు నాయుడు,దాడి వేణు, నూఖేష్, సురేష్, సంతోష్,సాయి, బిజెపి నాయకులు కొణతాల శివ, బొడ్డెడ అప్పల నరసయ్య ఇంకా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం గర్వించే అంబేత్కరులు మళ్ళీ జన్మించాలి..
# డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

**133వ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు**



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** కె. కోటపాడు, ఏప్రిల్,14. అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకుని ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కొనియాడారు. కె.కోటపాడులోని రెల్లి వీధిలో స్థానికుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ద్వారా అంబేత్కర్ ఆశయాలకు నెరవేరుస్తున్నామని తెలిపారు. అతడు ఐదు వేల సంవత్సరాల ఈ జాతి చరిత్ర గతిని తిరగరాసి, నీకోసం నాకోసం ఈ జాతి సమానత్వం కోసం కడశ్వాస దాక అలుపెరగని పోరాటం చేసి, కేవలం చదువే ఆయుధంగా వివక్షపై రాజీలేని పోరాటం చేసిన మేరునగ ధీరుడు లాంటి అంబేత్కరులు తయారు కావాలని, మళ్ళీ దేశంలో జన్మించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 13న మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు మునగపాక మండలంలోని చూచుకొండ వద్ద, పాయకరావుపేట మండలంలోని రాజగోపాలపురం, రావికమతం మండలంలోని తోటకూర పాలెం మరియు మాకవరపాలెం మండలంలోని అడిగర్ల పాలెం గ్రామాల్లో పోలీసులు దాడి చేసి 4 కేసులు నమోదు చేసి, 22 మంది నిందితులను అరెస్టు చేసి, రూ. 1,22,100/- నగదు, 5 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్న జిల్లా పోలీసులు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 గురుపై కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 7గురు పై కేసులు నమోదు చేశారు.



ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 296 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.57,475/- లు విధించారు. ప్రజలకు దిశా??యాప్ పట్ల అవగాహన కల్పించి, 00 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,745 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,887 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 28 కేసులు నమోదు చేసి, 20 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 26 లీటర్ల అక్రమ మద్యం, 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 7,010 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. ఎస్పీ ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## అంబేద్కర్ కృషి ఫలితమే రాజ్యాంగ ఫలాలు

**సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా.**

**సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా అన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్, పోస్టాఫీస్ సెంటర్, బాబుక్యాంపు ఏరియాల్లోని అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అవమానాలు పొందిన చోటే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తిదాతగా, మహోన్నత నేతగా ఎగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరి స్ఫూర్తి అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని, ఆ రాజ్యాంగం ద్వారా లభించిన రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. నాటి సాంఘిక దురాఘతాలకు ఎదురొడ్డి దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎంతో కృషి చేశాడని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అందుకు త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను ఆయుదంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, కె.రత్నకుమారి, ప్రజాసంఘాల నాయకులు నిర్మల, భాగ్యలక్ష్మి, మేదిని లక్ష్మి, నాగరాజు, తాళ్ళ వెంకటేశ్వర్రావు, సత్యనారాయణ, గడ్డం సతీష్, బాజోజు రవి, దాట్ల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిండి పోలు రామయ్య సేవా సంస్థ చే చలివేంద్రం ప్రారంభం



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్ ):** మండలంలోని బొమ్మనపల్లి సెంటర్లో ఆదివారం పిండి పోలు రామయ్య సేవా సంస్థ ప్రారంభించే చలివేంద్రమును విద్యుత్ శాఖ కార్మికులు ప్రారంభించారు. పిండిపూలు రామయ్య సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు పిండిపోలు బుజ్జి కన్నయ్య ఏ. ఈ మాట్లాడుతూ తన తండ్రి అయినా స్వాతంత్ర సమరయోధులు, ప్రభుత్వ ఉపాధ్యాయ హిందీ పండిత్,పిండి పోలు రామయ్య పేరుమీద 25 సంవత్సరాల నుంచి వివిధ సేవా కార్యక్రమాలను చేస్తున్నాము. నేడు బొమ్మనపల్లి సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉన్నది. అందరి సహకారంతో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తాను. పిండిపోలు రామయ్య మనవడితో పిండి పోలు నిశ్చమ్ రామ్ చేతుల మీదుగా విద్యుత్ ప్రైవేట్ కార్మికుడు భానోత్ మల్సూర్ కి నూతన వస్త్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి విద్యుత్శాఖ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



నల్లబెల్లి మండల **(గౌతమ్ న్యూస్ ):** ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజ్యాంగ రూపశిల్పి ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గారి జయంతిని పురస్కరించుకొని నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు . ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలు ముందుకు సాగాలని వారు సూచించిన మార్గంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఆయన రాసిన రాజ్యాంగంతో అన్ని నెరవేర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచి లో ఎంపిటిసిలు ఎస్సీ సెల్ అధ్యక్షులు దళిత సంఘాల నాయకులు గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొండాపూర్, కలాన్,గ్రామంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వా జయంతి వేడుకలు



దారుర్, మండల్ **(గౌతమ్ న్యూస్ ):** కొండాపూర్ కలాన్ గ్రామ సెక్రెటరీ ప్రసన్న పాల్గొనడం జరిగింది భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వ వ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు వికారాబాద్ జిల్లా, దారుర్ మండలం,కొండాపూర్,కలాన్ గ్రామంలో, ఆదర్శ అంబేద్కర్ యూవజన సంఘం,జోగు, లాలయ్య, కే, బాలరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా యూవజన సంఘం నాయకులు, మాజీ సర్పంచ్, తోట పరమేష్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే, మనం ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామని, అన్ని వర్గాల వారికీ సమాన హక్కులు కల్పించాడని,18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు





కల్పించారని, మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించారని ఆయన తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో, కెవిపిఎస్, వికారాబాద్ జిల్లా, నాయకులు జోగు ,లాలయ్య, అంబేద్కర్, సంఘం యువజన కార్యకర్తలు, కే బాలరాజ్, జె శ్రీనివాస్ పుల్లారెడ్డి, శేఖర్, టి శివకుమార్, టీ బాలరాజ్, యోగి, అరుణ్ కుమార్, వి బాలయ్య పి రాజు, అంజయ్య, నాని, శ్రీశైలం, ,శ్యాం కుమార్, ఇతర తదితరులు, గ్రామస్తులు,పాల్గొని, ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడ.జరిగింది

## అంగరంగ వైభవంగా బొడ్రాయి ఉత్సావాలు



టేకులపల్లి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మొక్కంపాడు తండా గ్రామం లో బొడ్రాయి శీతల పరమేశ్వరి ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు గ్రామంలోని ప్రధాన వీధిలో డప్పు సప్పులతో డిజె సౌండ్స్ తో భారీ ఊరేగింపు నిర్వహించారు అనంతరం గ్రామ ఆడపడుచులు బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లులకు బోనాలు చెల్లించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో పశు సంపద, పాడి పంటలతో పచ్చగా గ్రామం అంత సుబిక్షంగా ఉండాలి అని వారు మనసు పూర్తిగా బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లులను మనసు పూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మొక్కంపాడు తండా గ్రామ వాసులు,మహిళలు, పిల్లలు, యువకులు,గ్రామస్తుల బంధువులు,భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వడ్డీ వ్యాపారస్తులపై దాడుల్లో బంగారం.నగదు సీజ్

కిలోన్నర బంగారం ఏడు లక్షల నగదు సిజ్



మెట్టుపల్లి**(గౌతమ్ న్యూస్ ):** అధిక వడ్డీలకు వ్యాపారాలు చేస్తూ పేదలపై పెత్తనం చెలాయిస్తున్న వడ్డీ వ్యాపారస్తుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. పోలీసుల దాడులతో అతలాకుతలమవుతున్న వడ్డీ వ్యాపారస్తులపై కొరడా గుల్పిస్తున్న పోలీసులు. జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీంద్ర కుమార్ ఉత్తర్వులతో మెట్ పల్లి పట్టణంలో ఎలాంటి అనుమతులు, లైసెన్సులు లేకుండా పాన్ బ్రోకర్స్ పేరుతో ప్రజల వద్ద నుండి బంగారం తాకట్టు పెట్టుకొని అధిక వడ్డీలకు వ్యాపారం చేస్తున్నారని సమాచారంతో మెట్పల్లికి చెందిన కట్కం బ్రదర్స్ ఫైనాన్స్, వారి ఇళ్లపై పోలీసులు సోదాలు నిర్వహించారు. కిలోన్నర బంగారంతో పాటు 7 లక్షల నగదు,13 ప్రాంసరి రిసిప్ట్ బుక్ లను స్వాధీనపరుచుకున్నట్లు మెట్ పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహిస్తున్న కట్కం ప్రకాష్, రమేష్, శివ, కార్తీక్ లపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని మెట్పల్లి ఎస్సై చెప్పారు. శనివారం మధ్యాహ్నం మొదలైన సోదాలు ఆదివారం తెల్లవారుజామున వరకు కొనసాగాయి.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

**ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ కొత్తగూడెంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు**




కొత్తగూడెం**(గౌతమ్ న్యూస్ ):** బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ ,,సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ ,ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు అరుణ్ నాయక్ ,పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కొత్తగూడెం ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు రాజేష్ నాయక్ , ధరావత్ సురేష్ నాయక్, బట్టు అరుణ్ నాయక్ మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణ కేంద్రంలో ఉన్న ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా నాయకులు మాలోత్ శివ నాయక్ జిల్లా ప్రచార కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా నాయకులు బాలు నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షులు నాగరాజు నాయక్ రాము నాయక్ భద్రం నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా వైసీపీ ఎంపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

గెలుపుకు శుభ సూచికగా కార్యాలయం ప్రారంభం



అనకాపల్లి,(**గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లిలోని వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ భవనంలో వైఎస్ఆర్సిపి ఎంపీ ఎన్నికల కార్యాలయాన్ని ఉత్తరాంధ్ర సమన్వయకర్త ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వైకాపా అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించే రీతిగా కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఎంపీ వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఎన్నికల్లో గెలుపుకు శుభ చూచిక అని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కార్యకర్త స్థాయి నుంచి ఉపముఖ్యమంత్రి స్థాయి వరకు చేరుకున్న బూడి ముత్యాలనాయుడు ప్రస్థాన గొప్పతనాన్ని ఎంపీ సత్యవతి కొనియాడారు. నిస్వార్థ రైతు బిడ్డ కు ఎన్నికలలో పట్టం కట్టాలని, తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులను పార్టీ అద్యక్షులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు ప్రజలలోనే ఉంటానని, ప్రత్యర్థి పార్టీ నాయకులు పెత్తందారులని తను రైతు బిడ్డనాని ప్రజలలో ఒకడినని నిత్యం అందుబాటులో ఉండే తనను ఎమ్మెల్యే అభ్యర్థులను ఆదరించాలని ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు కోరారు. తొలుత అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు, దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి సత్యవతి, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్, నియోజకవర్గాల నాయకులు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అమరుల త్యాగం, అంబేద్కర్ రాజ్యాంగం వల్లే

## కాంగ్రెస్ తెలంగాణా ఇచ్చింది

పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి



ధరూర్ మండల్,(**గౌతమ్ న్యూస్ ):** అమరుల త్యాగాల, కెసిఆర్ పోరాటం వల్ల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్న మాజీ మంత్రి హరీష్ రావు మాటలను పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి ఖండించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లోని ఆర్టికల్ 3 ప్రకారం, అమరవీరుల త్యాగాలతో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి తెలంగాణా రాష్ట్ర ఇచ్చిందని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ప్రజలు పోరాటం చేస్తే వచ్చిన తెలంగాణా రాష్ట్రంలో ప్రజా సమస్యల పై, కల్వకుంట్ల కుటుంబ బోగాలపై, అహంకారాలపై, అవినీతి పై పోరాటం చేసిన రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి సరైన ముఖ్యమంత్రి అని ఆశీర్వదించారనీ రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన మనందరిదీ

ఒక కులానికో మతానికో చెందినవాడు కాదు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (**గౌతమ్ న్యూస్ ):** :కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం అంబేద్కర్ చమన్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ పూలమాలవేసి 133 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం పదో వార్డులోని అంబేద్కర్ చమన్ లో జరిగిన కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక కులానికో, ఒక మతానికో సంబంధించిన వ్యక్తి కాదని ,ఆయన అన్ని వర్గాలకు మతాలకు సంబంధించిన అందరి వాడిగా కీర్తించబడుతున్నారని పేర్కొన్నారు .అంబేద్కర్ యొక్క ఆశయ సాధన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అంబేద్కర్ మను స్మృ తి భావజాలానికి ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని, భారత రాజ్యాంగంలో అదృశ్యత నిర్మూలన విద్య ద్వారానే పరిష్కారం అవుతుంది అందరికీ విద్య సమానత్వ భావన, స్వేచ్ఛ సౌభ్రాతృత్వం అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ముందు తరాల వారికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు, మహిళలు ఎన్ సరోజ ,ముద్దం మార్తమ్మ ,కవిత, యూత్ నాయకులు గట్టు చంద్రశేఖర్, సందీప్ ,చంటి ,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఆర్ సి ఐ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (**గౌతమ్ న్యూస్ ):** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్ జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ బేతి తిరుమలరావు సూచనల మేరకు రాజ్యాంగ నిర్మాత,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పుష్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ కొత్తగూడెంలో గల హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గంటా ఉమాకాంత్,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు శ్రీకాంత్,జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీడియా సెక్రెటరీ కవటం శ్రీనివాస్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్ పోర్ట్ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమలత,ఉమెన్ పోర్ట్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మైసలత,తెలంగాణ నృత్య కళాకారుల సంఘం అధ్యక్షులు(ఉమ్మడి జిల్లాలు )సూపర్ సీనియర్ కొరియోగ్రాఫర్ %ఛ% ఫిలిం డైరెక్టర్ ప్రభురాజు,సామాజిక కార్యకర్త బానోత్ హరి నాయక్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ నాయకుల ఆధ్వర్యంలో ఓబీసీ సెల్ జనరల్ సెక్రెటరీ హన్మాండ్లు కు సన్మానం





మల్లపూర్(**గౌతమ్ న్యూస్ ):** మల్లపూర్ మండల్ జగిత్యాల జిల్లా ఓబీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా ఇటీవల నియమితులైన బోయిని హన్మాండ్లు గారికి మల్లపూర్ మండల్ పాత దామరాజు పల్లి గ్రామంలో బీసీ సంఘాల ఎస్సీ ఎస్టీ యువజన సంఘాల ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలుపుతూ సాల్వతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గాజుల రాజారెడ్డి బీసీ యువజన సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు కొత్తూరి రాజేందర్ నుతిపెల్లి సహదేవ్ వాసం నగరాజ్ నేత కొండ మధు పటేల్ సమల్ల రాజు నేత సురేష్ ముదిరాజ్ పల్లపు రాజేష్ఒద్దిరాజ్ మంగలి వెంకటి చేపూరి రాజేశంపటేల్ ఎస్టి నేతలు ఆడెపు వెంకటేష్ ఆడెపు గంగాధర్ నుతిపెల్లి ప్రేమ్ కొత్తూరి చరణ్ నుతిపెల్లి వెంకటేష్ ప్రముఖ లెక్చరర్ కోడిసెర్ల గంగారాం మిత్రులు ఎగ్యరపు నరేష్ పొలాస నరేష్ హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

# డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన సీఐ-రవి కుమార్

బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా .మండల కేంద్రంలో స్థానిక పోలీసు స్టేషన్ లో డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు గార్ల-బయ్యారం సీఐ రవికుమార్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ1891 జన్మించిన అంబేద్కర్ భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పి మాత్రమే కాదు,స్వతంత్ర భారతదేశానికి





మొదటి న్యాయ మంత్రి, న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త మరియు సంఘ సంస్కర్త. అంటరాని వారిపై వివక్షను రూపుమాపడానికి, స్త్రీలు,కార్మికుల హక్కుల కోసం పోరాడటానికి తన జీవితాన్ని అంకితం చేశాడు. అందుకే ఆయన జన్మదినాన్ని 'సమానత్వ దినోత్సవం' అని కూడా అంటారు. ఈ సంవత్సరం,అంబేద్కర్ జయంతి 2024 బాబా షేబ్ యొక్క 133వ పుట్టినరోజును సూచిస్తుంది, భారతదేశం అంతటా ప్రభుత్వ సెలవుదినం,దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద ఊరేగింపులు, కమ్యూనిటీ సమావేశాలు,నివాళులర్పించడం వంటి అనేక కార్యక్రమాలతో గుర్తించబడుతుంది. భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పిగా డాక్టర్ అంబేద్కర్ పాత్రను కీర్తించారు, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను సమర్థించే రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తారు, సాంఘిక వివక్షకు వ్యతిరేకంగా ఆయన కనికరంలేని పోరాటం ,అణగారిన కులాల హక్కుల కోసం ఆయన చేసిన న్యాయవాదం భారతదేశంలో విధానాలు మరియు సామాజిక సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాయి. విద్యా న్యాయవాది పరివర్తన సాధనంగా విద్యపై డాక్టర్ అంబేద్కర్ యొక్క విశ్వాసం జ్ఞాపకం ఉంది, సామాజిక , ఆర్థిక చైతన్యాన్ని సాధించడానికి జ్ఞాన సాధనను ప్రోత్సహిస్తుంది, అసమానత సమస్యలను ప్రస్తావించే అతని ప్రభావవంతమైన రచనలతో పాటు విదేశాలలో అతని విద్యావిషయక సాధనలు , ఆర్థిక శాస్త్ర రంగానికి ఆయన చేసిన కృషి గుర్తించబడింది. సమానత్వం పాటించడం ఈ రోజు సమానత్వ వేడుకగా గుర్తించబడింది, వివక్ష లేని సమాజం గురించి డాక్టర్ అంబేద్కర్ యొక్క దృక్పథాన్ని ప్రోత్సహించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ప్రగతికి స్ఫూర్తి డాక్టర్ అంబేద్కర్ వారసత్వం స్ఫూర్తిదాయకంగా పనిచేస్తుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై,ఎస్ ఐ మౌలానా,పోలీసు సిబ్బంది రమేష్, అనిల్, పాపారావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 133వ జన్మ దిన వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం ఏరియా పరిధిలోని మార్కెట్ ఏరియా రుద్రంపూర్ లో తేదీ 14.04.2024 న భారతరత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ముందుగా రుద్రంపూర్ మార్కెట్ ఏరియా లోన గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సి - ఎస్టి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర రావు, సింగరేణి ఎస్సి - ఎస్టి అసోసియేషన్ లైసన్ ఆఫీసర్స్ మరియు మరియు పెద్ద మొత్తంలో హాజరైన అంబేద్కర్ అభిమానులు పూలమాలలతో అలంకరించారు. అదే విధంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్లలో భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 133 వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ ఏరియా నందు సెంట్రల్ ఫంక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు విచ్చేసారు. ముందుగా కేక్ కట్ చేసి అందరికీ భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ 133 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... ముందుగా అందరికీ భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్133వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలను ప్రసంశించడం జరిగింది. భారతరత్న బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ ముందుచూపు తో రచించిన రాజ్యాంగాన్ని ఇప్పటికీ మనం పాటిస్తున్నమంటే, ఇదే ఆయన గొప్పతనం అని కీర్తించారు. ప్రపంచంలోనే ఆగ్ర నాయకులు కూడా బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ స్మరించుకుని వారిని స్ఫూర్తి గా తీసుకోవడం జరిగిందని అన్నారు. బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ కన్న కలలను సాకారం చేసే విధంగా అందరం సమానత్వం పాటిస్తూ కలసి కట్టుగా నడుచుకుందామని, అప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. అనంతరం



భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకల సంధర్భముగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్ధులలో ఉత్తమ వ్యాస రచనలను ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్.సి లైసన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్ రావు, ఎస్.టి లైసన్ ఆఫీసర్ బి.రామదాసు, ఎస్సి - ఎస్టి అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర రావు, వి. మల్లికార్జున రావు బ్రాంచ్ సెక్రెటరీ ఏఐటీయూసీ, ఎండి.రజాక్, వైస్ ప్రెసిడెంట్ ఐఎన్టియూసి, ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు, ఎస్ ఓ టు జిఎం ఎం. రమేష్, ఏజిఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఏజిఎంఎం (ఈ - ఎం) వి. దుర్గా ప్రసాద్, పర్సనల్ మేనేజర్, బి. శివ కేశవ రావు, పివికే-5 -వికే-7 గని ఏజెంట్ రవీందర్, ఎస్సి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.వెంకట స్వామి, ఎస్సి సెంట్రల్ కమిటీ మెంబర్ అంకుష్, ఎస్టిఅసోసియేషన్ సెక్రటరీ వి.హీరాలాల్, ఎస్టి అసోసియేషన్ మెంబర్ భూక్యా భీముడు, డిజిఎం (ఐఈడిస) యోహన్, డిజిఎం(ఈ-ఎం) స్టోర్స్ ప్రకాష్ రావు, మేనేజర్ జికెఓసి మురళి, ఇంచార్జ ఆర్ సి హెచ్ పి ఎస్.కే. కరిముల్లా, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జే. శంకర్, ఎగ్జిక్యూటివ్ ఏంజెనీర్ వీరన్న, డి.వై.పిఎం.ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం. మురళి, విజయ సందీప్, జి.సంఘ మిత్ర, అజయ్ కుమార్, సేవ కొ ఆర్డినేటర్ సాగర్, అంబేద్కర్ విగ్రహ ఫౌండర్ గుడెల్లి యాకయ్య, యాకూబ్, సేవా సెక్రటరీలు అనిత, అధికారులు, కార్మిక నాయకులు మరియు అధిక సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేశారు.

# ప్రపంచం ఖ్యాతి భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (**గౌతమ్ న్యూస్ ):** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను సింగరేణి ప్రధాన కార్యాలయ, హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ %ఛ% ఆర్సి కే.బసవయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్ %ఛ% పా) ఎన్.వి.కే.శ్రీనివాస్ మరియు విశిష్ట అతిధి గా డైరెక్టర్ (పి%ఛ%పి) జి. వెంకటేశ్వర రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డా. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సింగరేణియులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్ %ఛ% పా) ఎన్.వి.కే.శ్రీనివాస్ మాట్లాడుతూ... బాబా సాహెబ్ అంబేద్కర్ గారి అంబేద్కరిసం లో ముఖ్యంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు ప్రజస్వామ్యం అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని




ముందుకు తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షత కు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో విద్య వలన వ్యవస్థను మార్చవచ్చు అని పునరుద్ఘాటించారు. అంబేద్కర్ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలను, అవరోధాలను అధిగమించారని, వారు గతించి 70 సంవత్సరాలు గడుస్తున్నా వాడ వాడలా, వీధి వీధిలా విగ్రహ రూపంగా సాక్షాత్కరిస్తున్నారని, వారు అకుంఠిత దీక్ష ద్వారా ఎన్నో డిగ్రీలు, డాక్టరేట్లు చేసి సామాజంలో ఉన్న రుగ్మతలను రూపు మాపాలని, ఆయనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారత దేశానికి ఒక మంచి రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. అదే విధంగా మనసిఎండి శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ గారి మార్గనిర్దేశంలో మన సంస్థలో కూడా ఎస్సి, ఎస్టి, బిసి లను ప్రోత్సహించడంలో గాని ఎక్కడా కూడా వివక్ష లేకుండా రాజ్యాంగబద్ధంగా నడుచు కుంటుందని, జిఓ నెం.34, జిఓ. నెం. 59, రిసర్వేషన్ మరియు ఆర్ఓఆర్ అమలు చేస్తున్నామని అన్నారు. అదే విధముగా సంస్థకి 2024-25 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి లక్ష్య సాధనలో సహకరించి సంస్థ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. విశిష్ట అతిధి గా డైరెక్టర్ (పి%ఛ%పి) జి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ డా బిఆర్ అంబేద్కర్ భారత దేశ దిక్సూచి, మహాజ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచం ఖ్యాతిని పొందినదని, అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు, దేశ సమైఖ్యతను ఆకాంక్షించిన మహనీయుడని కొనియాడారు. అందరూ బాగా చదువుకోవాలని తద్వారా సంస్కారం సమానత్వం మానవ హక్కులు విజ్ఞత తెలుస్తుందని వివరించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సూచించారు. అంబేద్కర్ నిర్దేశించిన మార్గాన్ని అందరూ తూచ తప్పకుండా పాటించటమే మనం అంబేద్కర్ కి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి మరియు సమాజానికి అందించిన సేవలను ఈ తరం విద్యార్థుల యందు అవగాహన కల్గించించడానికి నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. జిఎం పర్సనల్ వెల్ఫేర్ %ఛ% ఆర్సి కె. బసవయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ %ఛ% పా) ఎన్.వి.కే.శ్రీనివాస్ మరియు డైరెక్టర్ (పి%ఛ%పి) జి. వెంకటేశ్వర రెడ్డి తో పాటు జనరల్ మేనేజర్(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సేఫ్టీ) కే.గురవయ్య, లైసన్ ఆఫీసర్లు వి. కృష్ణయ్య, జి.మాల కొండయ్య, కే.హాతిరామ్,పి.హరి శంకర్ రావు, ఎస్సి / ఎస్టి సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరరావు,ఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు. బి.కర్ణ, ఎస్సి అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.ఓదెలు, ఎస్సి /ఎస్టి సంక్షేమ సంఘం నాయకులు బి. నాగేశ్వరరావు, గోద రమేష్, కోదండ రామ్, మ.కనకయ్య, గోనె శ్రీకాంత్, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ కోటేశ్వర రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, డిజిఎం పర్సనల్ కె. శ్రీనివాసరావు,

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు మాదిగ.




చిట్యాల(**గౌతమ్ న్యూస్** ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నవాబుపేట గ్రామపంచాయతీ లో బోధించు సమీకరించు పోరాడు ముఖ్యంగా నీవు విశ్వసించు అని ప్రజలను చైతన్యపరిచిన న్యాయ కోవిదుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరెళ్ల ఓదెలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఓదెలు మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ భౌతిక ప్రపంచం కోసమే సంపద అధికారం కోసం కాదు స్వేచ్ఛ కోసమని అసమానతలు రూపుమాపడం కోసమే తమ పోరాటమని ఆజన్మాంతం అనగారిన వర్గాల కోసం పోరాడాడని అందులోనే తన సంతోషం దాగి ఉందని చెప్పారు కుల వివక్షత వేళ్లునుకున్న కున్న సమాజంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారని పసిప్రాయంలో తరగతి గది దగ్గర మొదలైన అవమానాలు ఉన్నత స్థాయి అధికారి మంత్రి హోదాలో ఆయన ఎదురుకోక తప్పలేదని నాడు దేశం కోసం పేదరికం నుంచి ఎక్కువగా కులవివక్షతతో చావు కేకలు వేసిందని అంబేద్కర్ జీవితమే నిలువెత్తు నిదర్శనం అని మహిళలు కార్మికులు పేదల కోసం అలుపెరుగని పోరాటం చేశారని కోట్ల మంది తలరాతలు మార్చిన మహనీయుని జయంతి నేడు ఎన్నో అవమానాలకు ఎదురీది భారత రాజ్యాంగ కమిటీ ఆయన అందించిన సేవలను నేటి తరానికి తెలియజేస్తూ నేటి యువతలో ఆయన స్ఫూర్తి నింపేలా ఘన నివాళి సమర్పించుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో జీడి సురేష్ రత్నాకర్ రెడ్డి సమ్మయ్య వంశీ రాములు రాజయ్య నరసయ్య రవి చంద్రయ్య సమ్మయ్య కారోబార్ బొమ్మ సత్యనారాయణ ఏ సమ్మయ్య కే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అన్నదానం చేసిన

రామవరం మాదిగ సంక్షేమ సంఘం, మదర్ తెరిసా సేవా సంస్థ సభ్యులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సుమారు 50 మంది అనాధలకు రామవరం మాదిగ సంక్షేమ సంఘం నాయకులు కొయ్యాడ వెంకన్న,కొత్తూరు చుక్కయ్య కొత్తూరు మదినయ్య మరియు మదర్ తెరిసా సేవ సంస్థ పంజాబ్ గడ్డ ఆధ్వర్యంలో సభ్యులు రాలైన కొయ్యాడ పుష్ప చేతుల మీదుగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో ఉన్న అనాధలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది

## అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడలి



మరిపెడ(**గౌతమ్ న్యూస్** ): మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ భాషిపంగ్ రవికాంత్ మరిపెడ మున్సిపాలిలో ప్రముఖ ఆర్థికవేత సంఘసంస్కర్త మరియు భారత రాజ్యాంగం ప్రధాన రూప శిల్పి డాక్టర్ బీమ్రావు రామోజీ అంబేద్కర్ 134వ జయంతిని స్మరిచుకుంటూ అతని జన్మదినాన్ని భారతదేశంలో బీమ్ జయంతి మరియు సమానత్వ దినోత్సవం గా జరుపుకుంటారు ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ భాషిపంగు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

## రామవరం లో ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్, సావిటి స్వామి ప్రసంగించారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం పట్టణంలో అంబేద్కర్ భవన్లో మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ కొయ్యడ వెంకన్న అధ్యక్షత వహించగా అంబేద్కర్ జాతీయ ఫెల్లోషిప్ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్, జిల్లా నేత సావటి స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891లో జన్మించడం జరిగిందని ఆయన జీవితం నిత్యం దళిత బహుజనుల అభివృద్ధి కొరకై అంటరానితనం నిర్మూలనకై దేశ ప్రజలందరికీ సమాన హక్కులపై పోరాటంలో భాగంగా భారతదేశ తల రాత మార్చే విధంగా భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలన్నీ తిరిగి క్రోడీకరించి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందన్నారు, ప్రతి పౌరుడికి ఓటు హక్కు రావాలని ఆర్టికల్ 326 ప్రకారం రాజ్యాంగంలో పొందుపరిచారు. 2012లో టైమ్స్ ఇండియా నిర్వహించిన సర్వేలో అంబేద్కర్ గ్రేటెస్ట్ ఇండియన్ గా నిలిచారు ,2016 లో 193 సభ్య దేశాలు ఉన్న ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని వరల్డ్ నాలెడ్జ్ డేగా ప్రకటించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొయ్యడ వెంకన్న అధ్యక్షత వహించగా అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బరిగెల భూపేష్ ప్రసంగించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న జిల్లా నాయకులు సామర్ల సమ్మయ్య, గంటాడి కోటేశ్వరరావు,బొంకురి పోశం, సిహెచ్ కుమారస్వామి, సావటి స్వామి,కూరగాయల శ్రీను ,మాటెటి గోపాల్ ,ఇండిగపల్లి శంకర్ ,కొత్తూరు మదనయ్య, ఓడ్డురి హరిబాబు, గడ్డం రాజశేఖర్, ఇల్లందుల దుర్గయ్య, కాంపెల్లి దుర్గయ్య, కొత్తూరు చుక్కయ్య, కాంపెల్లి వాసు, కన్నం చంద్రయ్య, కోడిగంటి నర్సయ్య, మద్దికుంట గణేష్,గొర్రె బాబురావు,జంగం కృష్ణ, నమిల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

జెడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి



అన్నపురెడ్డిపల్లి / చంద్రుగొండ (**గౌతమ్ న్యూస్** ): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని జెడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రధాన సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాల ఆద్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ,అంబేద్కర్ కు ఘనంగా నివాలర్పించాడు. కేక్కు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటరెడ్డి మట్లాడుతూ.....భారతదేశం నేడు ప్రపంచంలోనే తలెత్తుకు ఉందంటే దానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనన్నారు. ఈ కార్యక్రమంలో దళితసంఘాల నేతలు, అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మాట మాట పెరిగి చివరకు హత్య!

## హత్యను చేదించిన పోలీసులు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (**గౌతమ్ న్యూస్** ): వనపర్తి ఆర్టిసి బస్టాండ్ లో ఇద్దరి మధ్యన జరిగిన చిలికి చిలికి గాలివాన చివరకు హత్య కు దారి తీసింది, వనపర్తి పట్టణంలోని ఐ కాలనీకి చెందిన బాలరాజ్ వయసు (45) ఉప్పరి కులానికి చెందిన బాలరాజు ప్రతిరోజు వనపర్తి బస్టాండ్ నుంచి గద్వాలకు బస్సులో బయలుదేరుతూ తిరిగి వనపర్తికి వస్తుంటాడు, ఈ నేపథ్యంలో ఒకరోజు ఉప్పరి బాల దగ్గరికి వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట ప్రాంతానికి చెందిన కొండమోని మన్యం వయసు (45) అనే వ్యక్తి బాలరాజ్ దగ్గరికి వచ్చి గద్వాలకు బస్సు ఎన్ని గంటలకు ఉంటుందని అడగగా ప్రతి అర్ధగంటకు ఒక బస్సు ఉంటుందని చెప్పిన బాలరాజ్ ఆ తర్వాత ఎంత సేపటికి కూడా బస్సు రాకపోవడంతో విసుగు చెందిన బాలరాజ్ గంటకు బస్సు ఉన్న సంగతి ఎందుకు చెప్పావని ఆవేశంతో పీర్లగుట్ట ప్రాంతానికి చెందిన కొండమోని మన్యాన్ని ప్రశ్నించి నిలదీశారు, అప్పుడు ఇద్దరి మధ్యన నీవు ఏం పని చేస్తావని అడగక తన పేరు బాలరాజ్ వనపర్తి లోని వాగ్దేవి కళాశాలలో లెక్చరర్ గా పని చేస్తానని బాలరాజ్ ఉన్నది ఉన్నట్లు చెప్పినారు, ఆ తర్వాత ఎంతసేపటికి బస్సు రాకపోవడంతో ఇద్దరి మధ్యన బస్సు ఎందుకు వస్తా లేదని నీవు ఎందుకు చెప్పినావు అనే మాటతో నా మాట మాట పెరుగుతూ ఇద్దరు మధ్యన గొడవలు మొదలైనట్లు వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న తెలిపారు, ఇద్దరి మధ్యన గొడవలు ఇలా ఉన్నప్పటికీ చివరకు మాట మాట పెరగడంతో వనపర్తి లోని ఐజయ కాలనికి చెందిన బాలరాజ్ పై కక్ష పెంచుకున్న వనపర్తి పీర్లగుట్ట ప్రాంతానికి చెందిన కొండమోని మన్యం కోపంతో ఇద్దరి మధ్యన మనస్పర్ధలు రావడంతో కక్షను మనసులో పెట్టుకొని బాలరాజును ఏ విధంగా అయినా కూడా చంపాలని కసితో ఉన్న మన్యం చివరకు వనపర్తి ఆర్టిసి బస్టాండ్ లోని సైకిల్ స్టాండ్ దగ్గర కనిపించిన నేపథ్యంలో పాత కక్షాలను కుట్ర పెట్టుకుని అవమానంగా మాట్లాడిన మాట్లాడిన బాలరాజును చంపడానికి ఈనెల 8వ తారీకు రోజు వనపర్తి ఆర్టీసీ



బస్టాండ్ లోని మూత్రశాల బాత్రూం దగ్గర కూర్చొని ఉండగా బాలరాజును లంజా కొడకా అని బూతు మాటలు తిట్టడం కట్టెలతో కర్రలతో తలపై తీవ్రంగా కొట్టడం వల్ల ఆయన మరణించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం టౌన్ ఎస్సై జయన్న ఇద్దరి మధ్య అనుకోకుండా జరిగిన చిలిపి చిలిపి గాలి వాన చివరకు హత్యగా దారి తీసింది ఈ సంఘటనలో నేరస్తుడు కొండమోని మన్యాన్ని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న తెలిపారు, మొత్తం మీద వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో ఇద్దరి మధ్యన అనుకోకుండా ఎలాంటి పాత కక్షలు లేకున్నప్పటికీ మాట మాట పెరిగి చివరకు హత్యకు దారి తీసింది అని వారు పేర్కొన్నారు, ఈ దాడిలో మృతి చెందిన ఉప్పరి బాలరాజ్ ఐజ కాలనీ వనపర్తికి చెందిన వ్యక్తిగా గుర్తించగా తలపై కొట్టి హత్యకు గురిచేసిన కొండముని మన్యం పీర్లగుట్ట ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు, ఈ హత్య కేసులో నేరస్తుని పోలీసులు కటకటాల పాలు చేశారు, ఈ మధ్యకాలంలో వనపర్తి పట్టణంలో విచ్చలవిడిగా అరాచకాలు చేస్తూ విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న వ్యక్తులపైన తాగిన మైకంలో ప్రవర్తిస్తున్న తీరును పోలీసులు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని వనపర్తి పట్టణంలో ప్రతిరోజు అనుక్షణం పోలీసులు గట్టి నిఘాను పెట్రోలింగ్ చేస్తున్నట్లు సీఐ నాగభూషణరావు వనపర్తి టౌన్ ఎస్ఐ జై అన్న తెలిపారు, ప్రతి ఒక్కరు కూడా వనపర్తి బస్టాండ్ లో కానీ మా యొక్క ప్రదేశాల్లో ఎక్కడైనా కూడా రాత్రి వేళలో పగటి వేళలో విచ్చలవిడిగా వీరంగాలు చేస్తే జీవితాలను నాశనం కాక తప్పదని హెచ్చరించారు,

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (**గౌతమ్ న్యూస్** ): వనపర్తి , నాగర్ కర్నూల్, కొల్లాపూర్ దేవరకద్ర, కొత్తకోట, పెబ్బేర్, పెద్దకొత్తపల్లి తదితర జిల్లా కేంద్రాలతో పాటు మండల కేంద్రాలలో గ్రామీణ ప్రాంతాలతో సైతం మారుమూల ప్రాంతాలైన గిరిజన తండాల్లో కూడా నవభారత నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా వైభవంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పూలమాలలు వేయడానికి నివాళులు అర్పించడానికి నిచ్చెన ఏర్పాటు చేయలేదని ఇటీవల గౌతమ్ న్యూస్ దినపత్రికలో వార్తా కథనాన్ని ప్రచురించడం వల్ల వనపర్తి పట్టణ మున్సిపల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అధికారులు ఆగం మేఘాల మీద వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిచ్చెను ఏర్పాటు చేయడం గౌతమ్ న్యూస్ దినపత్రికకు ప్రజలు నీరాజనం పలికారు, ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రతిపక్ష పార్టీలైన భారత రాష్ట్ర సమితి నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, సిపిఐ ,సిపిఎం పార్టీలతోపాటు అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ నివాళు లర్పించారు, మొత్తం మీద నా పట్ల ఎందుకు చిన్న చూపు మహనీయుని ప్రశ్న అనే వార్తను గౌతమ్ న్యూస్ దినపత్రికలో ముందుగానే



ప్రచురించడం ఈనెల 14వ తేదీ రోజు మహనీయుని ఆశయాలను మర్చిపోకండి అనే కథనాన్ని మరోసారి ఈ ప్రపంచానికి దేశానికి రాష్ట్రానికి చాటి చెప్పినా గౌతమ్ న్యూస్ దినపత్రిక న్యూస్ ఛానల్ కు ప్రజలు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, తో పాటు బిజెపి పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు దళిత బహుజన సంఘాల నాయకులు అంబేద్కర్ వారసులు ప్రభుత్వ ఉద్యోగులు భారీ ఎత్తున హాజరై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు,

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ.**

**ఉమ్మడి జిల్లా నాయకులు కట్కూరి సునీల్.**





చిట్యాల(**గౌతమ్ న్యూస్** ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బిఎస్ఎఫ్ ఏ బి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక సాధికారత కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు ప్రభుత్వం పాలకులు మారినా బడుగు బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలవకూడదని ఉద్దేశంతో వారికి ఖచ్చితమైన భరోసాను భవిష్యత్తును ఇచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దార్శనికుడు అని అన్నారు అంబేద్కర్ రాజ్యాంగ రూపకర్త మాత్రమే కాకుండా అంటరానితనాన్ని రూపుమాపిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ దొడ్డికిష్టయ్య జన్నె యుగేందర్ దెబ్బేట అనిల్ మాసు రమేష్ కట్కూరి రాజేందర్ మొలుగురి రాకేష్ అంబాల అనిల్ దాసరపు వంశీకృష్ణ పవన్ తదితరులు పాల్గొన్నారు..

## బురహానపురం గ్రామంలో బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ గారి 133వ జయంతి



మరిపెడ (**గౌతమ్ న్యూస్** ): మరిపెడ మండలం లో బురహానాపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మరిపెడ మండల బురహానాపురం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలు ముందుకు సాగాలని వారు సూచించిన మార్గంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదువుతూనే బడుగు బలహీన వర్గాల పేదల జీవితాలు ఏ స్థాయి నుండైనా ఏ స్థాయి వరకైనా వెళ్తాయని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు నడవాలి ఆయన రాసిన రాజ్యాంగంతో అవి నెరవేర్చుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల నర్సయ్య గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## మరిపెడ మున్సిపాలిటీలో ఘనంగా 133వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మరిపెడ(**గౌతమ్ న్యూస్** ): మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ గుగులోత్ సింధూర రవి నాయక్ మరియు 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ భీంరావ్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అంబేద్కర్ స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని,రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమని గుర్తు చేసారు ఈ కార్యక్రమం లో యూత్ కార్యదర్శి ఎడెల్లి అశోక్, కోశాధికారి ఇరుగు హరీష్ మాజీ వార్డ్ సభ్యులు ఎడెల్లి సైదులు,యూత్ కమిటీ సభ్యులు మల్సూర్, రాకేష్, జగదీశ్ యూత్ సభ్యులు బాషిపంగు కృష్ణ,గోల్కొండ ఉప్పలయ్య సునీల్, శివ, రవికాంత్,సృజన్,వంశీ, వెంకన్న, శ్రీకాంత్,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## పోకలగూడెంలో మహపడిపూజ....





అన్నపురెడ్డిపల్లి /చంద్రుగొండ, (**గౌతమ్ న్యూస్** ): అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా పోకలగూడెం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మహ పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి అయ్యప్పభక్తులు గ్రామంలో స్వామివారిని ఊరేగించి, గ్రామసేవ, పడిపూజ కార్యక్రమాలు గురుసామి ఆధ్వర్యంలో నిర్వహించారు. పడిపూజ అనంతరం మహన్నదానం కార్యక్రమం భక్తుల కోసం నిర్వహించారు. అదే విధంగా చంద్రుగొండలో సైతం మహపడిపూజ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు

బీసీసంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు గుండగాని వేణు



మరిపెడ(**గౌతమ్ న్యూస్ ):** మరిపెడ మున్సిపాలిటీలో ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలు ముందుకు సాగాలని వారు సూచించిన మార్గంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదువుతూనే బడుగు బలహీన వర్గాల పేదల జీవితాలు ఏ స్థాయి నుండైనా ఏ స్థాయి వరకైనా వెళ్తాయని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు నడవాలి ఆయన రాసిన రాజ్యాంగంతో అవి నెరవేర్చుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డాక్టర్ ముత్యం రాకేష్ కాకతీయ యూనివర్సిటీ జేఏసీ కన్వీనర్ నేతావత్ రవీందర్ నాయక్ మరియు యువ నాయకులు, ఉప్పల రమేష్, అర్జున్ ,లింగమూర్తి, మహేందర్ మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు

## మైనర్ బాలికను పెళ్లి చేసుకొన్న వ్యక్తిపై కేసు....

అన్నపురెడ్డిపల్లి /చంద్రుగొండ, ( గౌతమ్ న్యూస్ ) ఏప్రిల్ 14: మైనర్ బాలికను శారీరకంగా వాడుకొని, పెండ్లి చేసుకొన్న వ్యక్తిపై పోలీసులు పోక్సోకేసు నమోదు చేశారు. ఎస్సై మాచినేని రవి తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి..మండలానికి చెందిన ఓ మైనర్ బాలికను సమీప బంధువు గత కొన్ని నెలలుగా శారీరకంగా వాడుకొని ఇటీవల పెండ్లీ చేసుకున్నాడు. దీంతో మైనర్ తల్లి పిర్యాదు మేరకు ఎస్సై మాచినేని రవి బాలికను శారీరకంగా వాడుకొని, పెండ్లి చేసుకున్న వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన్నట్లు తెలిపాడు. బాలకను చైల్డ్ంకు తరలించటం జరిగిందన్నారు.

## ఫణిగిరి బుద్ధ నగర్ వెంచర్ సూర్యాపేట జనగాం టు హైవే రోడ్డుకు ఈరోజు ప్రారంభించినారు పేదలకు అందుబాటులో ఇళ్ల స్థలాలు



తిరుమలగిరి **(గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా ఫణిగిరి గ్రామంలో జనగాం టూ సూర్యాపేట హైవే రోడ్డుకు డిటిసిపి లేఔట్తో తాము ప్రారంభించిన రియల్ ఎస్టేట్ వెంచర్ లొ నిరుపేదలకు అందుబాటులో ఉండే ధరలలో ఇండ్ల ప్లాట్లను అమ్మడానికి సిద్ధంగా ఉన్నామని బుద్ధ నగర్ వెంచర్ ఓనర్లు మాట్లాడినారు నాగారం మండలం పనిగిరి గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన బుద్ధనగర్ రియల్ ఎస్టేట్ వెంచర్ను ఆదివారం నాడు ఆ గ్రామ మాజీ సర్పంచ్ గట్టు నరసింహారావు బిఆర్ఎస్ నాయకులు కళ్ళెట్లపల్లి ఉప్పలయ్య ,శోభన్ బాబు ప్రారంభించి ప్రసంగించారు. ఫణిగిరి గ్రామ సమీపంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బుద్ధ వన0 పేరుతో రియల్ ఎస్టేట్ వెంచర్ను ప్రారంభించడం తమ గ్రామ అభివృద్ధికి శుభసంకేతమని అన్నారు జనగాం సూర్యాపేట హైవే పక్కన ఉన్న ఈ వెంచర్ లొ అందరికీ అందుబాటులో ఉండేలా ధరలను నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ నగర్ మేనేజింగ్ డైరెక్టర్స్ మోడం చంద్రమౌళి ,గుండ్ల స్కైలాబ్ శివప్రసాద్ ,శంకర్ సత్యనారాయణ సంపత్ కుమార్ తో పాటు బాకీ శీను పాలబిందెల మహేష్ కట్లెట్లపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

మంద శ్రీకాంత్ ... ఎస్ఎప్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి





హన్మకొండ(**గౌతమ్ న్యూస్ ):** పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత పేద ప్రజల ఆశ జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచినటువంటి గొప్ప వ్యక్తి . ఈ దేశంలో కులం అనేదాన్ని అంటరానితనాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి అందరు సమానమే అని చాటిచెప్పి, భారత రాజ్యాంగం రాసి ఎంతోమంది పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహానీయుడు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారు.నేటితరం యువత, విద్యార్థులు వారి యొక్క ఆశయాల కోసం ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పరిమిల, నిరోషా, సందీప్, రాజ్ కుమార్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి



హన్మకొండ(**గౌతమ్ న్యూస్ ):** భారత రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు.

## కేయూ యూనివర్సిటీలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



హన్మకొండ((**గౌతమ్ న్యూస్ ):** కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో వైస్ ఛాన్సర్ తాటికొండ రమేష్, రాజనీతి శాస్త్ర హెచ్ ఓ డి డాక్టర్ సంకినేని వెంకట్ తదితరులు పాల్గొన్నారు. పూలమాలలతో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనలో యువత ముందుండి భారత రాజ్యాంగాన్ని కాపాడాలి

బహుజన ఉద్యమ జిల్లా నాయకులు ఐనాల పరశురాములు



మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** అంబేద్కర్ ఆశయ సాధనలో యువత ముందుండి భారత రాజ్యాంగాన్ని కాపాడాలని జిల్లా బహుజన ఉద్యమ నాయకులు ఐనాల పరుశురాములు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రాంపురం గ్రామంలో 133వ,అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బందు పరశురాములు అధ్యక్షతన నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఉన్నం శశిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్య వక్తగా ఐనాల పరుశురాములు పాల్గొని ఆయన మాట్లాడుతూ భారత దేశంలొ అంబేద్కర్ జన్మించక ముందు ప్రపంచంలో ఎక్కడలేని కుల, సామాజిక,అసమానతలు భయంకరంగా ఉండేవని బ్రహ్మణులు నిమ్న కులాల వారిని పనులను బట్టి కులాలుగా విభజించి బానిసలుగా చూసేవారని దళితులకు మూతికి ముంత ముడ్డికి కమ్మ కట్టి తీవ్రంగా హింసిస్తూ అవమానించేవారని అన్నారు. అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో జన్మించి ఘోరంగా అవమానించబడి ఆర్థిక,సామాజిక, అసమానతలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావి అయ్యారని,తను రాసిన రాజ్యాంగం ద్వారా నిమ్న కులాల వారికి సమాన హక్కులు అందాయని, విద్య వైద్యం ఉపాధి తొ బహుజనులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.ఇది గిట్టని మతోన్మాద పాలకులు భారత రాజ్యాంగాన్ని తీసేసి తిరిగి మణుధర్మ శాస్త్రాన్ని అమలుపరచుటకు సిద్ధమవుతున్నారని దింట్లో భాగంగానే రాజ్యాంగ సవరణల ద్వారా ఎన్నో పేజీలను తీసివేసి రాజ్యాంగ పీటికలనే మార్చరని తెలిపారు.రాజ్యాంగం ప్రమాదంలొ పడిందని దానిని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు.అనంతరం నిర్వాహకులు అతిథులను షాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొమ్ము నరేష్,విశ్రాంత ఉపాధ్యాయులు రామసహాయం విష్ణు వర్ధన్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ రాంపెల్లి రవి,గ్రామ పెద్దలు పెండ్లి దయాకర్ రెడ్డి, కంసాని వెంకన్న,రామసహాయం మహిపాల్ రెడ్డి, ఈరగాని ఉపేందర్, రాంపెల్లి వెంకన్న, అనుముల నాగిరెడ్డి, దోమల సోమయ్య, బోర హరీష్,సుధాగాని బాలాజీ,మిడతపల్లి ఎల్లయ్య, ఆర్టీసీ కండాక్టర్ గుగ్గిళ్ల నర్సయ్య, గ్రామ అంబెద్కర్ కమిటీ నాయకులు పాల్వాయి యాకయ్య, చింత రమేష్, బందు యాకయ్య, బందు కృష్ణ, చింత వెంకన్న, పాల్వాయి ఎల్లయ్య, బందు వీరన్న, బందు పర్శరాములు (చిన్న), కొమ్ము రమేష్, గుండెపాక రాంబాబు, చింత యాకయ్య, పాల్వాయి ఇద్దయ్య, బందు రామన్న, పాల్వాయి బాబు, చింత నవీన్, పాల్వాయి జంపయ్య తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(**గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : ఈ రోజు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారు,ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘసంస్కర్త అని,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,రాజ్యాంగ శిల్పి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి మన దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, సీఐలు వెంకటేశ్వర్లు,రమేష్,కరుణాకర్ మరియు ఆర్ఐలు రవి,నరసింహారావు,సుధాకర్,కృష్ణారావు, నాగేశ్వరరావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిని దృష్టిలో పెట్టుకొని బోర్ వేయించిన నాయకులు



తెలంగాణం తాండూర్ **(గౌతమ్ న్యూస్ ):** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని పెద్దెముల్ మండల్ గౌతమ్ న్యూస్: కందనెల్లి తాండ లో ఎండ దృష్టిలో పెట్టుకొని త్రాగు నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త తో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాయంతో కాంగ్రెస్ నాయకులు రాందాస్ బోర్ వేసి నీటి సమస్య నుంచి గ్రామస్తులకు విముక్తి కల్గించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాందాస్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా చూసుకుంటామని, అందుకు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. గ్రామం అభివృద్ధి లో మొదటి స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండ ను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. తాండ ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత అభివృద్ధి జరిగిందని మరో ఐదు సంవత్సరాల కాలంలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు. బోరు విజవంతం అవడంతో ఆదివారం పూజ చేసి, మోటార్ బిగించి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్, మాజీ వార్డ్ సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ధళితులపై ఇంత చిన్న చూపా

అంబేద్కర్ జయంతి రోజు వెలుగు చూసిన వైనం



అన్నపురెడ్డిపల్లి / చంద్రుగొండ **(గౌతమ్ న్యూస్ ):** సమాజంలో అంటరానితనం అనేది నేటికి ఇంకా అక్కడక్కడా కనపడుతూనే ఉంది. దళిత కులానికి చెందిన మహిళను పెండ్లి చేసుకొని, అగ్రవర్ణ కులాల మధ్య ఇల్లు కట్టుకొని ఉంటుందనే నెపంతో ఆ కుటంబానికి నడవటానికి దారికి అడ్డంగా కంచెను కట్టి, దారి బంద్ చేసి ఘటన ఆదివారం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంబేద్కర్ జయంతి రోజునే దళిత కుటుంబానికి అన్యాయం జరిగిందనే విషయంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.... భద్రాది కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం. మద్దుకూరు గ్రామానికి చెందిన చింతల బాలక్రిష్ణ, మనీషా దంపతులు ఇటీవల ఇంటిని ఇంటిని నిర్మించుకున్నారు. ఇంటికి వెళ్లే దారిని ఇటీవల ఇంటి స్థలం అమ్మిన వ్యక్తి ఇంటికి వెళ్లే దారికి అడ్డంగా నాలుగు రోజుల క్రితం పెన్సింగ్ను కట్టాడు. దీంతో గత నాలుగు రోజులుగా బాలక్రిష్ణ, మనీషా ఇంటికి వెళ్లేందుకు దారి లేకుండా పోయింది. దీనికి ప్రధాన కారణం బాలక్రిష్ణ కులాంతర వివాహం చేసుకోవడమే. తక్కువ కులానికి చెందిన వ్యక్తి మా ఇండ్ల మధ్య ఉండటం ఇబ్బందిగా ఉందనే కారణంగానే కంచెను దారికి అడ్డంగా నిర్మించారని మనీషా స్థానికి పోలీసులకు పిర్యాదు చేసింది. ఎస్సై మాచినేని రవి పిర్యాదు మేరకు ఆదివారం గ్రామాన్ని సందర్శించి విచారణ నిర్వహించారు. ఇంటికి అడ్డంగా కంచెను వేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు..





అన్నపురెడ్డి పల్లి/(**గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ విచ్చేసారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన నాయకులు సబ్ ఇన్స్పెక్టర్ ని శాలువతో సత్కరించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.. సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడు, భవిష్యత్ తరాల కోసం, బడుగు జీవుల రక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిపేలా వ్యవస్థలు, ప్రభుత్వాలు పని చెయ్యాలన్నారు. వ్యవస్థలపై దాడులు జరుగుతుంటే మళ్లీ వాటిని రక్షించేది కూడా అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమేనని తెలిపారు..ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన నాయకులు చల్ల రాంబాబు,చల్ల పుల్లయ్య ,పెద్దగొండ్ల పుల్లారావు, ఇనపనూరి రాంబాబు , యదల వెంకన్న ,పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ గారి ఆశయాలను కోనసాగిద్దాం



నర్సంపేట(**గౌతమ్ న్యూస్ ):** గిరిజన ఉద్యోగుల సంఘము తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం లంబాడా హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ ల ఆధ్వర్యంలో ఈరోజు నర్సంపేట పట్టణం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 134వ ,జయంతి కార్యక్రమం జరిగింది .సందర్భంగా భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహం నకు పూల మాలతో అలంకరించి ఘనమైన నివాళ్లను అర్పించిన అనంతరం జరిగిన సమావేశం లో తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ఆధ్యక్షులు అంగోత్ భద్రయ్య ఎల్ హెచ్ పి ఎస్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ గార్లు ప్రసంగించారు . వారు మాట్లాడుతూ .... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన కోసం బహుజనులు ఐక్యత తో దళిత గిరిజన ,ముస్లిం మైనారిటీ ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ,హక్కుల రక్షణ కోసం భారత రాజ్యాంగం ను కాపాడుకోవాలన్నారు భారత రాజ్యాంగ పరి రక్షణ కోసం ఉద్యమించాలన్నారు కార్యక్రమంలో జాటోత్ జేత్ రామ్ నాయక్ ,బోడ పూల్ సింగ్ ,కొర్ర రమేష్ ,స్వామి ,శ్రీను ,దేవుల ,తదితరులు పాల్గోన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతీ ఒక్కరు ముందుకు రావాలి



మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాష

మెట్టుపల్లి **(గౌతమ్ న్యూస్ ):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలని మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాష అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ పార్కులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారన్నారు. సమాజంలో కుల వివక్ష నశించి ప్రతి ఒక్కరూ సమానంగా ఉండేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ముందు ఉండాలని కోరారు.

# జగన్ పై దాడి ప్రీ ప్లాన్డ్



వైఎస్ జగన్ పై దాడి పిరికిపింద చర్య అని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తృటిలో ప్రాణాపాయంతప్పిందన్నారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఘటన అందరూ చూసి ఉంటారని, చూసిన వారికి ఎవరికైనా జగన్ పై కావాలనే ఈ దాడి చేశారని అనిపిస్తుందని అన్నారు. సున్నితమైన భాగాన్ని చూసి కొట్టారంటే అది హత్యా ప్రయత్నం కాక మరేమిటి అని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. టీడీపీ, జనసేన నేతలు ఘటనను ఖండించారు కానీ, భద్రతావైఫల్యం అంటూ ఎలా మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. నాడు విశాఖ ఎయిర్ పోర్టులో దాడి జరిగినప్పుడు అధికారంలో ఉన్నది చంద్రబాబు కాదా? అప్పుడు కూడా భద్రతావైఫల్యమేనా? అని సజ్జల ప్రశ్నించారు.

### జనం బాగా వస్తున్నారని...

రాయలసీమలో జనం బాగా వచ్చినా కోస్తాంధ్ర వచ్చే సరికి జగన్ బస్సు యాత్రకు స్పందన ఉండదని టీడీపీ వేసుకున్న అంచనాలు వమ్మయ్యాయని పోలీస్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. జగన్ బస్సు యాత్రకు ఆదరణ వస్తున్న సమయంలో ఈ దాడి జరిగిందన్నారు. జగన్ జనంలోకి రాకూడదన్న ఉన్మాదంతోనే ఈ దాడి జరిగిందని అన్నారు. జగన్ కు మరింత భద్రత పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జగన్ కు బలమైన గాయమయిందని, కణతి భాగంలో రాయి తగిలి ఉంటే ప్రాణలకు ప్రమాదం ఏర్పడి ఉండేదని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఇది ఆకతాయిలు చేసిన పని కాదని, పక్కా ప్లాన్ తోనే ఈ దాడికి పాల్పడ్డారని అన్నారు. అసలు నటిస్తున్నది ఎవరో ప్రజలకు తెలుసునని అన్నారు.

## రామ్‌ల్లా వెండి నాణెం విడుదల.. ధర ఎంతంటే..



అయోధ్యలో నూతన రామాలయం ప్రారంభమయ్యాక రామ్‌లల్లాను దర్శించుకునేందుకు వేలాదిగా భకులు తరలివస్తున్నారు. వీరు ఇక్కడి వస్తువులను కొనుగోలు చేసి, తమతో పాటు తీసుకువెళుతున్నారు. అయోధ్యకు వచ్చి రామ్‌లల్లా దర్శనం చేసుకోలేని వారు ఆన్‌లైన్‌లో ప్రసాదాన్ని తెప్పించుకుంటున్నారు. తాజాగా ప్రభుత్వం 50 గ్రాముల అయోధ్య రామాలయ వెండి నాణేలను ప్రజలకు విక్రయించేందుకు విడుదల చేసింది. ఈ నాణెం ధర రూ. 5,860. 50 గ్రాముల బరువున్న ఈ నాణెం 999 స్వచ్ఛమైన వెండితో తయారు చేశారు. దీన్ని ఎస్‌పీఎంసీఐసీఎల్ఐ వెబ్‌సైట్ నుండి ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు. ఈ నాణెంలో ఒక వైపు రామ్ లల్లా విగ్రహం, మరొక వైపు రామాలయ దృశ్యం కనిపిస్తాయి. ఆలయంలోని రామ్‌లల్లా విగ్రహాన్ని శిల్పి అరుణ్ యోగి రాజ్ రూపొందించారు. దీనిని ఇంటిలోని పూజా మందిరంలో ఉంచవచ్చని, లేదా ఎవరికైనా బహుమతిగా ఇవ్వవచ్చని ట్రస్ట్ తెలిపింది. ప్రధాని మోదీ గత జనవరి 22న అయోధ్య రామాలయంలో రామ్‌లల్లా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమం జరగుతుండగా ఆర్మీ హెలికాప్టర్లు ఆలయంపై పూలవర్షం కురిపించాయి. ఆరోజు మొదలుకొని అయోధ్యలో సందడి కొనసాగుతోంది.

### సీఫుడ్ ఇష్టమా ఐతే ఆ సమస్యలు తప్పవు!

## శాస్త్రవేత్తల స్ట్రాంగ్ వార్నింగ్



సీఫుడ్స్ అంటే ఇష్టపడనివాళ్లు ఉండరు. వాటితో చేసిన వివిధరకాల రెసిపీలు చాలా రుచికరంగా ఉంటాయి. అదీగాక రెస్టారెంట్లలలో కూడా ఈ సీఫుడ్ వంటకాల ఖరీదు ఎక్కువే. అయినా కూడా ప్రజలు చాలా ఇష్టంగా లాగించేస్తుంటారు. ఇవి తీసుకోవడం వల్ల ఓమెగా 3 వంటి విటమిన్లు, పోషకాలు శరీరానికి అందుతాయి. అయితే ఇప్పుడున్న పారిశ్రామిక కాలుష్యం కారణంగా సీఫుడ్ ఆరోగ్యానికి అంత సేఫ్ కాదని శాస్త్రవేత్తల తాజా అధ్యయనంలో తేలింది. పైగా ఇది తినకపోవడమే మేలంటూ విస్తుపోయే విషయాలు చెప్పుకొచ్చారు. ఇంతకీ అధ్యయనాల్లో ఏం వెల్లడయ్యిందంటే.. యూకేలోని డార్ట్‌మౌత్ కళాశాల నిపుణులు పాదరసం వంటి ఇతర కలుషిత రసాయనాల దృష్ట్యా ప్రజలు సీఫుడ్ వినియోగంపై మార్గదర్శకాలు తీసుకోవాలని తెలిపారు. సముద్రాల్లో చమురు ఓడల క్రాష్ అవ్వడం లేదా మునిగిపోవడం, పారిశ్రామి రసాయనాలు వదలడం వంటి కారణంగా సీఫుడ్ వినియోగం ఎంత వరకు సురక్షితం అనే దిశగా పరిశోధనలు చేశారు శాస్త్రవేత్తలు. దీని వల్ల లభించే విలమిన్లు, పోషకాలను పక్కనే పెడితే ప్రమాదకరమై పర్ పాలి ఫ్లోరో అల్కైల్స్ (పీఎఫ్ఏఎస్) వంటి విషపదార్థాల ప్రమాదానికి గురవ్వక తప్పదని హెచ్చరిస్తున్నారు. వీటిని "ఫారెవర్ కెమికల్స్" అని కూడా పిలుస్తారు. అందువల్ల నిపుణులు సీఫుడ్ తీసుకోవద్దని సూచిస్తున్నారు. నిజానికి సీఫుడ్ లీన్ ప్రొటీన్లు, ఒమేగా ఫ్యాటీ యాసిడ్‌ల మూలం. కానీ కాలుష్యం కారణంగా సముద్ర జీవుల్లో మోతాదుకి మించి విషపదార్థులతో నిక్షిప్తమై ఉన్నాయి. అందువల్ల ఇవి మానవుని ఆరోగ్యానికి ఎంతమాత్రం సురక్షితం కాదని పరిశోధనలో తేలింది. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పిల్లలు వంటి వారికి ఈ సీఫుడ్ మరింత హానికరమని చెబుతోంది అధ్యయనం. నిపుణుల పరిశోధనలో సముద్ర జాతుల నమునాలో ఈ పీఎఫ్ఏఎస్‌కి సంబంధించిన 26 రకాల విషపూరిత రసాయనాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా కాడ్, హాడాక్, సాల్మన్, స్కాలోప్ వంటి చేపలు, పీతలు, రొయ్యల్లో ఇది ఎక్కువగా ఉన్నట్లు వెల్లడయ్యింది. ఆయా జీవుల్లో ఒక గ్రాము మాంసంలో దాదాపు 1.74 నుంచి 3.30 నానో గ్రాముల పీఎఫ్ఏఎస్ వంటి రసాయన సమ్మేళనాలు ఉన్నట్లు గుర్తించారు. కాల క్రమేణ పరిస్థితి ఇలా ఉంటే నెమ్మదిగా పర్యావరణ విచ్ఛిన్నమవుతుందని, అదిగాక ఈ పీఎఫ్ఏఎస్ పదార్థాలు పర్యావరణంలో వేల సంవత్సరాల అలానే ఉండిపోతాయని అందువల్ల ప్రజలకు, వన్యప్రాణుల మనుగడకు హానికరంగా మారుతుందని చెప్పారు. ఈ పీఎఫ్ఏఎస్ రసాయనాలు కారణంగా కేన్సర్, పిండ సంబంధిత సమస్యలు, అధిక కొలెస్ట్రాల్, థైరాయిడ్, కాలేయం, పనరుత్పత్తి రుగ్మతలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఎక్కువ అవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

## కూరగాయలు విక్రయిస్తున్న మాజీ సీఎం కోడలు!



లోక్‌సభ ఎన్నికల మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ 19న జరగనుంది. ఏడు దశల్లో జరిగే ఓటింగ్‌కు ముందు అనేక వింతలు, విశేషాలు కనిపిస్తున్నాయి. ఇవి ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. జలోర్‌లో మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ కోడలు కూరగాయలు అమ్ముతూ కనిపిస్తున్నారు. జలోర్ సిరోహి సీటుపై పోటీకి దిగిన భర్త వైభవ్ గెహ్లాట్‌కు మద్దతుగా అతని భార్య, మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ కుమార్తె హిమాన్షి గెహ్లాట్ ప్రచారం సాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హిమాన్షి గెహ్లాట్ జలోర్‌లో కూరగాయలు అమ్ముతూ కనిపించారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్‌లో అనుభవజ్ఞుడైన నేతగా గుర్తింపు పొందారు. ఇప్పుడు అతని కుమారుడు వైభవ్ గెహ్లాట్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ కోడలు హిమాన్షి గెహ్లాట్ జలోర్-జైసల్మేర్ లోకసభ స్థానం నుంచి పోటీ చేస్తున్న తన భర్త వైభవ్ గెహ్లాట్ కోసం ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఆమె గతంలో సిడ్నీలో చదువును పూర్తి చేశారు. ప్రస్తుతం క్యాన్సర్ రోగుల కోసం స్పంద సంస్థను నడుపుతున్నారు. వైభవ్, హిమాన్షి దంపతులకు కాశ్వని అనే కుమార్తె ఉంది. హిమాన్షి లాగే కాశ్వనికి కూడా పెయింటింగ్ అంటే ఎంతో ఇష్టమట.

# కృష్ణా తీరం.. పోటెత్తిన జనప్రవాహం

### విజయవాడలో 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రకు జననీరాజనం
### గుంటూరు జిల్లా నుంచి ఎన్టీఆర్ జిల్లాలోకి అడుగుపెట్టిన యాత్ర
### దుర్గమ్మ నీడలో కృష్ణమ్మ సాక్షిగా కిక్కిరిసిన కనకదుర్గమ్మ వారధి
### వీడ్కోలు పలికిన గుంటూరు జిల్లా వాసులు
### గుండెల నిండా ప్రేమను నింపుకుని స్వాగతం పలికిన ఎన్టీఆర్ జిల్లా నేతలు..
### అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన సీఎం జగన్.. అడుగడుగునా హారతులు పట్టిన అక్కచెల్లెమ్మలు
### మండుటెండను.. జోరు వాననూ లెక్కచేయకుండా వెంట నడిచిన యువత
### చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ జై జగన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు



ఆకాశం నిప్పులు చిమ్మినా.. మేఘాలకు చిల్లులు పడినా.. నీపై మా అభిమానం తగ్గదు అన్నా.. నింగి, నేల ఉన్నంతకాలం నీతోనే మేమంతా జగనన్నా.. అంటూ సీఎం వైఎస్ జగన్ 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గుంటూరు ప్రజల ఘాటైన ప్రేమాభిమానాలను గుండెల నిండా నింపుకుని.. ఎన్టీఆర్ జిల్లా వాసుల ఆప్యాయతలను పంచుకోవడానికి సీఎం వైఎస్ జగన్ బస్సుయాత్ర శనివారం ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. ఈ రెండు జిల్లాలనూ కలిపే కనకదుర్గ వారధి జన ప్రవాహంతో పోటెత్తింది. అడుగుతీసి అడుగువేయలేనంతగా ప్రజలతో నిండిపోయింది.

### గుండెల్లో నింపుకున్న గుంటూరు..

గుంటూరు జిల్లా నంబూరు బైపాస్‌లో రాత్రి బస వద్ద మంగళగిరి, పొన్నూరు, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పుతో పాటు గుంటూరు జిల్లాకు చెందిన పలువురు నేతలు జగన్‌ను కలిశారు. పార్టీ నేతలు, సీనియర్ కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ సీఎం జగన్ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి ఉ.10.13 గంటలకు మేమంతా సిద్ధం బస్సుయాత్ర ప్రారంభమైంది. జననేత రాక కోసం అప్పటికే జాతీయ రహదారి అభిమానులతో నిండిపోయింది. రహదారికి రెండువైపులా జగన్ రాకకోసం ప్రజలు ఉత్సాహంతో ఎదురుచూశారు. అల్లంత దూరాన సీఎం జగన్ బస్సును చూడగానే ఒక్కసారిగా పరుగున ఎదురెళ్లారు. జగనన్నా.. అంటూ బిగ్గరగా నినదిస్తూ.. చేతులు ఊపుతున్న అభిమానులను చూసి జగన్ ప్రతిగా అభివాదం చేశారు. దారిపొడవునా తనకు ఎదురొస్తున్న జన ప్రవాహానికి అభివాదం చేస్తూ.. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జగన్ బస్సుయాత్ర ముందుకు సాగింది. కంతేరు అడ్డరోడ్డులో అక్కడి గ్రామస్తులు జగన్‌కు గజమాలతో స్వాగతం పలికారు. ఆ తర్వాత చినకాకాని వద్ద మహిళలు వైఎస్సార్‌సీపీ జెండాలతో ఎదురొచ్చారు. వారిని చిరునవ్వుతో పలకరించి కాజా టోల్‌ప్లాజా వద్దకు వచ్చేసరికి ఆ ప్రాంతమంతా అభిమానుల కోలాహలంతో నిండిపోయింది. స్థానికులు భారీ గజమాలతో జగన్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. వారిచ్చిన ఆప్యాయతను అందుకుని ఎన్ఆర్ఐ సర్కిల్ మీదుగా మంగళగిరి చేరుకున్నారు. హైవేపై బారులు తీరిన జనం జగన్‌కు జేజేలు పలికారు. వారికి అభివాదం చేస్తూ సీకే కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకున్న సీఎం అక్కడ చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### కనకదుర్గ వారధిపై జనప్రవాహం..

ఇక గుంటూరు జిల్లా నుంచి జగన్ బస్సుయాత్ర వస్తోందని తెలిసి ఎన్టీఆర్ జిల్లా ప్రజలు, పార్టీ అభిమానులు జగన్‌కు స్వాగతం పలికేందుకు కనకదుర్గ వారధిపైకి భారీగా తరలివచ్చారు. వర్షంలోనే గుంటూరు జిల్లా ఘనంగా వీడ్కోలు పలుకగా, ఎన్టీఆర్ జిల్లా ఆత్మీయంగా స్వాగతం చెప్పింది. దుర్గమ్మ నీడలో.. కృష్ణమ్మ సాక్షిగా.. కనకదుర్గ వారధి జనప్రవాహంతో నిండిపోయింది. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వైఎస్ జగన్ ఇదే వారధిపై పాదయాత్ర చేసిన రోజులను ఈ సందర్భంగా అభిమానులు గుర్తుచేసుకున్నారు. విజయవాడ వైఎస్సార్‌సీపీ నేతలు వెంటరాగా సీఎం జగన్ 'మేమంతా సిద్ధం' బస్సుయాత్ర సా.5.38 గంటలకు వారధి దాటింది.

### విజయవాడలో జనజాతర..

నగర చరిత్రలోనే మునుపెన్నడూ లేనంతగా అభిమాన నాయకుడి ఆగమనంతో విజయవాడ నగరం జన జాతరను తలపించింది. మహిళలు, చిన్నారుల కోలాటాలు, స్టిక్ వాకర్స్, డప్పులు, వాయిద్యాలు, బటర్‌ఫ్లై వేషధారణలు, శక్తి వేషాలు, కేరళ సంప్రదాయ నృత్యాలు, బాణాసంచా కాంతులు, డీజే సౌండ్లు, భారీ గజమాలలు, జగన్ నిలువెత్తు కటౌట్లు.. ఇలా ఒకటేమిటి.. దారిపొడవునా కోలాహలం కనిపించింది. వారధి దాటిన దగ్గర్నుంచీ అభిమానులు పోటెత్తడంతో బస్సుయాత్ర ముందుకు కదలడమే కష్టమైంది. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. భవనాలన్నీ జనంతో నిండిపోయాయి. కృష్ణలంక సాయిబాబా గుడి నుంచి ప్రతిదారీ ప్రజాభిమానంతో కిక్కిరిసిపోయింది. యాత్ర బందరు రోడ్డు రమేష్ ఆస్పత్రి సెంటర్ నుంచి శిఖామణి సెంటర్‌కు చేరుకోగానే అత్యంత భారీ గజమాలతో అభిమానులు జగన్‌కు స్వాగతం పలికారు. అక్కడి నుంచి మెట్రో సెంటర్, చుట్టుగుంట, రోకళ్లపాలెం, సత్యనారాయణపురం, సింగ్ నగర్ డాబాకోట్లు సెంటర్ వరకూ ఇసుకేస్తే రాలనంత జనం బస్సుయాత్ర వెంట నడిచారు. సింగ్‌నగర్ వంతెనపైకి చేరుకోగానే మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీశారు.

### ప్రజల మధ్య భారతమ్మ..

శనివారం మధ్యాహ్నం భోజన విరామం అనంతరం తాడేపల్లి జంక్షన్‌కు చేరుకున్న బస్సుయాత్రలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతమ్మ బస్సుయాత్రగా వస్తున్న సీఎం జగన్‌కు రోడ్డుపై నిలబడి అభివాదం చేశారు. ప్రజలు, అభిమానుల మధ్య తానూ ఓ సామాన్యురాలిగా చిరునవ్వుతో జగన్‌కు చేతులు ఊపారు. ప్రతిగా సీఎం జగన్ కూడా బస్సులో నుంచే భారతికి అభివాదం చేశారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీసి, హారతులిచ్చారు. అనంతరం మణిపాల్ ఆసుపత్రి జంక్షన్‌కు భారీగా చేరుకున్న అభిమానులు మళ్లీ రా.. అన్నా అంటూ వీడ్కోలు పలికారు.

# 'క్విక్' డెలివరీతో పోటీ కిరాణా హైరానా

### వేగం పుంజుకోకుంటే పచారీ కొట్లకు గడ్డుకాలమే



హైదరాబాద్: బస్తీలు, కాలనీలు, సందుల్లో ఉండే కిరాణా దుకాణాలు తెరుచుకోకముందే పొద్దుపొద్దునే అవసరమయ్యే టూత్‌పేస్ట్‌లు, సబ్బులు, ఇతర చిన్నాచితకా సరుకు లు మొదలు నిత్యావసరాలు సైతం నిమిషాల్లోనే ఇళ్లకు చేరిపోతున్నాయి. టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఈ- కామర్స్, క్విక్ (క్యూ)-కామర్స్ ద్వారా 'ఆన్-డిమాండ్ డెలివరీ''ఇ-కిరాణా'తో వంటి వాటితో నిమిషాల వ్యవధిలోనే వేగంగా సరుకులు వచ్చిపడుతున్నాయి. చిల్లర సామాన్లు మొదలు అన్నీ ఈ-కామర్స్ వ్యాప్తితో జెప్టో, బీబీ(బిగ్ బాస్కెట్), జొమాటో(బ్లింకిట్), ఇన్‌స్టా మార్ట్ (స్విగ్గీ) తదితరాలతో కిరాణా దుకాణాలకు పోటీ తప్పడం లేదు. నిమిషాల్లోనే డెలివరీ చేసే ఈ-కామర్స్ బిజినెస్ క్ర మంగా దేశంలో పుంజుకుంటోంది. ప్రపంచవ్యాప్తంగా వేగంగా చోటుచేసుకుంటున్న మార్పుచేర్పుల్లో భాగంగా ఫాస్ట్ ఫుడ్ నుంచి ఫాస్ట్ ఇంటర్నెట్ వరకు.. ఇన్‌స్టంట్ మెసేజింగ్ నుంచి ఆన్-డిమాండ్ స్ట్రీమింగ్ వరకు వివిధరకాల వినియోగదారులు వేగవంతమైన సేవలు కోరుకుంటున్నారు. ఈ-కామర్స్, క్యూ-కామర్స్ ద్వారా కిరాణా వస్తువులు మొదలు ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్తువులు, రెడిమేడ్ దుస్తులు, అత్యవసరమైన మందుల దాకా కొద్దినిమిషాల వ్యవధిలోనే డోర్ డెలివరీ కావాలని కస్టమర్లు ఆశిస్తున్నారు. దీంతో ఈ తరహా వేగవంతమైన డెలివరీ సిస్టమ్ అందిస్తున్న ఈ-కామర్స్ సంస్థల నుంచి ప్రధానంగా సంప్రదాయ కుటుంబపరమైన వ్యాపారంలో భాగంగా ఉన్న కిరాణా మర్చంట్స్, వ్యాపారులు తీవ్రమైన పోటీని ఎదుర్కోక తప్పడం లేదు.

### సాంకేతికత సాయంతో సత్వరమే...

క్యూ-కామర్స్ ఆన్-డిమాండ్ విధాన వినియోగంతోపాటు కృత్రిమమేధ ఆధారంగా అల్గారిథమ్‌లు, ఇతర అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా అత్యంత వేగంగా వినియోగదారులకు ఆర్డర్లు చేరవేస్తున్నారు. స్థానిక మైక్రో-వేర్‌హౌస్‌లను ఉపయోగించడం ద్వారా రిటైలర్లు వేగంగా డె లివరీ చేయడంతోపాటు రవాణా ఖర్చులను తగ్గించేందుకు దోహదపడుతున్నారు. కస్టమర్ల నుంచి వచ్చే ఆర్డర్ల ప్రాసెసింగ్ వేగవంతం చేసి, లోటుపాట్లు, లోపాల తగ్గింపునకు ఈ విధానం రో‌టిక్‌లను కూడా ఉపయోగిస్తున్నాయి,

### కచ్చితమైన డిమాండ్ అంచనా

క్యూ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారు ప్రవర్తనను అంచనా వేయడానికి మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగిస్తాయి. క్యూ-కామర్స్ డిమాండ్ రాబోయే రోజుల్లో మరింత వేగంగా పుంజుకుంటుందని మెకన్సీ 2020 నివేదిక వెల్లడించింది. దీని ప్రకారం మొత్తం వినియోగదారుల రిటైల్ వ్యయంలో 10 శాతం వాటాను ఇది సాధించే అవకాశాలున్నాయని, ఈ మార్కెట్ 2025 నాటికి 5 బిలియన్ల విలువకు చేరుకుంటుందని అంచనా. ఆన్-డిమాండ్ ఎకానమీ పెరుగుదలతో సంప్రదాయ సరఫరా గొలుసు విధానాన్ని అనుసరించే బదులు, క్విక్ కామర్స్ కంపెనీలు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటున్నాయి. క్విక్ కామర్స్ ఇప్పటికే ఉన్న పరిశ్రమలను విజయవంతంగా ఏకీకృతం చేశాయి. జనసాంద్రత అధికంగా ఉన్న నగరాల్లో వ్యూహాత్మక హైపర్-లోకల్ మైక్రో-ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ల నెట్‌వర్క్‌ను పెంచడం ద్వారా క్విక్ కామర్స్ సంప్రదాయ కిరాణా వ్యాపారాన్ని అధిగమిస్తోంది. క్యూ-కామర్స్ వారానికి ఏడురోజులు, 24 గంటలు పనిచేస్తుండడంతో ఆధునిక జీవనశైలి డిమాండ్‌లకు అనుగుణంగా వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా కొనుగోళ్లు చేసే సౌలభ్యం ఉంది.




### పోటీని తట్టుకునేలా 'కిరాణా' కొత్త ఆలోచనలు

దేశవ్యాప్తంగా ఉన్న 1.20 కోట్ల సంప్రదాయ కిరాణాస్టోర్‌లలో సగం దాకా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా క్యూ-కామర్స్ చురుగ్గా సాగుతున్న పది నగరాల్లో దాదాపు మూడోవంతు రిటైలర్ల వ్యాపారాలు 35 శాతం దాకా వీటి ద్వారా ప్రభావితమైనట్టు ఆన్‌లైన్ కమ్యూనిటీ నైబర్‌హుడ్‌షాప్స్ కిరణ్‌క్లబ్ నివేదిక తేల్చింది. ప్రస్తుతానికి కిరాణా వ్యాపారాలపై క్యూ-కామర్స్ ప్రభావం పరిమితంగా ఉన్న రానున్న రోజుల్లో ఇది పెరిగితే తట్టుకునేందుకు వీలుగా కిరాణా దుకాణదారులు కొత్త ఆలోచనలు చేస్తున్నారు. క్యూ-కామర్స్, ఇతర డెలివరీ యాప్‌లను నియంత్రించేలా సిద్ధమయ్యారు. కస్టమర్లకు ఉచిత హోండెలివరీ సౌకర్యం పెంచడం, ఎక్కువ మంది పనివారిని నియమించుకొని వేగంగా వినియోగదారుల ఇళ్లకు (గంటలోపే) వస్తువుల చేరవేత వంటివాటిపై దృష్టిపెడుతున్నాయి. మరికొందరు తమ పాత కస్టమర్లతో వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకొని కొత్త వస్తువులు, ఉత్పత్తులకు సంబంధించిన అప్‌డేట్స్ పంపిస్తూ ఆఫర్లు, డిసౌంట్లు వంటివి అందుబాటులోకి తెస్తున్నారు. వాట్సాప్‌పైనే కస్టమర్లకు కావాల్సిన వస్తువుల ఆర్డర్లు స్వీకరించి వ్యాపారం కాపాడుకునే ప్రయత్నాల్లో కిరాణా షాప్ యాజమానులు నిమగ్నమయ్యారు. క్యూ-కామర్స్ ద్వారా అందించలేని కొత్త కొత్త ఉత్పత్తులు, విభిన్నరకాల వస్తువులు, ఫ్లేవర్లు అందించేందుకు, వీటికి సంబంధించిన సమాచారం కస్టమర్లకు చేరవేసి వారిని ఆకర్షించే ప్రయత్నాల్లో నిమగ్నమవుతున్నారు.

# ప్రమాదం ఎలా జరిగింది

### ఎస్‌బీ ఆర్గానిక్స్ పేలుడు కేసులోలోతైన దర్యాప్తు
### డీఆర్‌డీఓ, ఐఐసీటీ సంస్థల సహకారం కోరిన పోలీసుశాఖ
### 40 చోట్ల రసాయన అవశేషాల శాంపిల్స్ సేకరించిన ఫోరెన్సిక్ విభాగం



సంగారెడ్డి: ఎస్‌బీ ఆర్గానిక్స్‌లో పదిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాద ఘటన కేసు దర్యాప్తులో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది మంటల వ్యాప్తితో జరిగిన అగ్ని ప్రమాదం కాదని, పేలుడు వల్ల జరిగిన విస్ఫోటన మని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చా రు. ఈ పరిశ్రమలో పేలుడుకు పదార్థాల (ఎక్స్‌ప్లోసివ్)కు సంబంధించిన ఉత్పత్తుల కార్యక లాపాలు జరిగినట్లు భావిస్తున్నారు. ఈ పరిశ్రమకు ఏ రకమైన ఉత్పత్తులు తయారు చేసుకునేందుకు అనుమతులు ఉన్నాయి.. ఇక్కడ ఏ ఉత్పత్తులకు సంబంధించిన కార్యకలాపాలు జరిగాయి. అనే కోణంలో పరిశీలిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా చందాపూర్‌లో ఉన్న ఈ పరిశ్రమలో ఈనెల 3న జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఆరుగురు సజీవ దహనమైన విషయం విదితమే. సుమారు 17 మందికి తీవ్ర గాయాలు కాగా, మరో 20 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. రియాక్టర్ పేలిన ఘటనలో ఈ ఫ్యాక్టరీ పూర్తిగా శిథిలమైపోయింది. చుట్టు పక్కల ఉన్న భవనాలు కూడా దెబ్బతిన్నాయి. ఎక్స్‌ప్లోసివ్ (పేలుడు పదార్థాల)కు సంబంధించిన కార్యకలాపాలు ఈ ఫ్యాక్టరీలో జరిగాయనే దానిపై నిర్ధారణకు వచ్చారు.

### డీఆర్‌డీవో సహకారం కోరిన పోలీసులు

ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టేందుకు పోలీసులు రక్షణశాఖకు సంబంధించిన డీఆర్‌డీఓ (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) సహకారాన్ని కోరారు. ఈ మేరకు పోలీసుశాఖ డీఆర్‌డీఓకు లేఖ రాసింది. అలాగే ఈ ఘటనా స్థలాన్ని పరిశీలించేందుకు ఓ బృందాన్ని పంపాలని పోలీసులు ఐఐసీటీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) సంస్థకు కూడా లేఖ రాశారు.

### 40 శాంపిల్స్ సేకరణ..

ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు కారణంగా చెల్లాచెదురైన శిథిలాల నుంచి కెమికల్స్‌కు సంబంధించిన శాంపిల్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్ అధికారులు సేకరించారు. మొత్తం 40 చోట్ల ఈ శ్యాంపిల్స్‌ను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నారు. ఈ కేసులో లోతైన విచారణ జరుపుతున్నామని సంగారెడ్డి ఎస్పీ సీహెచ్.రూపేష్ 'సాక్షి' ప్రతినిధితో చెప్పారు.

## సీఎం జగన్‌పై దాడి.. కొడాలి నాని సంచలన కామెంట్స్



కృష్ణా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆయనపై దాడి చేశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి కొడాలి నాని. పక్కా వ్యూహంతోనే సీఎం జగన్‌పై దాడి జరిగింది. చంద్రబాబు ప్రేరణతోనే గత ఎన్నికల సందర్భంగా, ఇప్పుడు దాడులు జరిగాయని తెలిపారు. కాగా, కొడాలి నాని ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. నిన్న మధ్యాహ్నం తుళ్లూరులో చంద్రబాబు.. సీఎం జగన్‌ను రాళ్లతో కొట్టాలని చెప్పాడు. చంద్రబాబు మాటలు విని కులోన్మాదంతో దాడి చేశారు. చాలా పకడ్బంధీగా వ్యూహం ప్రకారం గురి చూసి గన్‌తో దాడి చేశారు. ప్రచారంలో కదలికల వల్ల గురి తప్పి కన్నుకు తగిలింది. దేవుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులు ఉండబట్టే సీఎం జగన్‌తో గాయంతో బయటపడ్డారు. దీన్ని ఖండించాల్సిన కొందరు వ్యక్తులు సంస్కారహీనంగా సీఎం జగనే తనపై దాడి చేయించుకున్నారని చెప్తున్నారు. ఎన్నికల సందర్భంగా గుర్తింపు పొందిన తొమ్మిది సంస్థల సర్వేల్లో వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీలు వస్తాయని చెప్పాయి. దీంతో, సీఎం జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక.. కొందరు రాజకీయ నిరుద్యోగులు ఇలా చేశారు. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం నెలకొల్పారన్న కక్షతో కొన్ని వర్గాలు కలిసి ఇలా దాడి చేశాయి. ఒక ముఖ్యమంత్రి ప్రాణాలు తీయడానికే ప్రయత్నం జరిగిందంటే దీని వెనుక చాలా మంది పెద్దల హస్తం ఉంది. ఎంతో పక్కగా దాడి చేయబట్టే సీఎం జగన్‌కు తగిలిన రాయి వెల్లంపల్లికి కూడా తగిలింది. ప్రధాని, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తులు రోడ్ షోగా వెళ్లేటప్పుడు పగలైనా, రాత్రి సమయంలోనైనా కరెంట్ తీసేస్తారు?. ఈ విషయం సీఎంగా పనిచేసిన చంద్రబాబుకు తెలియదా?. చంద్రబాబు బస్సుపై రోడ్ షోలు చేసేటప్పుడు కరెంట్ తీయలేదా?. సీఎం జగనే కరెంట్ తీయించారని టీడీపీ నేత పిచ్చివాగుడు వాగుతున్నారు. అధికారులపై యాక్షన్ తీసుకోవాలని చంద్రబాబు 420 వ్యాఖ్యలు చేస్తున్నాడు. సీఎం జగన్‌కు బ్లాక్ క్యాట్స్ సెక్యూరిటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను' అంటూ కామెంట్స్ చేశారు.

## దేశంలో నెం.1 ఐటీ కంపెనీ.. 19 ఏళ్లలో తొలిసారి ఇలా..



దేశంలో నంబర్ వన్ ఐటీ సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లో ఉద్యోగుల సంఖ్య తొలిసారి తగ్గింది. టీసీఎస్‌లో హెడ్‌కౌంట్ తగ్గడం కంపెనీ 2004లో లిస్ట్ అయినప్పటి నుంచి 19 ఏళ్లలో ఇదే మొదటిసారి అని కంపెనీ వెల్లడిందింది. హెడ్‌కౌంట్ అనేది ఒక నిర్దిష్ట వ్యవధిలో కంపెనీలో లేదా నిర్దిష్ట విభాగంలో పని చేసే సిబ్బంది సంఖ్యను సూచిస్తుంది. 202-24 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల సంఖ్య 13,249 తగ్గి మొత్తం సిబ్బంది సంఖ్య 6,01,546కి తగ్గిపోయిందని టీసీఎస్ ప్రకటించింది. ఇక కొత్త ఉద్యోగుల నికర చేరిక మొత్తం సంవత్సరానికి కేవలం 22,600 మాత్రమే. 2022 ఆర్థిక సంవత్సరం డేటాను పరిశీలిస్తే ఆ ఏడాది కంపెనీ 1.03 లక్షల మంది ఉద్యోగులు పెరిగారు. క్యూ 4లో కంపెనీ హెడ్‌కౌంట్ 1,759 తగ్గింది. టీసీఎస్‌లో పని చేస్తున్న ఉద్యోగుల సంఖ్య 2023 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంతో పోలిస్తే 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 5,680 తక్కువ. అలాగే రెండవ త్రైమాసికంలో కంపెనీలో మొత్తంంగా 6,333 మంది ఉద్యోగులు తగ్గారు. అయితే 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ 523 మందిని అధికంగా నియమించుకుంది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 24 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికంలో టీసీఎస్ లాభం 9 శాతం పెరిగి రూ. 12,434 కోట్లకు చేరుకుంది. మార్చి 31తో ముగిసిన మూడు నెలల కాలానికి దాని ఆదాయం కూడా 3.5 శాతం పెరిగి రూ. 61,237 కోట్లకు చేరుకుంది. కంపెనీ లాభం అంచనాలను అధిగమించినప్పటికీ, దాని ఆదాయం మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది.మరోవైపు టీసీఎస్ చీఫ్ హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ 2024 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో అట్రిషన్ (రిటైరవడం, తొలగించడం లేదా మానేయడం ద్వారా కంపెనీని వీడటం) రేటులో 12.5 శాతం క్షీణతను నివేదించారు. రానున్న రోజుల్లో ఈ రేటు మరింత తగ్గుతుందని కంపెనీ అంచనా వేస్తోంది.

## విద్యుత్ రంగాన్ని కేసీఆర్ భ్రష్టు పట్టించారు



హైదరాబాద్ విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేవెళ్ల సభ వేదికగా పచ్చి అబద్ధాలు వల్లే వేశారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. మిగులు బడ్జెట్తో ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ఎకరం భూమికి కూడా నీళ్లు ఇవ్వని కాళేశ్వరానికి ఏడాదికి పదివేల కోట్ల విద్యుత్ బిల్లులు కట్టేలా చేశారని ఆరోపించారు. పదేళ్ల పాటు రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగించారని ధ్వజమెత్తారు. భావప్రకటన స్వేచ్ఛ లేకుండా కేసీఆర్ పాలించారని మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఖమ్మంలో ఆయనకు భట్టి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందిస్తుందని అన్నారు. తాము గొప్పగా ఇందిరమ్మ పాలనను అందిస్తుంటే.. బీఆర్ఎస్ విమర్శిస్తోందని మండిపడ్డారు. యాద్రాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టులను టెండర్లు పిలవకుండా తనకు నచ్చిన వారికి ..కమీషన్లు ఇచ్చిన వారికి కట్టబెట్టారని భట్టి విక్రమార్క ఆరోపించారు.

## అంబేద్కర్ ఆశయాలకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది..



అంబేద్కర్ ఆశయాలకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఓ.బి.సి మోర్చ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీ నర్గాలు, దళితులు, ఆదివాసుల అభ్యున్నతి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా నిర్విరామంగా మోది చేస్తున్న కృషి ఫలితంగానే బాబా సాహెబ్ కలల సాకారం అవుతున్నాయన్నారు. అంబేద్కర్ ఆశయాల సాకారం కొరకు మోది ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను మోడీ ప్రభుత్వం అమలు పరుస్తోందని తెలిపారు. అన్ని రంగాల్లో దళితులకు ఆదివాసులకు బలహీన వర్గాలకు మోది ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తూ వస్తుందన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో మోడీ అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. 75 సంవత్సారాల స్వాతంత్ర్య దేశంలో మొదటి సారి ఆదివాసి మహిళను రాష్ట్రపతి చేసింది మోడీ ప్రభుత్వం అని తెలిపారు. గత ప్రభుత్వాలు, గత పాలకులు విస్మరించిన అణచివేసిన వర్గాలను ఎంచుకుని వారికి పెద్ద పీట వేస్తుంది మోడీ ప్రభుత్వమని అన్నారు. అత్యంత పేద వారికి న్యాయం చేయడమే సామాజిక న్యాయంగా మోడి ప్రభుత్వం భావిస్తోందన్నారు. కేవలం విద్యా ఉద్యోగాలకే కాకుండా పారిశ్రామిక వేతలుగా తయారు చేయడానికి స్టాండప్ ఇండియా, స్టార్టప్ ఇండియా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వందల కోట్లు ఖర్చుపెట్టి పంచ తంత్ర కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. కులం, మతం పేరుతో అసమానతలకు గురి కాకుండా మోడీ ప్రభుత్వం పరిపాల చేస్తుందన్నారు. కొంత మంది రాజ్యాంగాన్ని మార్చడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అవకాశం వచ్చినప్పుడల్లా దళితులకు మోది ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ వస్తుందన్నారు. అంబేద్కర్ నీ రెండు సార్లు కాంగ్రెస్ ఓడించడానికి ప్రయత్నం చేసిందన్నారు. కానీ ఈ రోజు అంబేద్కర్ పేరుతో వారు మసలి కన్నీరు కారుస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పరిపాల జరుగుతుందన్నారు.

# ఇజ్రాయెలీ కుబేరుడి నౌక హైజాక్

### హర్మూజ్ జలసంధిలో ఇరాన్ దూకుడుహెలికాప్టర్లతో వెంబడించి మరీ అధీనంలోకి..

### సిబ్బందిలోని 25 మందిలో 17 మంది భారతీయులే

### నివురుగప్పిన నిప్పులా పశ్చిమాసియా

### అమెరికా యుద్ధనౌకల రంగ ప్రవేశం

### సర్వసన్నద్ధంగా ఇజ్రాయెల్




దుబాయ్/టెహ్రాన్: ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పశ్చిమాసియాలో మరో అగ్గిరాజేసే కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్న వేళ.. ఇరాన్ దూకుడుగా వ్యవహరించింది. హర్మూజ్ జలసంధి సమీపంలో ఇజ్రాయెల్ వ్యాపారవేత్తకు చెందిన వాణిజ్య నౌక ఎంఎస్‌సీ ఏరిస్‌ను హెలికాప్టర్లతో వెంబడించి మరీ శనివారం ఇరాన్ తన అధీనంలోకి తీసుకుంది. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ దళాల (ఐఆర్‌జీసీ) ప్రత్యేక కమాండోలు పాల్గొన్నారు. నౌకలో 25 మంది సిబ్బంది ఉన్నారు. అందులో 17 మంది భారతీయులే. పోర్చుగీసు జెండాతో ప్రయాణిస్తున్న ఈ నౌకను హర్మూజ్ జలసంధికి దగ్గరకు రాగానే ఐఆర్‌జీసీ ప్రత్యేక కమాండోలు చుట్టుముట్టారు. హెలికాప్టర్ నుంచి నౌకపైకి దిగారు. సిబ్బందిని అదుపులోకి తీసుకొని నౌకను తమ ప్రాదేశిక జలాలవైపునకు మళ్లించారు. లండన్ నుంచి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇజ్రాయెలీ కుబేరుడు ఇయాల్ ఒఫర్‌కు చెందిన నౌకగా దీన్ని గుర్తించారు. నౌకను ఇరాన్ నియంత్రణలోకి తీసుకున్న విషయాన్ని బ్రిటన్‌కు చెందిన యూకే మారిటైమ్ ఏజెన్సీ కూడా ధ్రువీకరించింది. ఈ నెల ఆరంభంలో సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై గగనతల దాడి జరిగినప్పటి నుంచి పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. దాడిలో ఐఆర్‌జీసీకి చెందిన పలువురు సీనియర్ సైనికాధికారులు ప్రాణాలు కోల్పోయారు. దాడికి ఇజ్రాయెలే కారణమని, ఆ దేశాన్ని తాము శిక్షిస్తామని ఇరాన్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రేపో మాపో ఇజ్రాయెల్‌పై నేరుగా ఆ దేశం దాడి చేస్తుందని అందరూ భావించారు. అనూహ్యంగా ఇజ్రాయెల్ కుబేరుడి నౌకను హైజాక్ చేయడం గమనార్హం. నౌకలను హైజాక్ చేయడం సముద్రపు దొంగల పని అని.. ఇప్పుడు ఇరాన్ కూడా ఆ దొంగల్లానే వ్యవహరించిందని ఇజ్రాయెల్ మండిపడింది. మరోవైపు ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయడం ఖాయమని అమెరికా అధ్యక్షుడు బైడెన్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు తాము పూర్తిగా అండగా ఉంటామని పునరుద్ఘాటించారు. అన్నిరకాలుగా టెల్ అవీవ్‌కు సాయం చేస్తామని.. ఆ దేశ భద్రతకు తాము హామీ అని తెలిపారు. దాడి చేసే సాహసం చేయొద్దని ఇరాన్‌ను ఆయన హెచ్చరించారు. మరోవైపు ఇజ్రాయెల్‌కు రక్షణగా యుద్ధ నౌకలను, దళాలను పశ్చిమాసియాకు అమెరికా తరలించే ప్రక్రియ చేపట్టింది.మరోవైపు ఇజ్రాయెల్ యుద్ధ సన్నద్ధతను పెంచింది. ఆ దేశ యుద్ధ విమానాలు గగనతలంలో చక్కర్లు కొడుతున్నాయి. ఇజ్రాయెల్‌లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. 1000 మందికి మించి ఎక్కడా గుమికూడవద్దని హెచ్చరికలు జారీచేశారు.

### ఇరాన్‌తో మాట్లాడుతున్నాం: భారత్

నౌకలోని 17 మంది భారతీయులను రక్షించడానికి భారత్ రంగంలోకి దిగింది. దౌత్యమార్గాల్లో ఇరాన్‌తో సంప్రదింపులు ప్రారంభించింది. ఈ మేరకు విదేశీవ్యవహారాల శాఖ అధికార వర్గాలు తెలిపాయి.

# నిధుల పంపిణీ. సుప్రీం చెప్పే వరకూ ఆగాలా



ఫెడరల్ వ్యవస్థలో కేంద్రమూ,రాష్ట్రాలూ పోటీదా రులు కావు.రాష్ట్రాల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది.అసలు ఫెడరల్ వ్యవస్థ అం టేనే అది.కానీ, కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందంటూ రాష్ట్రాలు చాలా కాలంగా ఫిర్యాదుచేస్తున్నాయి. విసిగి వేసారినట్టు అవి ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్ళాయి. దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందంటూ కేరళ, తమి ళనాడు,కర్నాటక దాఖలు చేసిన పిటిషన్లను పురస్క రించుకుని కేంద్రానికి హితవచనాలతో సుప్రీంకోర్టు జ్ఞానబోధ చేసింది. సుప్రీంకోర్టు చేత ఇలా చెప్పిం చుకోవడం కేంద్రానికి చిన్నతనమే. సాధారణ నిధుల విషయంలోనే కాకుండా, ప్రకృతివైపరీత్యాలు సంభ వించినప్పుడు ఇచ్చే నిధుల విషయంలోనూ కేంద్రం జాప్యం చేస్తోందని కేరళ ఫిర్యాదు చేసింది. కర్నాట కనుద్దేశించి కోర్టు ప్రధానమంత్రిని కలిసి నిధుల కోసం అర్జీ పెట్టుకోవాలని సూచించింది. దానిపై కర్నాటక ప్రభుత్వం కోర్టుకు దాఖలు చేసిన అఫిడవిట్‌లో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం ఆరు మాసాల క్రితం ఢిల్లీ వెళ్ళి ప్రధానికి మహజరు సమర్పించిన సంగతిని గుర్తు చేసింది.ఒక వంక ప్రధానమంత్రి దక్షిణాది రాష్ట్రాల్లో ఓట్ల కోసం ర్యాలీల్లో ప్రసంగిస్తున్న సమయంలోనే ఇది చోటు చేసుకోవడం గమనార్హం. రాజ్యాంగంలోని సూత్రాల ప్రకారం రాష్ట్రాలకు నిధుల కేటాయింపు జరగాల్సి ఉండగా,కేంద్రం వివక్ష చూపుతోందంటూ దక్షిణాది రాష్ట్రాలు ఆరోపించడం శోచనీయం. కర్నాటకకు కరవు నిధుల అంశం పార్లమెంటు కడపటి స మావేశాల్లో కూ డా ప్రస్తావనకు వచ్చింది. కర్నాటక కాంగ్రెస్ ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ సోద రుడు,కాంగ్రెస్ ఎంపీ డికె సురేష్ ఆగ్రహంతో ఊగి పోతూ విడిపోతేనే దక్షిణాదికి న్యాయం జరుగు తుందేమోనంటూ చేసిన వ్యాఖ్య పెద్ద దుమారం రేపింది. ఆయన వ్యాఖ్యను ఖం డించడానికి కమలనా థులు జట్టుకట్టినట్టు ముందుకు వచ్చారు.ఆయన అలాంటి వ్యాఖ్య చేయడం పొరపాటే కానీ, అప్పటి నుం చి ఇంతవరకూ కేంద్రం నిధుల విష యంలో స్పందిం చలేదని కర్నాటక నాయకులు విమ ర్శిస్తున్నారు. అసలు కరవు నిధుల పంపిణీ విధానమే లోపభూయిష్టంగా ఉందని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ విమ ర్శించారు. కేంద్రమూ, రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీ అనేది ప్రణాళికా సం ఘం సూచనల మేరకు గతంలో జరిగేది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణాళికా సంఘం స్థానే నీతి ఆయోగ్ అనే సంస్థను నెలకొల్పారు. ఆ సంస్థకు ఉపాధ్యక్షుడు,ఇతరయంత్రాంగం ఉన్నా, కర్త,కర్మ,క్రియ అంతా ప్రధానే. ఆయన చెప్పినరీతిలోనే నిధుల కేటాయిం పు ,నిర్ణయాలు జరుగుతాయని విజయన్ ఆరోపించారు. కేరళకు రెండేళ్ళక్రితం సంబం భవించిన తుపాను నిధులు ఇంకా అందలేదన్నారు. తమ ఆర్థిక వ్యవస్థ వి ధ ్వంసానికి కేంద్రం కారణమవుతోందని ఆయన చాలా తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ తొలిముఖ్య మంత్రి కే చంద్రశేఖరరావు కూడా ఈ విషయంలో కేంద్రం అనుస రిస్తున్న విధానాన్ని గతం లో పలుమార్లు తప్పు పట్టారు. కేంద్రం కేవలం దక్షిణా దిరాష్ట్రాల పట్లే ఈ వివక్షను ఎందుకు చూపుతోందని కేరళ, కర్నాటక, తమిళనాడు ముఖ్య మంత్రులు ప్రశ్నిస్తు న్నారు. దక్షిణాదిలో బీజేపీ అధికారంలో లేకపోవడం వల్లనె మోనంటూ వారే వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నికల వేళ ఈ అంశం ప్రధాన రాజకీయాస్త్రంగామారింది. దీనిపై దక్షిణాది పర్యటనలో ప్రధాని వివరణలు ఇచ్చు కుంటూ ముం దుకు సాగుతున్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ దక్షిణాదికి చెందిన వారే అయినా ఆమె ఈ విషయంలో నిస్సహాయరాలుగా ఉన్నట్టు కనిపి స్తోంది. మోడీ తొలివిడత ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా వ్యవహ రించిన అరుణ్‌జైట్లీ కూడా ఇదే మాదిరి నిస్స హాయతను ప్రకటించేవారు. వీరిద్దరూ రాజకీయంగా బలం లేని వారే. రాజ్యసభ ఎంపీలుగా కేంద్రంలో అత్యం త కీలకమైన ఆర్థిక శాఖను నిర్వహించడంవీరిలో ఉమ్మ డిగా కనిపించే లక్షణం. అంతకుముందు యూ పీఏ ప్రభు త్వంలో కూడా చిదంబరం ఆర్థిక మంత్రిగా ద క్షిణా దికి చేసిందేమీ లేదు. ఎంపీల సంఖ్య,రాబడి దామాషాల ప్రకారం దక్షిణాదికి రావల్సినన్ని నిధులు రావడం లేదన్న ఫిర్యాదులు చాలా కాలంగా వినవస్తు న్నాయి. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపుతోందని తమి ళనాడు, కేరళ సూటిగానే ఆరోపించాయి. ఈ పరి స్థితుల్లో వారి అసంతృప్తిని చల్లార్చాల్సిన బాధ్యత కేం ద్రంపై ఉంది. కనీసం ఎన్నికల ముందయినా దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# ఆపరేషన్ గరుడ.. ఇంకా చాలా ఛేదించాలి!






విశాఖ తీరంలో ఆపరేషన్ గరుడ ఒళ్ళు గగు ర్పొడిచే ఒక వైపరీత్య వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది. మిల్లి గ్రాములు..గ్రాములు పోయి కిలోలు అందునా ఏకంగా పాతిక వేల కిలోలు! జేబుల్లో చిన్నచిన్న సంచుల్లో, గోతాల్లో రవాణా చేసే స్థితి నుంచి ఏకంగా ఒ క భారీ కంటైనర్‌లో విదేశాల నుంచి దిగిన కొకైన్ పట్టుబడింది. అందులో ఒక్కొక్కటి 25 కేజీల చొప్పున వెయ్యి బ్యాగులు ఉన్నాయి. అయితే అది అలా పట్టుబడకుండా నిగూఢంగా అక్రమ మార్గాల ద్వారా జనాన్ని చేరి ఉంటే కొన్ని దశాబ్దాల పాటు భావితరాల భవిష్యత్తు అంధకార బంధురమై ఉండేది. ఈ విషయంలో సీబీఐని మెచ్చుకోకుండా ఉండలేము. మాదకద్రవ్యాల సమస్య ఎంత తీవ్రస్థాయిలో ఉన్నదో, అది ఎంతటి పెనుభూతమై సమాజంలో వ్యాపించి ఉన్నదో కళ్లకు కట్టినట్టుగా చూపించిన ఘటన ఇది. కొకైన్ కంటైనర్ కాకినాడ జిల్లా యు.కొత్త పల్లిలో ఉన్న ఒక ఆక్వా ఎక్స్‌పోర్టు కంపెనీ చిరునామాకు వచ్చింది. అది ఎవరిదో కూపీలాగే పనిలో సీబీఐ అధికారులు ఉన్నారు. వారు చేయాల్సిన పనులను వారు చేస్తారు. దర్యాప్తులు, కేసులు, అరెస్టులు వగైరా జరుగుతాయి. కానీ అసలైన నేరస్తులు పట్టుబడతారా, వీటి దిగుమ తులను పూర్తిగా ఆపుతారా, అంత సరుకు ఇక్కడ ఎన్ని రకాలుగా ఎన్నివిధాలుగా వినియోగదారులకు చేరుతున్నదో పోలీసులు తెలుసుకోగలు గుతారా ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే. ఎందుకంటే మాద క ద్రవ్యాల విషయంలో వినియోగించేవారి పేర్లు వెల్లడి అయినట్టుగా వీటిని మార్కెట్ చేస్తున్నవారి పేర్లు వెల్లడి కాకపోవటం మనం గమనిస్తున్నాం.ఎన్నికల వేళ సాధారణంగా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు పట్టుబడటమే చూస్తుంటాం. కానీ ఇది అనుకో కుండా ఎదురైన అవాంఛనీయ ఘటన. ఇంతస్థాయిలో మాదక ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉన్నదా అన్న అంశమే పోలీసులనే కాదు, సమాజం లోని అన్ని వర్గాలను ఉలిక్కిపడేలా చేసింది. అటు అంతర్జాతీయ నేర సామ్రాజ్యం తెలుగునేలపైన ఇంతగా విస్తరించడం, ఇటు అంతస్థాయిలో నార్కోటెక్స్ మాద క ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉండటం ఈ రెండూ అత్యంత అవాంఛనీయమైన, ఆందోళనని కలిగించే అంశాలే. డ్రగ్ డిటెక్టివ్ కిట్‌తో పరిశీలించి నప్పుడు అదంతా కొకైన్ అని తేలింది. అయితే దీనిని దిగుమతి చేసుకున్నసంస్థ తాలూకూ ప్రతినిధి ఈ అంశం గురించి మాట్లాడుతూ తాము ఈ 'ఐటమ్' ని దిగుమతి చేసు కోవటం మొదటిసారని, ఇందులో ఉండే సమ్మేళనాలు తమకు తెలియదని చెప్పాడు. తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల వాడకం, అది అందుబాటులోకి వస్తున్న మార్గాలపై తరచుగా వార్తలు వస్తున్నాయి. గంజాయిని వక్కపొడి ప్యాకెట్ల సైజులో నింపి కిరాణా దుకాణాల్లో, పాన్ డబ్బా దుకాణాల్లో గుట్టుగా విక్రయిస్తున్నారని తెలుస్తోంది. అంత దగ్గరగా ఇళ్లకు, కాలేజీలకు చేరువగా మాదకద్రవ్యాలు వచ్చే శాయి. కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు వీటిని కొనుగోలు చేసి వాడుతున్నారని తెలిసినప్పుడు ఆశ్చర్యపో యాము. తాజాగా ఇప్పుడు పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు కూడా గంజాయి వాడకానికి అలవాటు పడినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. తెటలంగాణా లోని జగిత్యా లలో ఒక విద్యార్థిని వింత ప్రవర్తనకు షాక్ తిన్న పోలీసులు దర్యాప్తు జరపగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఒడిషా సరిహద్దు లలో, విశాఖ మన్యంలోనూ గంజాయి మొక్కల పెంపకం అడ్డూ అదుపు లేకుండా సాగుతోందన్న వార్తలు రోజూ వస్తున్నాయి. విశాఖ, వరంగల్ మీదుగా గంజాయి రవా ణా నిరంతరం సాగుతోంది. గంజాయి ప్యాకెట్లను, బంగీలను పోలీసులు పట్టుకుంటున్నారు. విదేశాల్లో ఉపయోగించే మాదక ద్రవ్యాలు ఖరీదైనవి. వాటిని కొనలేని వారు గంజాయికి బానిసలవుతున్నారు. గంజా యి మొక్కల పెంపకం, రవాణా అంతా వ్యవస్థీకృతంగా సాగుతోంది. ఇందులో పోలీసులు, అధికార యంత్రాం గం, రాజకీయ నాయ కుల పాత్ర ఉన్నట్టు తరచూ ఆరోప ణలు వసు ్తన్నాయి. మాదక ద్రవ్యాలను వినియో గించే వారు సెటలబ్రిటీలు అయినప్పుడు మాత్రమే వీటి తాలూకూ హడావుడి, ప్రజల్లో కుతూహలం కనబడుతున్నాయి. అయితే ఇప్పుడు పట్టుబడిన డ్రగ్ పరిమాణాన్ని చూస్తే ప్రతి ఇల్లు ఆందోళన చెందాల్సిన సంద ర్భం. అలాగే ప్రతి తల్లిదండ్రులు ఈ మహమ్మారి ఎక్కడి వరకు వచ్చేసిందోననే భయాన్ని, సందిగ్ధాన్ని తీర్చు కు ని, తమ పిల్లలు సురక్షితంగానే ఉన్నారని తెల్చుకుని ఊపిరి పీల్చుకోవాల్సిన పరిస్థితి. పోలీసులు మాత్రమే సీరియస్ గా తీసుకుని వారి విధులను నిర్వర్తించినంత మాత్రాన ఈ ఉపద్రవం తొలగుతుందని చెప్పలేము.

## చెత్త రికార్డు మూటగట్టుకున్న పంజాబ్



ఐపీఎల్ 2024లో భాగంగా నిన్న (ఏప్రిల్ 13) రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 3 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. పంజాబ్ వరుసగా రెండో మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఓటమి చవి చూసింది. దీనికి ముందు సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ పంజాబ్ చివరి బంతి వరకు పోరాడి ఓడింది. ఈ సీజన్‌లో పంజాబ్ మ్యాచ్ ఫలితాలన్ని చివరి ఓవర్‌లో వచ్చినవే కావడం విశేషం. ఢిల్లీ, గుజరాత్‌లపై చివరి ఓవర్‌లో గెలిచిన పంజాబ్.. ఆర్సీబీ, సన్‌రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ చేతిలో చివరి ఓవర్‌లో ఓటమిపాలైంది. తాజాగా ఓటమితో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్‌లో అత్యంత చెత్త రికార్డు మూటగట్టుకుంది. హోం గ్రౌండ్‌లో అత్యధిక పరాజయాలు ఎదుర్కొన్న జట్టుగా ఢిల్లీ పేరిట ఉండిన చెత్త రికార్డును అధిగమించింది. హోం గ్రౌండ్‌లో ఢిల్లీ 72 పరాజయాలు ఎదుర్కోగా.. పంజాబ్ తాజా ఓటమితో కలుపుకుని మొత్తం 73 మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ జాబితాలో ఆర్సీబీ (67 పరాజయాలు) మూడో స్థానంలో ఉంది. రాయల్స్‌తో మ్యాచ్ విషయానికొస్తే.. చివరి నిమిషం వరకు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. పంజాబ్ ఇన్నింగ్స్‌లో ఒక్కరు? కూడా చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేదు. ఆఖర్లో అశుతోష్ శర్మ (16 బంతుల్లో 31బీ ఫోర్, 3 సిక్సర్లు) బ్యాట్‌ను ఝులిపించడంతో పంజాబ్ ఈమాత్రం స్కోరైనా చేయగలిగింది. రాయల్స్ బౌలర్లందరూ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పంజాబ్ స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనలో రాయల్స్ కూడా తడబడింది. హెట్‌మైర్ చివరి ఓవర్‌లో రెండు సిక్సర్లు బాది రాయల్స్‌ను గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో రాయల్స్ మరో బంతి మిగిలుండగా విజయతీరాలకు చేరింది. రాయల్స్ ఇన్నింగ్స్‌లో కూడా చెప్పుకోదగ్గ స్కోర్లు లేవు. 39 పరుగులు చేసిన యశస్వి జైస్వాల్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో రబాడ (4-0-18-2) అద్భుతంగా బౌలింగ్ చేశాడు.

## రోహిత్, ధోని ముంగిట భారీ రికార్డులు



ఐపీఎల్‌లో ఇవాళ (ఏప్రిల్ 14) రాత్రి బిగ్ ఫైట్ జరుగనుంది. చెరి ఐదు సార్లు ఛాంపియన్లైన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ముంబై ఇండియన్స్ హోం గ్రౌండ్ అయిన వాంఖడే మైదానంలో ఈ మ్యాచ్ జరుగనుంది. క్రికెట్ ఎల్ క్లాసికోగా పిలువబడే ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. ధోని, రోహిత్ మెరుపులు చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ మ్యాచ్‌కు ముందు ఈ ఇద్దరిని భారీ రికార్డులు ఊరిస్తున్నాయి. ధోని మరో 4 పరుగులు చేస్తే సీఎస్‌కే తరఫున 5000 పరుగులు పూర్తి చేసుకుంటాడు. ఈ ఫ్రాంచైజీ తరఫున కేవలం సురేశ్ రైనా (5529) మాత్రమే ఈ ఘనత సాధించాడు. సీఎస్‌కే తరఫున ధోని 249 మ్యాచ్‌ల్లో 4996 పరుగులు చేశాడు. నేడు ముంబైతో జరుగబోయే మ్యాచ్ సీఎస్‌కే తరఫున ధోనికి 250వ మ్యాచ్ కావడం మరో విశేషం. సీఎస్‌కేతో మ్యాచ్‌లో రోహిత్ మరో 11 పరుగులు చేస్తే.. ముంబై, సీఎస్‌కే ఎల్ క్లాసికో మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా అవతరిస్తాడు. ఇరు జట్ల మధ్య మ్యాచ్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు సురేశ్ రైనా పేరిట ఉంది. రైనా 30 మ్యాచ్‌ల్లో 710 పరుగులు చేశాడు. 27 మ్యాచ్‌ల్లో 700 పరుగులు చేసిన రోహిత్.. మరో 11 పరుగులు చేస్తే రైనా రికార్డును బద్దలు కొడతాడు. ఈ రికార్డు విభాగంలో ధోని మూడో స్థానంలో ఉన్నాడు. సీఎస్‌కే, ముంబై మ్యాచ్‌ల్లో (35) ధోని 655 పరుగులు చేశాడు.

## పంజాబ్ కింగ్స్‌కు భారీ ఎదురుదెబ్బ





వరుసగా రెండు మ్యాచ్‌ల్లో చివరి ఓవర్‌లో ఓటములు ఎదుర్కొన్న పంజాబ్ కింగ్స్‌కు ఊహించని ఎదురుదెబ్బ? తగిలింది. భుజం గాయం కారణంగా ఆ జట్టు కెప్టెన్ శిఖర్ ధవన్ రెండు వారాల పాటు క్రికెట్‌కు దూరం కానున్నాడు. ధవన్ పంజాబ్ తదుపరి ఆడబోయే ఒకట్రెండు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని ఆ జట్టు క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్ సంజయ్ బాంగర్ తెలిపాడు. రాజస్తాన్ రాయల్స్‌తో నిన్నటి (ఏప్రిల్ 13) మ్యాచ్‌కు ముందు చివరి నిమిషంలో ధవన్ డ్రాప్ అయ్యాడు. ధవన్ ఏప్రిల్ 26న కేకేఆర్‌తో మ్యాచ్ సమయానికి అందుబాటులోకి వస్తాడని తెలుస్తుంది. ఈ మధ్యలో పంజాబ్ ముంబై ఇండియన్స్, ఆర్సీబీలతో కీలక మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లకు ధవన్ దూరం కావడం పంజాబ్‌కు భారీ ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. ధవన్ గైర్హాజరీలో పంజాబ్‌ను సామ్ కర్రన్ ముందుండి నడిపించనున్నాడు. రాయల్స్‌తో మ్యాచ్, గత ఐపీఎల్ సీజన్‌లోనూ కర్రన్ పంజాబ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. కాగా, రాయల్స్‌తో నిన్నటి మ్యాచ్‌లో పంజాబ్ 3 వికెట్ల తేడాతో పరాజయంపాలైంది. చివరి వరకు ఉ?త్కంఠ రేపిన ఈ లో స్కోరింగ్ మ్యాచ్‌లో చివరి ఓవర్ ఐదో బంతికి సిక్సర్ కొట్టి హెట్‌మైర్ (10 బంతుల్లో 27 నాటౌట్‌బీ ఫోర్, 3 సిక్సర్లు) రాయల్స్‌ను గెలిపించాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన ఈ ఓవర్‌లో హెట్‌మైర్ మరో సిక్సర్ కూడా బాదాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్.. నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. పంజాబ్ ఇన్నింగ్స్‌లో ఒక్కరు? కూడా చెప్పుకోదగ్గ స్కోర్ చేయలేదు. ఆఖర్లో అశుతోష్ శర్మ (16 బంతుల్లో 31బీ ఫోర్, 3 సిక్సర్లు) బ్యాట్‌ను ఝులిపించడంతో పంజాబ్ ఈమాత్రం స్కోరైనా చేయగలిగింది. రాయల్స్ బౌలర్లందరూ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పంజాబ్ స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనలో రాయల్స్ కూడా తడబడింది. అయితే హెట్‌మైర్ మెరుపులు మెరిపించి రాయల్స్‌ను గెలిపించాడు. రాయల్స్ ఇన్నింగ్స్‌లో కూడా చెప్పుకోదగ్గ స్కోర్లు లేవు. 39 పరుగులు చేసిన యశస్వి జైస్వాల్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పంజాబ్ బౌలర్లలో రబాడ (4-0-18-2) అద్భుతంగా బౌలింగ్ చేశాడు.

## ఇండియా చేజారిన ప్లే ఆఫ్స్ బెర్త్




చాంగ్షా (చైనా) : ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా-ఓషియానియా టోర్నమెంట్‌లో ప్లే ఆఫ్స్ చేరి చరిత్ర సృష్టించే సువర్ణావకాశాన్ని ఇండియా విమెన్స్ టెన్నిస్ టీమ్ కొద్దిలో చేజార్చుకుంది. శనివారం జరిగిన గ్రూప్-1 చివరి మ్యాచ్‌లో ఇండియా 1-2 తేడాతో న్యూజి లాండ్ చేతిలో ఓడిపోయింది. తొలి సింగిల్స్‌లో రుతుజా భోసలే 6-2, 7-6(7/5)తో మోనిక్ బారీపై గెలిచి శుభారం భం చేసింది. కానీ, రెండో మ్యాచ్‌లో అంకితా రైనా 2-6, 0-6తో 169వ ర్యాంకర్?లు సున్ చేతిలో పరాజయంపాలైంది. విన్నర్‌ను తేల్చే డబుల్స్ పోరులో అంకిత-ప్రార్థ నా తోంబరే 1-6, 5-7తో పెయిగ్ హౌరిగన్-ఎరిన్ రౌట్‌లైఫే చేతిలో ఓడింది. ఆరు టీమ్స్ పోటీ పడ్డ గ్రూప్‌లో ఇండియా మూడో స్థానంలో నిలిచింది. వచ్చే ఏడాది కూడా గ్రూప్-1లోనే ఆడనుంది.

# ఈ కుర్రాడు.. చదరంగంలో 'అర్జును'డు!





పుష్కర కాలం క్రితం ఒక ఎనిమిదేళ్ల కుర్రాడు చెస్ క్రీడపై ఆసక్తి చూపించాడు.. స్కూల్‌లో టీచర్ అతనిలోని ప్రతిభను మొదటిసారి గుర్తించగా.. తల్లిదండ్రులు సరైన దిశలో ప్రోత్సహిస్తూ మార్గనిర్దేశనం చేశారు. తొలి ఎత్తు వేసిన దగ్గరినుంచి అతను ఆ 64 గళ్లే ప్రపంచంలా బతికాడు. మరో ఆలోచన లేకుండా 24 గంటలూ ఆటపైనే దృష్టి పెట్టిసాధన చేశాడు. సహజంగానే అతని కష్టానికి తగిన ప్రతిఫలాలు వచ్చాయి. స్కూల్ దశ నుంచి అంతర్జాతీయ పోటీల వరకు వేర్వేరు దశల్లో అనేక సంచలనాలు, పెద్ద సంఖ్యలో విజయాలు సాధించి అతను తన స్థాయిని పెంచుకున్నాడు. భారత చెస్‌కు దిక్సూచి, మన దేశంలో చదరంగానికి దారి చూపించిన మార్గదర్శి విశ్వనాథన్ ఆనంద్‌ను అధిగమించి ఇటీవలే అతను ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్ తరఫున అత్యుత్తమ ఆటగాడిగా నిలిచాడు. దాదాపు 38 ఏళ్ల కాలంలో ఇలా ఆనంద్‌ను వెనక్కి తోసి దూసుకుపోగలగడం ఇద్దరికి మాత్రమే సాధ్యమైంది. వారిలో ఒకరు ఈ కుర్రాడు. ఒక అరుదైన ఘనత మాత్రమే కాకుండా.. ఒక యువ ఆటగాడి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసే మైలురాయి ఇది. భవిష్యత్తులో మరిన్ని పెద్ద విజయాలు అందుకునేందుకు కావాల్సిన ప్రేరణను ఇచ్చే క్షణం ఇది. ఈ రికార్డును సాధించిన కుర్రాడే తెలంగాణకు చెందిన అర్జున్ ఇరిగేశి. ప్రొఫెషనల్ చెస్‌లో అడుగిడిన నాటినుంచి ఎన్నో విజయాలతో తనదైన ముద్ర వేస్తూ దూసుకుపోతున్నాడు. రెండేళ్ల క్రితం నేదర్లండ్స్‌లో విక్ ఆన్ జీ టోర్నమెంట్‌లో అర్జున్ విజేతగా నిలిచాడు. దాంతో 2659.5 ఎలో రేటింగ్‌తో ఏకంగా 49 స్థానాలు ఎగబాకి టాప్-100 ర్యాంకింగ్స్‌లోకి చేరుకున్నాడు. ఆ గెలుపు తర్వాత చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్‌ను కలిసే అవకాశం వచ్చింది. అతనితో అర్జున్ ఫొటో దిగేందుకు ఆసక్తి చూపించాడు. అందుకు సంతోషంగా అంగీకరించిన కార్ల్‌సన్.. అర్జున్



విజయాలను ప్రస్తావించి అభినందనలు తెలిపాడు. కుటుంబంతో సాంకేతికంగా మంచి పట్టున్న ఆటగాడని, వేగంగా శైలి మార్చుకోగలడని ప్రశంసిస్తూ త్వరలోనే 2700 రేటింగ్ దాటగల సత్తా ఉన్న కుర్రాడు అంటూ భవిష్యవాణి చెప్పాడు. ఆ ఆశీర్వాదం నిజమైంది. అదే ఏడాది అర్జున్ 2700 రేటింగ్ అందుకున్నాడు. అంతేకాదు కార్ల్‌సన్‌పైనా సంచలన విజయాన్ని సాధించాడు. ఎయిమ్‌చెస్ ర్యాపిడ్ ఆన్‌లైన్ టోర్నీలో మాగ్నస్‌ను ఓడించడంతో అందరి దృష్టి అర్జున్‌పై పడింది. కొన్నాళ్ల క్రితం జనరేషన్ కప్ ఫైనల్లో కార్ల్‌సన్ చేతిలో ఓడినా.. ఆ టోర్నీలో అరోనియన్, నీమన్, ఇవాన్ చుక్‌లాంటి స్టార్లను ఓడించి ముందంజ వేయడం అర్జున్ స్థాయిని పెంచింది.

### వేగంగా దూసుకెళ్లి..

2003లో పుట్టిన అర్జున్ చెస్ ప్రస్థానం చాలా వేగంగా సాగింది. వైద్యుడైన తండ్రి అండదండల కారణంగా ఏ దశలోనూ వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరం లేకపోయింది. అతని సహజ ప్రతిభకు తోడు సరైన శిక్షణతో ఆటపై పట్టు పెరిగింది. వరంగల్‌లో చెస్ ఓనమాలు నేర్చుకున్న తర్వాత ఆటపై మరింతగా దృష్టి పెట్టేందుకు అర్జున్ హైదరాబాద్‌కు మారాడు. ఇక్కడికి వచ్చిన తర్వాత మరో లోకం లేకుండా అతను చదరంగం పావులతోనే గడిపాడు. మొదటినుంచి మితభాషి అయిన అర్జున్ సన్నిహితులు, కుటుంబసభ్యులను కలిసినా చెస్ గురించి, తన ఎత్తుల గురించి తప్ప మరో మాట మాట్లాడేవాడు కాదు. 'ఇంటికి కూడా రాకుండా పగలు, రాత్రి చెస్ కోచింగ్ సెంటర్‌లోనే ఉండిపోయేందుకు అర్జున్ సిద్ధమయ్యేవాడు. ఒక దశలో ఇది మాలో కాస్త ఆందోళననూ పెంచింది. అందుకే అక్కడినుంచి తప్పించి బలవంతంగా విరామం ఇవ్వాల్సి వచ్చింది' అని చెప్పాడు అర్జున్ తండ్రి శ్రీనివాసరావు. రాష్ట్రస్థాయి మొదలు జాతీయ స్థాయిలో వివిధ వయో విభాగాల్లో అర్జున్ మంచి విజయాలు సాధించాడు. ఈ సానుకూల ఫలితాల కారణంగా మరో ఆలోచన లేకుండా మరింత పెద్ద లక్ష్యాలపై గురి పెట్టాడు. అండర్-14 జాతీయ స్థాయి చాంపియన్‌గా నిలవడంతో 13 ఏళ్ల అర్జున్‌కు వెంటనే ఒక మంచి అవకాశం దక్కింది. వరల్డ్ యూత్ చాంపియన్‌షిప్, ఆసియా చాంపియన్‌షిప్‌కు అతను అర్హత సాధించడంలో సఫలమయ్యాడు. అయితే ఆ అర్హతతో ఆగిపోకుండా ఆసియా యూత్ చాంపియన్‌షిప్‌లో రజతపతకం కూడా సాధించాడు.

### గ్రాండ్‌మాస్టర్ వేటలో..

ప్రతిష్ఠాత్మక గ్రాండ్‌మాస్టర్ హోదాను అందుకోవడంలో కూడా అర్జున్ ఎదుగుదల వేగంగా సాగింది. 2018 ఏడాది ఆరంభమయ్యే సమయానికి అతను ఇంటర్నేషనల్ మాస్టర్ (ఐఎం) కూడా కాదు. జనవరిలో కోల్‌కతాలో తొలి ఐఎం నార్మ్ సాధించడంతో పాటు మొదటిసారి 2500 రేటింగ్‌ను అతను దాటాడు. తర్వాతి రెండు నెలల్లో మరో రెండు ఐఎం నార్మ్‌లు అతని ఖాతాలో చేరాయి. ఐఎం సాధించిన తర్వాత అర్జున్ వరుసగా విదేశీ టోర్నీల్లో ఆడాడు.

### నేషనల్ టైటిల్‌తో, విశ్వనాథన్ ఆనంద్‌తో

అదే ఏడాది అక్టోబర్‌కు వచ్చే సరికి గ్రాండ్‌మాస్టర్‌గా మారడం విశేషం. ఆర్మేనియా, సెర్బియా, హంగరీ, స్విట్జర్లండ్‌లలో ఆడి తన రేటింగ్‌ను మెరుగుపరచుకున్నాడు. అబుదాబిలో అతనికి మూడో జీఎం నార్మ్ దక్కింది. ఆ సమయంలో పదో తరగతి చదువుతున్న అర్జున్ 14 ఏళ్ల 11 నెలల 13 రోజుల్లో గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచిన ఘనతను సొంతం చేసుకున్నాడు. భారత్ తరఫున 32వ గ్రాండ్‌మాస్టర్‌గా గుర్తింపు పొందిన అర్జున్.. తెలంగాణ రాష్ట్రం నుంచి తొలి గ్రాండ్‌మాస్టర్‌గా నిలవడం విశేషం. ఈ మైలురాయి తర్వాత కొద్ది రోజులకే టర్కీలో జరిగిన అండర్-16 చెస్ ఒలింపియాడ్‌లో అతను భారత జట్టుకు ఎంపికయ్యాడు.

### వరుస విజయాలతో..

ఏ క్రీడలోనైనా జూనియర్ స్థాయిలో వరుస విజయాలు సాధించి,



ప్రత్యేక గుర్తింపుతో సీనియర్ స్థాయికి వచ్చేసరికి అంచనాలు పెరిగిపోతాయి. వాటితో పాటు తీవ్రమైన పోటీ, బలమైన ప్రత్యర్థులతో తలపడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చాలా మంది ఆటగాళ్లకు పెద్ద స్థాయిలో భిన్నమైన ఫలితాలు కూడా వస్తాయి. కానీ అలాంటి ప్రతికూలతలను దాటి ముందుకు వెళ్లినప్పుడే ఆటగాడి సత్తా ఏమిటో తెలుస్తుంది. చెస్‌లో అర్జున్ కూడా అలాంటి అంచనాలను పెంచడమే కాదు వాటిని అందుకోవడంలోనూ సఫలమయ్యాడు. బాలమేధావి అనే పేరుతోనే సరిపెట్టుకోకుండా దిగ్గజ ఆటగాళ్లతో తలపడి పెద్ద టోర్నీల్లో విజయాలు అందుకుంటూ ఈతరం భారత అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2021లో చాంపియన్స్ చెస్ టూర్‌లో, లిండార్స్ బ్లిజ్ టోర్నమెంట్‌లో చెప్పుకోదగ్గ విజయాలు అందుకున్నాడు. ప్రతిష్ఠాత్మక టాటా స్టీల్ చెస్ ర్యాపిడ్ విభాగంలో విజేతగా నిలవడం అర్జున్ కెరీర్‌లో కీలక మలుపు. తర్వాతి ఏడాది కూడా అతను టాటా స్టీల్ చాలెంజర్స్ టోర్నమెంట్‌ను గెలుచుకు న్నాడు. 2022లో జాతీయ చెస్ చాంపియన్‌గా నిలిచిన అర్జున్ మరో పెద్ద టోర్నీలో ఢిల్లీ ఓపెన్‌లో కూడా టైటిల్ గెలుచుకున్నాడు. అబూధాబీ ఇంటర్నేషనల్ చెస్ గెలిచిన తర్వాత మరోసారి టాటా స్టీల్ బ్లిట్జ్‌లో అతను చాంపియన్‌గా నిలిచాడు. అటు క్లాసిక్‌తో పాటు ఇటు ర్యాపిడ్, బ్లిట్జ్ ఈవెంట్లలో కూడా అదే స్థాయిలో అర్జున్ మంచి ప్రదర్శన కనబరు స్తుండటం చెప్పుకోదగ్గ అంశం. గత ఆసియా క్రీడల్లో రజతం సాధించిన భారత జట్టులో కూడా సభ్యుడిగా ఉన్నాడు. అర్జున్ ప్రస్తుతం 2756 ఎలో రేటింగ్‌తో ఆనంద్ (2751)ను అధిగమించి వరల్డ్ ర్యాంకింగ్స్‌లో 9వ స్థానంలో నిలిచాడు. ముమ్మందు 2800 రేటింగ్‌ను దాటడంతో పాటు ప్రపంచ చాంపియన్‌గా నిలవడాన్ని అతను దీర్ఘకాలిక లక్ష్యంగా పెట్టుకున్నాడు. అర్జున్ ప్రతిభ, ఇటీవలి ప్రదర్శనను చూస్తే ఎంతటి పెద్ద విజయమైనా అసాధ్యం కాదనిపిస్తుంది.

# వీళ్లు మాములోళ్లు కాదు భయ్యా..

## రన్ మెషీన్‌కే పగ్గాలేశారుగా.. కోహ్లీకి పీడకలగా మారిన బౌలర్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2024) సీజన్ 17లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. ఐపీఎల్ 2024లో ఆడిన 6 మ్యాచ్‌ల్లో మొత్తం 319 పరుగులతో రన్ లీడర్ల జాబితాలో కోహ్లీ



అగ్రస్థానంలో ఉన్నాడు. అలాగే కింగ్ కోహ్లీ కూడా ఈ ఐపీఎల్‌లో 8వ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్



2024) చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీకి ఆకస్మిక సమాధానం. కింగ్ కోహ్లీ 8 సెంచరీలతో 7582 పరుగులు చేశాడు. ఇలా పరుగుల వెంట పరుగులు పెడుతున్న విరాట్ కోహ్లీ.. కొందరు బౌలర్లను ఎదుర్కొనేందుకు ఇబ్బంది పడ్డాడు. ఇందుకు ఈ





గణాంకాలే నిదర్శనం. అంటే ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు విరాట్ కోహ్లీని అవుట్ చేసిన బౌలర్ల జాబితాను తీసుకుంటే.. సందీప్ శర్మ పేరు ముందు వరుసలో కనిపిస్తుంది. కోహ్లీ, సందీప్ శర్మ 15 ఇన్నింగ్స్‌ల్లో తలపడ్డారు. ఈసారి సందీప్ శర్మ 7 సార్లు అవుట్ చేయడంలో సఫలమయ్యాడు. కాగా, కోహ్లీ తాను ఎదుర్కొన్న 67 బంతుల్లో 87 పరుగులు మాత్రమే చేశాడు. అంటే కోహ్లీకి వ్యతిరేకంగా సందీప్ శర్మ అన్ని అంశాల్లో ఆధిపత్యం చెలాయించాడు. విరాట్ కోహ్లీని ఇబ్బంది పెట్టిన 2వ బౌలర్ ఆశిష్ నెహ్రా. కింగ్ కోహ్లీ, నెహ్రా ఐపీఎల్‌లో 10 సార్లు తలపడ్డారు. ఈసారి 6 సార్లు కోహ్లీని అవుట్ చేయడంలో నెహ్రా సక్సెస్ అయ్యాడు. నెహ్రా వేసిన 54 బంతుల్లో కోహ్లీ 60 పరుగులు మాత్రమే చేశాడు. ఈ జాబితాలో జస్ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ, బుమ్రా మొత్తం 16 ఇన్నింగ్స్‌ల్లో తలపడ్డారు. ఈసారి కోహ్లీ 95 బంతుల్లో 140 పరుగులు చేశాడు. కాగా, కోహ్లీని 5 సార్లు అవుట్ చేయడంలో జస్ప్రీత్ బుమ్రా



విజయం సాధించాడు. అలాగే మహ్మద్ షమీ విరాట్ కోహ్లీని 5 సార్లు అవుట్ చేశాడు. 12 మ్యాచ్‌ల్లో కోహ్లి-షమీ తలపడగా, ఈసారి 77 బంతులు ఎదుర్కొన్న విరాట్ 107 పరుగులు చేశాడు.

## ఆరు బంతుల్లో 6 సిక్సర్లు..నేపాలీ క్రికెటర్ ప్రపంచ రికార్డు!



నేపాల్ వీరబాదుడు బ్యాటర్ దీపేంద్ర సింగ్ అయిరీ మరో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. మరో ఇద్దరు క్రికెట్ దిగ్గజాల సరసన చోటు సంపాదించాడు. 2024- ఐసీసీ టీ-20 ప్రపంచకప్ ప్రారంభానికి సమయం దగ్గర పడుతున్నకొద్దీ చిచ్చర పిడుగు నేపాల్ దూకుడు పెంచుతోంది. ఇప్పటికే అతితక్కువ బంతుల్లో టీ-20 హాఫ్ సెంచరీతో ప్రపంచ రికార్డు నెలకొల్పిన నేపాలీ సూపర్ హిట్టర్ దీపేందర్ సింగ్ అయిరీ మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకొన్నాడు.

### ఆఖరి ఓవర్లో బాదుడే బాదుడు...

టీ-20 ప్రపంచకప్ కు సన్నాహాలలో భాగంగా అల్ అమీరట్ వేదికగా జరుగుతున్న ఏసీసీ ప్రీమియర్ కప్ టోర్నీలో ఖతర్ తో జరిగిన మ్యాచ్ లో నేపాలీ హిట్టర్ అయిరీ చెలరేగిపోయాడు. ఆఖరి ఓవర్ ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు బాది మరో ఇద్దరి పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును సమం చేయగలిగాడు. అంతర్జాతీయ టీ-20 క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకూ , భారత సిక్సర్లకింగ్ యువరాజ్ సింగ్, కరీబియన్ సూపర్ ఆల్ రౌండర్ కిరాన్ పోలార్డ్ లకు మాత్రమే ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు బాదిన రికార్డు ఉంది. ఆ ఘనతను ప్రస్తుత 2024 సీజన్లో నేపాలీ బ్యాటర్ అయిరీ సొంతం చేసుకోగలిగాడు.

### 21 బంతుల్లో 64 పరుగులు...

ఖతర్ తో జరిగిన పోటీలో నేపాల్ 174 పరుగులకు 7 వికెట్లు నష్టపోయిన తరుణంలో..మిడిలార్డర్ బ్యాటర్ అయిరీ ఆఖరి ఆరుబంతుల్లో 36 పరుగులు రాబట్టి తనజట్టు స్కోరును 210 పరుగులకు పెంచగలిగాడు. ఖతర్ మీడియం పేసర్ కమ్రన్ ఖాన్ బౌలింగ్ లో అయిరీ వీరవిహారమే చేశాడు. దొరికిన బంతిని దొరికినట్లుగా సిక్సర్లకు బాదడం ద్వారా వీరవిహారమే చేశాడు. చివరకు21 బంతుల్లో 64 పరుగుల నాటౌట్ స్కోరుతో నిలిచాడు. సౌతాఫ్రికా మాజీ ఓపెనర్ హెర్షన్ గిబ్స్, అమెరికా బ్యాటర్ జస్కరన్ మల్హోత్రాలు వన్డే మ్యాచ్ ల్లో ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు బాదితే.. టీ-20 ఫార్మాట్లో మాత్రం 2007 ప్రపంచకప్ లో స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్ లో యువరాజ్ సింగ్, 2021లో కూలిడ్జి వేదికగా శ్రీలంకతో జరిగిన పోరులో కిరానా పోలార్డ్..అకిల ధనంజయ బౌలింగ్ లోనూ ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు బాదిన బ్యాటర్లుగా నిలిచారు.

### యువరాజ్ ను మించిన అయిరీ...

అయిరీకి..టీ-20ఫార్మాట్లో ప్రపంచ రికార్డులు నెలకొల్పడం ఇదే మొదటిసారి కాదు. మంగోలియాతో జరిగిన ఆసియాక్రీడల క్రికెట్ గ్రూపు మ్యాచ్ లో మంగోలియాపై అయిరీ కేవలం 9 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా యువరాజ్ సింగ్ పేరుతో ఉన్న 12 బంతుల్లో టీ-20 హాఫ్ సెంచరీ ప్రపంచ రికార్డును తెరమరుగు చేశాడు. 16 ఏళ్ల క్రితం యువరాజ్ సింగ్ నెలకొల్పిన 12 బంతుల్లో హాఫ్ సెంచరీ ప్రపంచ రికార్డును అయిరీ అధిగమించాడు. అయిరీ మొత్తం 8 సిక్సర్ల షాట్లతో హాఫ్ సెంచరీ సాధించాడు. యువరాజ్ మెరుపు హాఫ్ సెంచరీ రికార్డును అధిగమించిన అయిరీ..ఆరు బంతుల్లో 6 సిక్సర్ల ప్రపంచ రికార్డును సమం చేయటం విశేషం. అంతేకాదు..టీ-20 ఫార్మాట్లో 300కు పైగా స్కోరు సాధించిన తొలిజట్టుగా నేపాల్ మరో ప్రపంచ రికార్డు నెలకొల్పింది. మంగోలియాపై 20 ఓవర్లలో 4 వికెట్లకు 314పరుగులు నమోదు చేసింది. 2019లో ఐర్లాండ్ ప్రత్యర్థిగా అఫ్ఘనిస్థాన్ సాధించిన 3 వికెట్లకు 278 పరుగుల ప్రపంచ రికార్డు స్కోరును నేపాల్ తెరమరుగు చేయగలిగింది. టీ-20 ఫార్మాట్లో 300కు పైగా పరుగుల తేడాతో నెగ్గిన తొలిజట్టుగానూ నేపాల్ మరో ప్రపంచ రికార్డు నమోదు చేసింది.